




visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 15 జూలై 2024 | విజయవాడ








సంపుటి 17 | సంచిక 226
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, అషాఢమాసం శుద్ధ నవమి మ.3.52, స్వాతి రా.10.13, వర్జ్యం తె.4.14 నుంచి
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.31 నుంచి 1.23 వరకు తిరిగి మ.3.07 నుంచి 3.59 వరకు

# బట్టీ చదువులొద్దు

- బట్టీ చదువులతో స్కోరు పెరిగినా.. స్కిల్స్ రావు
- నైపుణ్యాలు అభివృద్ధి కోసమే నూతన విద్యా విధానం
- 55 జిల్లాల్లో పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ప్రారంభం
- 11 లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం
- మధ్యప్రదేశ్‌లో కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా పర్యటన

వివరాలు-6లో





6లో

# ట్రంప్‌పై కాల్పులు

## భారీగా పెరిగిన విజయావకాశాలు..!

- ఒక్కసారిగా 8 శాతం మద్దతు పెరిగినట్లు పోల్‌స్టర్ నివేదిక అంచనా
- మా నాన్న కోసం ప్రార్థించిన వారందరికీ కృతజ్ఞతలు : ఇవాంకా ట్రంప్
- ఎన్నికల ప్రచారం చేస్తున్న ట్రంప్‌పై కాల్పులు
- ట్రంప్‌కు చెవి పక్కన తీవ్ర గాయం
- ఆసుపత్రి నుంచి డిశ్చార్జి!



# 4 ఏళ్లలో 8 కోట్ల ఉద్యోగాలెక్కడిచ్చారు?

- ప్రధాని మోడీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూటి ప్రశ్న
- మోడీ చేస్తోంది ఫేక్ ప్రచారం అంటూ మండి పాటు
- నిరుద్యోగం సమస్య పెరిగిపోతున్నా లేదని చెప్పడమేనని ఆగ్రహం

6లో

## చేతి వృత్తుల
# సంక్షేమానికి పెద్దపీట



6లో

- గౌడన్నలు పౌరుషం, పోరాటానికి మారుపేరు
- బహుజనుల పిల్లలు తెలంగాణ రాష్ట్ర పునఃనిర్మాణంలో భాగస్వాములై శాసనాలు చేసి శాసన సభల్లోకి వెళ్లి చట్టాలు చేసే స్థాయి ఎదగాలి
- మెట్రో విస్తరణతో విశ్వనగరంగా మారనున్న హైదరాబాద్
- ప్రపంచ పర్యాటక క్షేత్రంగా రంగారెడ్డి జిల్లా రూపాంతరం
- లష్కర్‌గూడ సభలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి

కుల, చేతి వృత్తుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో నూతన నగరం నిర్మాణం కాబోతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మహారాష్ట్ర సీఎంతో
# చంద్రబాబు భేటీ

- రెండు రాష్ట్రాల మధ్య వ్యాపార సంబంధాల ప్రారంభమయ్యే సూచనలు
- 40 నిమిషాల పాటు చంద్రబాబు భేటీ
- పరస్పర సమకారంపై చర్చలు

వివరాలు-6లో



## డీఎస్సీ రద్దు
# కుదరదు



6లో

- రాష్ట్రం తెచ్చుకుంది ఉద్యోగాల కోసం
- 30 వేల ఉద్యోగాలు భర్తీ
- టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాం
- బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసింది
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## అంతా ఇంతే!




మనకు ఓటర్లు తగ్గారు, కానీ ఫాలోవర్లు పెరిగారు సార్

## ప్రభుత్వ కార్యక్రమాలకు
# ఆర్డీటీ సహకారం

- ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి ప్రణాళిక
- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- మహిళా సాధికారతకి ఆర్డీటీ ఎనలేని కృషి
- విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆర్డీటీ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్



3లో

పభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం పూర్తిగా అందిస్తామని ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో ఆదివారం విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మంగళగిరి చేనేత శాలువాతో ఫెర్రర్‌ని సత్కరించారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటీ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం అని మంత్రి పేర్కొన్నారు.



2లో

## వైసీపీ నేతల్ని
# వెన్నాడుతున్న కేసులు

- కంటి మీద కునుకు లేని దుస్థితి
- అండర్ గ్రౌండ్‌లో మాజీ శాసన సభ్యులు, మంత్రులు
- నియోజకవర్గానికి దూరంగా ఉంటున్న కార్యకర్తలు
- తిరగతోడుతున్న పాత కేసులు

అధికారంలో ఉన్న సమయంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పోలీస్ అధికారులపై పెచ్చరిల్లిన వైసీపీ నేతలకు ఇప్పుడు కేసుల బెడద వెన్నాడుతోంది. రాజకీయాలు కేవలం పార్టీలు, సిద్ధాంతాలకే పరిమితం చేసుకుని, వ్యక్తిగత విమర్శలు చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించిన నేతలు ఇప్పుడు ప్రశాంతంగానే ఉన్నారు. అంతకు మించి వ్యవహరించిన వారికే తిప్పలు ఎదురవుతున్నాయి. వారందరిపైనున్న పాత కేసులన్నింటినీ ప్రభుత్వం తిరగతోడుతుంది. టీడీపీ ఆదేశాల మేరకు పాత కేసులపై ఆయా నియోజకవర్గాల్లోని నాయకులు వైసీపీ నేతలపై ఫిర్యాదులు చేస్తున్నారు. వాటిని ఆధారంగా చేసుకుని కేసుల విచారణ ప్రారంభం అవుతోంది. దీంతో వైసీపీ నాయకులకు కంటి మీద కునుకు ఉండటం లేదు.

సూర్య
విజయవాడ
సోమవారం
15 జూలై 2024



# సోమశిల జలాశయాన్ని పరిశీలించిన మంత్రులు



**60 రోజుల్లో ఆఫ్రాన్ మరమ్మతు పనులను ప్రారంభిస్తామన్న మంత్రి రామానాయుడు**

నెల్లూరు : నెల్లూరు జిల్లాలోని సోమశిల జలాశయాన్ని రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణలతో కలిసి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన జరిగిందని, రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే జలవనరుల శాఖకు గత ప్రభుత్వ హయాంలోనే ఎక్కువ జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా విమర్శించారు. సోమశిల లాంటి జలాశయాన్ని ప్రమాదకర పరిస్థితిలోకి తీసుకొచ్చారన్నారు. ఆఫ్రాన్ దెబ్బతిని మూడేళ్ళయినా మరమ్మతులు చేయలేదన్నారు. దీనికి మరమ్మతులు చేయకపోతే డ్యామ్ కొట్టుకుపోయే ప్రమాదం వుందన్నారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తే జలవనరుల శాఖ మంత్రిగా వున్నా ఏమీ చేయలేదన్నారు. గేట్లకు చెందిన రోప్స్ కూడా దెబ్బతిన్నాయని.. కనీసం గ్రీస్ కూడా పెట్టలేదన్నారు. 60 రోజుల్లో ఆఫ్రాన్ మరమ్మతు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# వైసీపీ నేతల్ని వెన్నాడుతున్న కేసులు

- కంటి మీద కునుకు లేని దుస్థితి
- అండర్ గ్రౌండ్‌లో మాజీ శాసన సభ్యులు, మంత్రులు
- నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నకార్యకర్తలు
- తిరగతోడుతున్న పాత కేసులు





ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అధికారంలో ఉన్న సమయంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పోలీస్ అధికారులపై పెచ్చరిల్లిన వైసీపీ నేతలకు ఇప్పుడు కేసుల బెడద వెన్నాడుతోంది. రాజకీయాలు కేవలం పార్టీలు, సిద్ధాంతాలకే పరిమితం చేసుకుని, వ్యక్తిగత విమర్శలు చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించిన నేతలు ఇప్పుడు ప్రశాంతంగానే ఉన్నారు. అంతకు మించి వ్యవహరించిన వారికే తిప్పలు ఎదురవుతున్నాయి. వారందరిపైనున్న పాత కేసులన్నింటినీ ప్రభుత్వం తిరగతోడుతుంది. టీడీపీ ఆదేశాల మేరకు పాత కేసులపై ఆయా నియోజకవర్గాల్లోని నాయకులు వైసీపీ నేతలపై ఫిర్యాదులు చేస్తున్నారు. వాటిని ఆధారంగా చేసుకుని కేసుల విచారణ ప్రారంభం అవుతోంది. దీంతో వైసీపీ నాయకులకు కంటి మీద కునుకు ఉండటం లేదు. ఎప్పుడు ఎవరు ఫిర్యాదు చేస్తారో...విచారణ ఎప్పుడు ప్రారంభం అవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ మాజీ సలహాదారు నుంచి వైసీపీ లోని సీనియర్లు అంతా ముందస్తు బెయిల్ తీసుకునే ప్రయత్నంలోనే ఉన్నారు. స్టేల ద్వారా కొందరు నాయకులు తాత్కాలికంగా ఉపసమనం పొందినా, ప్రభుత్వం మళ్ళీ కొత్త కేసులను వెదికే అవకాశాలు లేకపోలేదు. రాష్ట్ర టీడీపీకార్యాలయంపై జరిగిన దాడులకు సంబంధించి విజయవాడ, గుంటూరులకు చెందిన సీనియర్ నాయకులపై కేసులు నమోదు అయ్యాయి. ఈ దాడికి వ్యూహారచన చేసిన కొందరిని, ప్రత్యక్షంగా దాడిలో పాల్గొన్న నాయకులపై విచారణ జరుగుతోంది. విజయవాడకు సంబంధించి దేవినేని అవినాష్, తలశిల రఘురామ్, గుంటూరుకు సంబంధించి లేళ్ల అప్పిరెడ్డి వారి అనుచరులపై కేసులు నమోదు అయ్యాయి. ఇప్పటికి దాదావు 20 మంది కార్యకర్తలను అరెస్టు చేయడంతో న్యాయస్థానం రిమాండ్ విధించింది. సీనియర్ నాయకులు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డిలు ముందస్తు బెయిల్ పొందారు. మంగళగిరి మాజీ శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణా రెడ్డి టీడీపీ ప్రభుత్వంపై అనేక ఫిర్యాదులు చేశారు. కొన్ని కేసులు న్యాయస్థానంలో ఉన్నాయి. రాజధాని నిర్మాణం ముందుకు సాగకుండా కొందరు రైతులను ప్రోత్సహించి భూసేకరణ, సమీకరణలకు వ్యతిరేకంగా వేసిన కేసులు ఇప్పుడు ఆయన మెడకు చుట్టుకున్నాయి. తమను ఇబ్బందులకు గురిచేసిన ఆర్ కె పై కేసులు పెట్టేందుకు టీడీపీ ప్రభుత్వం, ఆ నియోజకవర్గంలోని నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అమరావతి పరిధిలో నిర్మించిన ఇంటికి అనుమతులు లేవని సీఆర్ డిఏ నోటీసులు జారీచేసింది. ఇక రాజధానిలో ఇసుక, మట్టి, నిర్మాణాలకు సంబంధించిన సామాగ్రి అక్రమ తరలింపుపై అనేక ఆరోపణలు ఉన్నాయి. వీటన్నింటినీ తిరగతోడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎంపీగా ఉన్న సమయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఆయన, అనుచరులు సాగించిన దమనకాండను గుర్తుచేసుకుని ఆ పార్టీ నాయకులు ఫిర్యాదులు చేస్తున్నారు.







మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, జోగి రమేష్ లపై లెక్కకు మించి కేసులు నమోదు అయ్యే అవకాశం ఉంది. కొడాలి నాని అనుచరులు గుడివాడలో చేసిన కబ్జాలపై ఫిర్యాదుల పరంపర కొనసాగుతోంది. ఇక బియ్యం అక్రమ రవాణాలో నాని పాత్రపై లోతుగా విచారణ జరుగుతోంది. మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై చేసిన దాడిపై కేసు నమోదు అయింది. ఇప్పటికే 15 మంది కార్యకర్తలపై కేసులు నమోదు అయ్యాయి. అరెస్టులు జరిగాయి. ఇక వంశీ అరెస్టు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. మాజీ మంత్రి జోగి రమేష్ కరకట్టపైన నారా చంద్రబాబు నాయుడి ఇంటిపై దాడికి వెళ్ళిన కేసును ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. నిబంధనలకు విరుద్ధంగా అగ్రిగోల్డు భూముల కొనుగోలుపై జోగి రమేష్,ఆయన కుటుంబ సభ్యులపై విచారణ జరుగుతోంది. ఈ రెండిపైన ఆయన జరుగుతున్న విచారణ అరెస్టు వరకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు చెబుతున్నాయి.

కాకినాడ మాజీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ అక్కడి పోర్టును అడ్డగా చేసుకుని బియ్యం అక్రమ రవాణా పెద్ద ఎత్తున చేశారనే ఆరోపణలు , ఫిర్యాదులు ఉన్నాయి. దీనికితోడు అధికారంలో ఉన్నసమయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులపై అనేక కేసులు పెట్టించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ న్ని వ్యక్తిగతంగా విమర్శలు చేశారు. ప్రచార సమయంలోనే పవన్ కళ్యాణ్ ద్వారంపూడికి హెచ్చరికలు జారీ చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ద్వారంపూడిపై విచారణ జరువుతామని ప్రజల సమక్షంలోనే ప్రకటించారు. అందుకు అనుగుణంగా బియ్యం అక్రమ రవాణా గుట్టును రట్టు చేసేందుకు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేరుగా కాకినాడలోనే రెండు రోజులు మకాం పెట్టారు. దీనిపై సిఐడి విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆ ప్రభుత్వంతో అంటకాగి, టీడీపీ కార్యకర్తలను వేధించిన పోలీస్ అధికారుల సమాచారాన్ని పార్టీ సేకరిస్తోంది. త్వరలో ఇటువంటి అధికారులపై విచారణ జరిగే అవకాశాలు కనపడుతున్నాయి. సీఎం ఆదేశాల మేరకు ద్వారంపూడితో అంటకాగిన పోలీస్ అధికారుల వివరాలను అక్కడి టీడీపీ నాయకులు సేకరిస్తున్నారు. ఏ సంఘటనల సమయంలోవారు అనుచితంగా వ్యవహరించిందీ అనే వివరాలను కూడా పంవుతున్నారు.

పశు, మత్స్యశాఖల మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అధికారంలో ఉన్నసమయంలో పోలీస్ వ్యవస్థపైనే, అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. తెలుగుదేశం పార్టీ శాసన సభ్యురాలు గౌతు శిరీష అప్పటి ప్రతిపక్ష నాయకడు చంద్రబాబుపై, తనపై చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు ఫిర్యాదు చేశారు. మంత్రి పదవి దక్కించుకోవాలనే ఉద్దేశంతో నిండు అసెంబ్లీలో చంద్రబాబును కించపరిచేలా సీదిరి అప్పలరాజు విమర్శించారని గౌతు శిరీష ధ్వజమెత్తారు. చంద్రబాబు మానసిక పరిస్థితి బాగోలేదని, తాను సర్టిఫై చేసిన తరువాతే ఆయనను అసెంబ్లీకి అనుమతించాలంటూ అప్పలరాజు మాట్లాడారని గుర్తు చేశారు. ఈ మేరకు మాజీమంత్రిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంధ్రరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రోజా, కరుణాకరరెడ్డిలపై విచారణ జరుగుతోంది. పెద్దిరెడ్డి గనులశాఖకు మంత్రిగా పనిచేయడంతో అక్కడ జరిగిన అక్రమాలు, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన కుమారుడు తుడాలో, కరుణాకరరెడ్డి టీటీడీలో అక్రమాలు చేశారంటూ టీడీపీనాయకులు, ఆ పార్టీ అభిమానులు ఇచ్చిన ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని కేసుల విచారణ జరుగుతోంది. మొత్తం మీద టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నేతలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.



## జలాశయాల స్థితిగతులపై అధికారులతో మంత్రులు సమీక్ష



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెల్లూరు జిల్లా రావూరు మండలం కండలేరు జలాశయాన్ని... రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఆనంద్లు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కండలేరు జలాశయ పరిస్థితి...స్థితిగతులను ఇరిగేషన్ అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కండలేరు జలాశయ అతిధి భవనంలో... సంబంధిత అధికారులు మంత్రులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఇరిగేషన్, సోమశిల, కండలేరు జలాశయాలపై రివ్యూ చేపట్టారు. గత ప్రభుత్వంలో నిలిచి పోయిన పనులను వెంటనే గుర్తించి...వాటిని త్వరితగతి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

## త్వరలో విశాఖ ఫైల్స్ విడుదల



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ ఫైల్స్ పేరుతో వైసీపీ నాయకుల భూకబ్జాలను ప్రజలకు వివరిస్తానని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో విశాఖపట్నంలో భారీగా భూదోపిడీ చోటు చేసుకుందని, దీనిపై కఠిన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కబ్జాలకు పాల్పడిన నాయకుల లెక్క తెలుస్తామని తేల్చి చెప్పారు. సాక్షాత్తు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, సహా గత ప్రభుత్వ పెద్దలు విశాఖ కేంద్రంగా జరిపిన భూ దోపిడీ, ఆక్రమణలను వెలుగులోకి తీసుకొస్తామని అన్నారు. విశాఖ ఫైల్స్ పేరుతో ఆ వివరాలను త్వరలోనే విడుదల చేస్తామని ఆయన చెప్పారు. భూములను కోల్పోయిన వారికి తాము అండగా నిలబడతామని అన్నారు. ఏకపక్షంగా డిజైన్ చేసిన భోగాపురం– భీమిలి బీచ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను కూడా మార్చేలా చర్యలు తీసుకుంటామని గంటా శ్రీనివాస్ వివరించారు. అలైన్‌మెంట్ విషయంలో భూములను కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని చెప్పారు. భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని అమరావతిని గత ప్రభుత్వం స్మశానంగా మార్చిందని గంటా ధ్వజమెత్తారు. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని నిర్మాణం కోసం వేలాదిమంది రైతుల వేల ఎకరాలను అందజేశారని, గత అయిదేళ్లల్లో వాళ్లు ఎంతగానో నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలోనే 72 శాతం పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని, జగన్ సర్కార్.. మిగిలిన పనులను కూడా పూర్తి చేయకుండా కాలయాపన చేసిందని, అయిదు సంవత్సరాలు వృాఏధాగా పోయాయని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి విదేశీ నిఫుణులను సైతం చంద్రబాబు తీసుకొచ్చారని గుర్తు చేశారు.

## ముసలోడే కానీ మహానుభావుడు

**విజయసాయి రెడ్డిపై బుద్ధా వెంకన్న సెటైర్లు**



అమరావతి.... వైసీపీ ఎంపీ, సీనియర్ లీడర్ వి విజయసాయి రెడ్డిపై రెండు మూడు రోజులుగా తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించిన ఓ మహిళా అధికారికి ఆయనకు అక్రమ సంబంధాన్ని కట్టబెడుతూ వార్తలూ వచ్చాయి. ఈ అంశంపై రాజకీయ వర్గాలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. తాజాగా టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న కూడా ఈ అంశంపై స్పందించడం సంచలనంగా మారింది. సైరా సాయి రెడ్డి అంటూ రూమ్ కి రా అనే అర్థం వచ్చేలా బుద్దా వెంకన్న ట్వీట్ చేశారు. ముసలోడే కాని మహానుభావుడు అంటూ పేర్కొన్నారు. అధికారం అంటే అధికారులను వాడుకోవడమేగా.. వీసా తాత? అంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విమర్శలు చేస్తున్న వైసీపీ నాయకులపై బుద్దా వెంకన్న విరుచుకుపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు అభివృాఏద్ధి పరిస్తే.. జగన్ మాత్రం అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. తప్పుడు కేసులతో చంద్రబాబును జైలుకు పంపించారని, వైసీపీ చేసిన పిచ్చి పనులకు ప్రజలు తరిమికొట్టారని చెప్పారు. వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డిపై కొన్ని రోజులుగా తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఓ అధికారిణిని గర్భవతి చేశాడని సోషల్ మీడియాలో ప్రత్యర్థి పార్టీ వర్గాలు తీవ్రమైన పోస్టులు పెడుతున్నాయి. దేవాదాయ శాఖ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న ఓ అధికారిణి భర్త వైసీపీ నేతపై తీవ్ర ఆరోపణలు చేశారు. తాను విదేశాల్లో ఉన్నప్పుడు తన భార్య గర్భం దాల్చిందని, తన భార్య ప్రెగ్నెంట్‌కు వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి కారణం అంటూ దేవాదాయ శాఖ కమిషనర్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక సారి విజయసాయి రెడ్డి కారణం అని, మరోసారి ప్రభుత్వ ప్లీడర్ కారణం అని, ఇంకోసారి వేరొకరు కారణం అని తన భార్య రకరకాలుగా చెబుతున్నదని తెలిపారు. పవిత్రమైన దేవాదాయ శాఖలో ఇలాంటివి జరుగుతాయని తాను ఊహించలేదని, దయచేసి ఈ వ్యవహారంలో దర్యాప్తు చేసి వుట్టిన బాబుకు తండ్రి ఎవరో గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగుల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

- అన్నివేళలా అందుబాటులో ఉంటాం
- ఎన్జీవో నేత ఎండి ఇక్బాల్ సేవలు స్ఫూర్తి దాయకం
- ఏపీ ఎన్జీవో సంఘం పోరాటాలు ప్రశంసనీయం
- ఎండి ఇక్బాల్ పదవీ విరమణ కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఐదు ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులు అనుభవించిన మానసిక వేదనకు ముగింపు పలికిన వర్గాలలో ప్రభుత్వ ఉద్యోగులదే కీలక పాత్రని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఉమ్మడి కృాఏష్ణా జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు పదవీ బాధ్యతలు నిర్వహించిన వ్యవసాయ శాఖ సూపరిండెంట్ గా రిటైర్మెంట్ తీసుకున్న ఎం. డి. ఇక్బాల్ పదవి విరమణ కార్యక్రమం జిల్లా సంఘ నేత ఎ. విద్యా సాగర్ ఆద్వర్యం లో ఆదివారం నగరంలోని శేష సాయి కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో సానుకూలంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృాఏద్ధిలో ఎంతో అమూల్యమైన సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన ఉందని గుర్తు చేశారు. సమస్యలు ఏర్పడినప్పుడు ఎన్నో ప్రభుత్వాలతో ఏపీ ఎన్జీవో సంఘం నిర్వహించిన ఉద్యమాలు ప్రశంసనీయమన్నారు. అతి త్వరలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘ నేతలతో సమావేశం నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు.

తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన ఎండి ఇక్బాల్ చాలా కార్య దక్షత కలిగిన నాయకుడన్నారు. గత రెండు దశాబ్దాలుగా తనకు పరిచయం ఉన్న వ్యక్తిగా ఆయన వ్యవహార శైలి, సామరస్య పూర్వక వాతావరణంలో ప్రభుత్వం. ఉన్నతాధికారులతో చర్చలు జరపడంలో ఎంతో పరిణితి కనబరిచేవారన్నారు. ఉద్యోగ సంఘ నాయకుడిగా ఆయన సంపూర్ణంగా విజయవంతం అయ్యార న్నారు. ఒక మంచి నాయకుడికి కావలసిన అన్ని లక్షణాలు ఉన్న ఇక్బాల్ వంటి నాయకులను మనం భవిష్యత్తులో చూడలేమన్నారు. మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు కోరుతున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో ఉద్యోగులకు శుభవార్త చెప్తారన్నారు. ఐదేళ్ల పీడకలను మరిచిపోయి సంక్షేమం, అభివృాఏద్ధి సమాన స్థాయిలో నిర్వహించేందుకు ఉద్యోగులు సిద్ధం కావాలన్నారు. ఉద్యోగుల హితం కోరుకునే తమ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వక అనుబంధం కోరుకుంటోంద న్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని, ఆశలను నెరవేరేలా చంద్రబాబు నాయుడు పాలన ఉంటుందన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు పరుకూరి అశోక్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ తదితరులు ప్రసంగిచారు.

# వక్ఫ్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు

## ఎంపీ బాలశౌరితో కలిసి 123 ముజావర్లకు ఆర్థిక సాయం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కృాఏత నిశ్చయంతో ఉందని, మైనార్టీ లందరూ ఐకమత్యంగా మెలగాలని, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, అబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం నగరంలోని రాజుపేట లో ఉన్న బిస్మిల్లా ఖాన్ షాదీఖానాలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొహరం పండుగ సందర్భంగా 123 మంది ఆస్థానాల ముజావర్లకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున బ్యాంకు చెక్కులను మంత్రి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మొహరం పండుగ దేవునికి నివాళులర్పించే కార్యక్రమమని, 40 రోజులు పైగా దుఃఖ దినాలుగా దీక్ష వూని కర్బలా మైదానంలో జరిగిన త్యాగాలకు ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా షియా సోదరులు ఈ కార్యక్రమం జరువుకుంటున్నారన్నారు. హైదరాబాద్ తర్వాత మచిలీపట్నంలోనే ఈ కార్యక్రమం ఎంతో బాగా చేస్తారని ముస్లింలందరూ ఐకమత్యంగా మెలగాలని, వారికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గతంలో కమ్యూనిటీ హాలు కోసం స్థలం గుర్తించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదని త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇకపై తాను వారంలో ఒకరోజు నగర సంచారం చేసి ప్రజల బాగోగులను తెలుసుకుంటామన్నారు. అలాగే ఒకరోజు గ్రామీణ ప్రాంతంలో తిరిగి ప్రజలతో మమేకమవుతామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్థానాలకు ఇస్తున్న 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని వచ్చే సంవత్సరం పెంచేందుకు ప్రణాళిక ప్రకారం మంత్రితో కలిసి ప్రయత్నం చేస్తామన్నారు.స్వాతంత్రం వచ్చాక ఎన్నడూ చూడని ఎన్నికలు ఈసారి చూసామని ఓట్ల శాతంతో పాటు మెజారిటీ కూడా గొప్ప మెజారిటీ ఇచ్చి కూటమిని గెలిపించారన్నారు. పోలైన ఓట్లే లక్ష ఓట్లు ఉంటే అందులో 50వేలకు పైగా ఓట్లతో మచిలీపట్నం శాసనసభ్యులు కొల్లు రవీంద్రను గెలిపించడం గొప్ప విశేషం అన్నారు. అలాగే తనను కూడా గొప్ప మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలువుతున్నానన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించి తమ భుజస్కంధాలపై భారం మోపారని, మా వంతు బాధ్యతగా పనిచేస్తామన్నారు. మచిలీపట్నంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 1.10 కోట్ల రూపాయలు మంజూరు చేయించి వచ్చే 2, 3 సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. అలాగే ఈద్గా ప్రహరీ నిర్మాణానికి 25 లక్షల రూపాయలు వచ్చే 4 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షమీ ఉన్నిసా, స్థానిక నాయకులు బండి రామకృాఏష్ణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం సోదరులు రషీద్ హుస్సేన్, ఇలియాస్ భాష,షేక్ అమీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అంబటి ఆంజనేయులుకు ఘన నివాళులు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతీయ నాయకులు స్వర్గీయ అంబటి ఆంజనేయులు ప్రథమ వర్ధంతి విజయవాడ అమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు . సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, యూనియన్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు, నాయకులు ఎస్కే బాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు యేచూరు శివ. విజయవాడ అర్బన్ యూనియన్ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాస నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు నివాళులు అర్పించారు. గుంటూరు జిల్లా అధ్యక్షుడు మీరా, రాష్ట్ర నాయకులు భక్తవత్సలం, విజయవాడ యూనియన్ నాయకులు రామారావు, సురేంద్ర, రఘు, కోశాధికారి బి.వి శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు శ్రీనివాస్, సి.ఎన్. మూర్తి పలువురు యూనియన్ నేతలు ఘనంగా నివాళులర్పించి....వారి కుమారులు సంజయ్, సంతోష్ మరియు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్



ఉండవల్లిలో సీఎం చంద్రబాబు చేతుల మీదగా ప్రభుత్వానికి అందజేత

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషన్ తరవున అంబులెన్స్ ను అందజేశారు. పర్వతనేని ఫౌండేషన్ - లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఉండవల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అంబులెన్స్ ను ప్రభుత్వానికి అందజేశారు. దివంగత టీడీపీ నేత కేంద్రమాజీ మంత్రి పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా పర్వతనేని ఫౌండేషన్ నుండి ఆయన తనయుడు పి.వివేక్ ఆనంద్ అంబులెన్స్ ను అందించారు. క్రిటికల్ కేర్ వైద్యంలో ఈ అంబులెన్స్ కీలకంగా పని చేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్ సెక్రటరీ, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుమారుడు వివేక్ ఆనంద్ ను సీఎం చంద్రబాబు అభినందించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో జనరల్ సెక్రటరీగా పని చేసిన పర్వతనేని ఉపేంద్రతో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని ఉపేంద్ర కుటుంబ సభ్యులు, లుగాంగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాల మార్పు తధ్యం

● హిందుపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ ● టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి ● నూతన టెక్నాలజీతో బ్రిక్ లెస్ టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేస్తామని హామీ



హిందుపూర్.... తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కేంద్రాల అంశంపై స్పందించిన బాలకృష్ణ.. తమ జిల్లా కేంద్రం మార్చాలనేది హిందూపురంలో ప్రజల అందరి అభిప్రాయం అని అన్నారు. హిందూపురం సమీపంలోని కొటిపి వద్ద అర్ధాంతంగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆరు నెలల్లో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు ఇస్తామని అన్నారు. నూతన టెక్నాలజీతో బ్రిక్ లెస్ టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేస్తామని చెప్పారు. 2019లో ప్రభుత్వం మారడంతో టీడీపీ హయాంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం అర్ధాంతగా నిలిచిపోయిందని తెలిపారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిపై సీఎంతో చర్చించానని చెప్పారు.
గత ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా పంచిన దాఖలాలు లేవని విమర్శించారు. గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఇసుక, మద్యం అమ్మకాల్లో భారీ స్కాం జరిగిందని ఆరోపించారు. అన్నింటిలో అవినీతి జరిగిందని.. భవిష్యత్తులో వాటన్నింటిని వెలికితీస్తామని చెప్పారు. ఇసుక, మద్యం అమ్మకాల్లో భారీ స్కాం జరిగిందని ఆరోపించారు. హిందూపురంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం సాగుతుందని చెప్పారు. హిందూపురంకు పరిశ్రమలు తీసుకొచ్చేలా, స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి చర్యలు తీసుకుంటున్నామని.. స్థానికులకు ఉద్యోగాలు కల్పించేలా చూస్తామని చెప్పారు. హిందూపురం ప్రజల్లో జిల్లా కేంద్రం మార్చాలనే అభిప్రాయం ఉందని అనుకుంటున్నట్టుగా చెప్పారు. హిందూపురమే కాదు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ఇదే విధమైన డిమాండ్లు ఉన్నాయని అన్నారు. పేర్లు అవే ఉంచిన.. జిల్లా కేంద్రాల మార్పుపై ఆలోచన చేయాల్సి ఉందని అన్నారు. అయితే ఇది ఇప్పుడే చర్చించే అంశం కాదని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సీఎస్ దంపతులు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ నీరబ్ కుమార్ ప్రసాద్ దంపతులు ఆదివారం తిరుమలలోని శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, డైరీ, క్యాలెండర్ను జేఈవో శ్రీ వీరబ్రహ్మం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జెసి ధ్యాన చంద్ర, జేఈఓ శ్రీమతి గౌతమి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్, డెప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ హరీంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలకు ఆర్డీటీ సహకారం

● ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి ప్రణాళిక ● గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన ● మహిళా సాధికారతకి ఆర్డీటీ ఎనలేని కృషి ● విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆర్డీటీ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం పూర్తిగా అందిస్తామని ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో ఆదివారం విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మంగళగిరి చేనేత శాలువాతో ఫెర్రర్‌ని సత్కరించారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటీ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం అని మంత్రి పేర్కొన్నారు. 1969లో విన్సెంట్ ఫెర్రర్ ప్రారంభించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 3 వేల గ్రామాల్లో అందిస్తున్న సేవలను మంత్రి కొనియాడారు.

వేల కోట్ల ఖర్చుతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పల్లెల్లో ఆసుపత్రులు నిర్మాణం, పేదలకు ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం, చెక్ డ్యాంల నిర్మాణం, గ్రామాల్లో తాగునీటి సదుపాయం కల్పించిన ఆర్డీటీ ప్రభుత్వానికి సమాంతరంగా ప్రజలకు సేవలు అందిస్తోందని ప్రశంసించారు. యువగళం పాదయాత్రలో ఆర్డీటీ కార్యాలయాన్ని సందర్శించిన నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డీటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పనిచేద్దాం అని ప్రతిపాదించారు.

ఉపాధి కల్పన, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు వంటి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సహకారం అందించాలని మంత్రి కోరారు.

ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన ఆర్డీటీ నిర్వాహకులు ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రభుత్వంతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, సేవా, మౌలిక సదుపాయాల కల్పన కోసం పనిచేస్తామన్నారు.

## గంగానమ్మ తల్లి ఆలయంలో మంత్రి లోకేష్ దంపతుల పూజలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తాడేపల్లిలోని గంగానమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు. లోకేష్, బ్రాహ్మణిలకు ఆలయ కమిటీ పెద్దలు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి లోకేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతూ ప్రతిఏటా ఆషాడమాసంలో గంగానమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. తాడేపల్లికి చెందిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి నేతృత్వంలో ఇటీవల ఆలయాన్ని పునఃనిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి, కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ,సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబదయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, టిడిపి తాడేపల్లి టౌన్ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టిడిపి, జనసేన, బీజేపి నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జిల్లాలోని జలాశయాలను పరిశీలించేందుకు తొలిసారిగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిర్మల రామానాయుడు నెల్లూరుకు విచ్చేశారు. నెల్లూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విడిది చేసిన మంత్రిని నెల్లూరు జిల్లా మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు విషయాలతో పాటు జిల్లాలో ఉన్న జలవనరులపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. వారి వెంట ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తో పాటు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉన్నారు.

## కన్వీనర్ కోటా సీట్ల ఫీజులు

### ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రైవేటు యూనివర్సిటీల్లో కన్వీనర్ కోటా సీట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు ఖరారు చేసింది. 2024-25 నుంచి 2026-27 విద్యా సంవత్సరం వరకు ఈ ఫీజులు అమల్లో ఉంటాయని స్పష్టంచేసింది. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. మొత్తం పది వర్సిటీలకు కొత్తఫీజులు ఖరారయ్యాయి.
మోహన్‌బాబు యూనివర్సిటీ, వీఐటీకి రూ. 1.03లక్షలు,
ఎస్ఆర్ఎంకు 1.02 లక్షలు, అపోలో వర్సిటీకి రూ. 99500, బెస్ట్ వర్సిటీకి రూ. 69,500, గోదావరి గ్లోబల్ వర్సిటీ, అన్నమాచార్య, ఆదిత్య, సెంచూరియన్ వర్సిటీలకు రూ. 60వేలుగా ఇంజనీరింగ్ ఫీజును నిర్ణయించింది. , కేఆర్ఈఏ వర్సిటీలో ఎంబీఏ కోర్సుకు రూ. 97,500 ఫీజు ఖరారు చేశారు.( ఇక్కడ ఇంజనీరింగ్ కోర్సు లేదు)
ఈ యూనివర్సిటీల్లో ఇతర కోర్సులకు కూడా ప్రభుత్వం ఫీజులు నిర్ణయించింది.
నాలుగు కొత్త క్యాంపస్ లకు అనుమతులు మంజూరు చేస్తూ ఉన్నత విద్యాశాఖ మరో ఉత్తర్వు జారీచేసింది.
చిత్తూరులో కొత్త కాలేజీ విజయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అనుమతులు మంజూరు చేసింది.

## మంత్రి నారాయణ ఆదేశంతో పిడుగురాళ్లలో

# శరవేగంగా పారిశుధ్య పనులు

● డ్రైన్‌ల పూడిక తీతతో పాటు ఇళ్ల మధ్యలో ఉన్న ముళ్ళ కంపలు,చెత్తని తొలగిస్తున్న సిబ్బంది ● డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో రెండుసార్లు పర్యటించిన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ● మూడు రోజుల్లోగా మొత్తం పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశాలు ● మంత్రి ఆదేశాలతో పిడుగురాళ్లతో పాటు సత్తెనపల్లి, నరసరావుపేట, మాచర్ల, వినుకొండ మున్సిపాలిటీ సిబ్బందితో పనులు చేయిస్తున్న అధికారులు ● పారిశుధ్య పనుల్లో పాల్గొన్న 300 మందికిపైగా కార్మికులు,సిబ్బంది



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాలతో పిడుగురాళ్లలో పారిశుధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి...చుట్టుపక్కల మున్సిపాలిటీల నుంచి సైతం కార్మికులను తీసుకొచ్చి డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేయిస్తున్నారు అధికారులు.. వీలైనంత త్వరగా డయేరియా ను కట్టడి చేసేలా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో డయేరియా నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది ప్రభుత్వం.. పిడుగురాళ్లలోని లెనిన్ నగర్, మారుతి నగర్ లో డయేరియా కేసులు నమోదవుతున్నాయి.. దీంతో స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ డయేరియా ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు మంత్రి.. ఇప్పటికే రెండుసార్లు ఆయా ప్రాంతాల్లో స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. తాగునీరు ఎక్కడ కలుషితమైందనే దానిపై దృష్టి సారించారు.. స్థానికంగా ఉన్న 10 బోర్లలో నీటిని పరీక్షలు చేయించారు. వీటిలో ఎనిమిది బోర్లలో నీటిలో నైట్రేట్ ఉన్నట్లు గుర్తించారు.... అయితే ఆయా బోర్లను గతంలోనే మూసివేశారు... అయినప్పటికీ కేసులు నమోదు కావడానికి గల కారణాలపై ఫోకస్ పెట్టారు.. క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా లేనిన్ నగర్,, మారుతి నగర్ లో పారిశుధ్య లోపం ఉన్నట్లు మంత్రి గుర్తించారు. దీంతో రెండు రోజుల్లోగా డ్రైన్లలో పూడిక తీత, ముల్ల కంపలు పూర్తిగా తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు మంత్రి నారాయణ.మంత్రి ఆదేశాలతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు మొదలుపెట్టారు. పిడుగురాళ్ల మున్సిపాలిటీ సిబ్బందితో పాటు సత్తెనపల్లి, మాచర్ల, నరసరావు పేట, వినుకొండ మున్సిపాలిటీల నుంచి పారిశుధ్య కార్మికులను రంగంలోకి దించారు. సుమారు 300 పైగా పారిశుధ్య కార్మికులు డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో శరవేగంగా పనులు చేస్తున్నారు. సోమవారం సాయంత్రానికల్లా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. పిడుగురాళ్లలో డయేరియాను వీలైనంత త్వరగా అదుపులోకి తీసుకొచ్చాలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. అయినప్పటికీ వర్షాకాలం కావడంతో ప్రజలంతా కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రభుత్వం సూచిస్తుంది.

## పట్టాలెక్కనున్న విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత విజయవాడ, విశాఖలో మెట్రో ప్రాజెక్టులను అమలు చేయాలని తొలుత భావించారు. ఇందుకు అనుగుణంగా విజయవాడలో మెట్రో రైల్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ రెండు నగరాల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు చేశారు. అవి కొనసాగుతుండగానే వైసీపీ ప్రభుత్వం వచ్చింది. ఆ ప్రభుత్వం రెండింటినీ పక్కన పెట్టేయడంతో రెండు నగరాల ప్రజలకు మెట్రో రైల్ సర్వీసు లు అందుబాటులోకి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెట్రో రైల్ ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే విశాఖపట్నంలో పర్యటించిన సందర్భంగా డిజైన్ కు సంబంధించి కొన్ని మార్పు చేర్పులను అధికారులకు సూచించారు. స్తంభాల చుట్టుకొలత పెంచడంతోపాటు కొన్నింటిని అదనంగా నిర్మించడం, వంతెనల పొడవు, వెడ్పుల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. మెట్రోకు ఉపయోగపడేలా విశాఖ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 12 ఫ్లైఓవర్లను నిర్మించబోతోంది. ఈ ఫ్లైఓవర్లకు అనుగుణంగా డిజైన్ లో మార్పులు, చేర్పులుండాలని ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీ యూజేఎం రావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. దీంతో మెట్రోకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక లో కొన్ని మార్పులు చేయబోతున్నారు. ఎన్ హెచ్ సంస్థకు, మెట్రోకు రెండింటికీ ఉపయోగపడేలా నిర్మాణాలు చేపట్టబోతున్నారు. ఎన్ హెచ్ వంతెనలను నిర్మించిన తర్వాత మళ్లీ వంతెనలు నిర్మిస్తే ఇబ్బందులు తలెత్తుతాయి కాబట్టి ఈ విధంగా నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ హయాంలో విజయవాడలో ఉన్న మెట్రో కార్యాలయాన్ని విశాఖకు తరలించారు. ఈ ప్రాజెక్టుపై 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రీబిడ్ నిర్వహించగా ఐదు సంస్థలు ఆసక్తి చూపించాయి.

# రూ.60 నుంచి 70 వేల కోట్లతో బీపీసీఎల్

## రూ. 58 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ పథకం కొల్లు రవీంద్ర



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జవ్వారిపేట పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఒకవైపున జోరుగా వర్షం కురుస్తున్న మరోవైపు అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అద్భుతంగా ముందుకు సాగుతూ ఉందన్నారు. మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని ఇందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 58 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. అలాగే బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ 60 నుంచి 70 వేల కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరుగుతుందని ఇందుకోసం బిపిసిఎల్ ప్రతినిధులు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సుముఖతను వ్యక్తం చేశారన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి కేంద్రం నుండి పథకాలు, నిధులు తీసుకురావడానికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాబోయే 2, 3 సంవత్సరాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పనకు, పరిశ్రమలు నెలకొల్పుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మొదటిసారి పింఛన్ ను 3000 రూపాయల నుండి 4000 రూపాయలకు పెంచి పింఛన్దారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నూరు శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు 15,000 రూపాయలు, మిగిలిన దివ్యాంగులకు 3 వేల నుండి 6000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే అత్యవసరంగా నిర్మాణ రంగానికి సంబంధించి పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఉపయోగపడే విధంగా ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడం జరిగిందని, ఆ ప్రకారం కేవలం రవాణా, లోడింగ్ చార్జీలు కట్టుకుంటే ఉచితంగా ఇసుకను పేదలందరూ పొందే అవకాశం కల్పించామన్నారు. డీఎస్సీ విద్యార్థులు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో దాదాపు 16,500 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించడం జరిగిందన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో ఉన్న అన్న క్యాంటీన్లలో 5 రూపాయలకే అన్నం పెట్టి పేదల కడుపు నింపడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మూసేసిన అన్నా క్యాంటీన్లను వచ్చే ఆగస్టు మాసంలో తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సరిగా నీటి యాజమాన్యం చేయక పులిచింతలలో నీరు లేక కృష్ణ డెల్టాను ఎడారి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టో 30 నుంచి 40 టీఎంసీల నీరు నిలువ చేసుకోకుండా వచ్చిన వర్షపు నీటిని సముద్రంలోకి వదిలేసారని, ప్రస్తుతం అర టీఎంసీ కూడా నీరు లేదని దీంతో సాగునీటికీ, తాగునీటికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఆనాడు తాము నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా నీటిని వదలాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయగా ఆయన అందుకు అంగీకరించి పట్టిసీమ నుండి ప్రకాశం బ్యారేజ్ కి నీళ్లు వదలడం జరిగిందన్నారు. అక్కడి నుండి ఇవాళ తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీళ్లు నింపుకోవడం జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయకుండా వ్యవస్థను సజావుగా నడిపేందుకు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.మచిలీపట్నంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్యను అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మురుగు కాలువలలో పూడికలను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ అధికారులకు ఇప్పటికే సూచించామని ఆ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు.టిడ్కో ఇళ్లకు సంబంధించి అర్జీలు వస్తున్నాయని, ఈ విషయమే రాష్ట్రస్థాయిలో త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం తన శాఖకు సంబంధించి కొన్ని ముఖ్యమైన పనులు చూస్తున్నామని, త్వరలో ప్రజల దగ్గరకు నేరుగా వెళ్తామన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు రోజుల కిందట ఘంటసాల మండలం శ్రీకాకుళంకు చెందిన స్వరూప రాణి ప్రసవించిన బాలుడు అదృశ్యం కావడంపై పోలీసులు విచారణ జరిపారని, సీసీ ఫుటేజ్ ద్వారా ఇంగ్లీష్ పాలెం చెందిన ఒక మహిళ వద్ద ఉన్నట్లు గుర్తించి బాలుడిని ఆ తల్లి దగ్గరకు చేర్చారని, ఆస్పత్రిలో ఎవరైనా సహకరించారా అనే కోణంలో విచారణ ఇంకా జరుగుతుందని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. భద్రత వైఫల్యం వలనే ఇది జరిగిందని, ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ముఖ్యంగా తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో ఎమ్మారై స్కానింగ్ చేయుటకు ఫిల్ములు లేవని చెబుతున్నారని మరో విలేకరి అడిగిన ప్రశ్నకు మంత్రి వెంటనే స్పందిస్తూ ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

NORTHERN ARC CAPITAL LIMITED
NORTHERN ARC
నమోదిత కార్యాలయం: 10వ అంతస్తు, ఫేజ్-1, ఐఐటి-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగాం విలేజ్, తారమణి, చెన్నై - 600113, తమిళనాడు
బ్రాంచ్ ఆఫీస్ : నెం. 708, గ్రౌండ్ ఫ్లోర్, నాగేశ్వర రావు పాతుల రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ - 52001, ఆంధ్రప్రదేశ్
రూల్ - 8 (1) స్వాధీనతా ప్రకటన
అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి **నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా భద్రతా ఆసక్తి యొక్క రూల్ 3తో చదవబడింది (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రుణగ్రహీత **(1) M/s. సునీత జనరల్ స్టోర్ (వ్యాపారం పేరు), (2) భీమవరపు సునీత (రుణగ్రహీత), (3) భీమవరపు జయరామ్**ను పిలుస్తూ 12" మార్చి, 2024 తేదీన ఒక డిమాండ్ నోటీసును జారీ చేసింది. రెడ్డి (సహ రుణగ్రహీత) నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ. 46,73,521.23/- (నలభై ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయల ఇరవై మూడు పైసలు మాత్రమే) 05" మార్చి 2024** పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతో పాటు **11 మార్చి 2024** నాటికి చెల్లించాలి.
రుణగ్రహీత ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, సెక్షన్ 13 కింద అతనికి/ఆమెకు అందించబడిన అధికారాలను ఉపయోగించి దిగువ సంతకం చేసిన వ్యక్తి ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత/గ్యారంటర్/సహ రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడుతుంది. (4) ఈ స్వాధీన నోటీసు **12 జులై 2024**లో పేర్కొన్న నియమాలలోని రూల్ 8తో పాటుగా పేర్కొన్న చట్టంలోని చదవబడింది.
రుణగ్రహీత/గ్యారంటర్/సహ రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏవైనా లావాదేవీలు **రూ. 46,73,521.23/- (నలభై ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయల ఇరవై మూడు పైసలు మాత్రమే)) మొత్తానికి నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటాయి. 05" మార్చి, 2024** నాటికి చెల్లించాలి, దానితో పాటు **11 మార్చి, 2024** నుండి వడ్డీ, ఖర్చులు మొదలైనవి.
**ఆస్తి యొక్క వివరణ**
R.S.No.32, 35,లో 48 చ.మీటర్లు లేదా 40.13 చ.మీటర్ల స్థలం, 1వ అంతస్తు RCC భవనం. బేరింగ్ ప్లాట్ నెం. 438, M.W.No. 58, పాత Asst No. 43177/336, కొత్త Asst No. 305603, ప్రస్తుత Asst No.1073154510, సమీప డోర్ నెం. 77-V-438, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని వడ్డెర కాలనీ, పాయకపురం, విజయవాడలో ఉంది.
R.S.No.30P, 32P, 33Pలో 40 చ.గజాలు లేదా 33.44 చ.మీటర్ల స్థలం, 1వ అంతస్తు, RCC భవనం. బేరింగ్ ప్లాట్ నెం. 439, M.W.No.58, Asst No.1073154511, కొత్త Asst No. 305603, సమీప డోర్ నెం. 77-V-438, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని వడ్డెర కాలనీ, పాయకపురం, విజయవాడలో ఉంది.
సం/-
స్థలం: విజయవాడ
తేది: 15 జూలై, 2024
అధీకృత అధికారి,
నార్తరన్ ARC కేపిటల్ లిమిటెడ్

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం 15 జూలై 2024

editpage@suryaa.com

## రెయిన్ కోట్



ఏడాదికోసారి
పండగకు కొత్త డ్రెస్ వేసుకున్నట్లు
వానా కాలం రాగానే నిలువెల్ల రెయిన్ కోట్ !
నిలువెత్తు వానకు నిలువెల్లా రెయిన్ కోట్ మరి
వ్యోమో గాముల డ్రెస్ లా రెయిన్ కోట్
వానకు గోడుగున్నా పేరుకే అడ్డం
గాలి వానకు గోడుగు గోవిందా గోవిందా !
మనిషి నానకుండా
కుండ పోత వర్షంలో తాను నాని నాని
రోజూ శుభ్రం అవుతుంది
తనను తాను ఉతుక్కుంటుంది మరి !
పాఠశాలలు మొదలైనాయి
స్కూల్ యూనిఫామ్ తో పాటు
రెయిన్ కోట్ వానాకాలం యూనిఫామ్ ఉండాల్సిందే
పిల్లలు నానకుండా బాడిగార్డ్
నాణ్యమైన ఎన్ని డ్రెసులుంటే ఏం లాభం
అన్ని పచ్చి పచ్చిగా తడిసిపోయేవే
నానని ఒక్క రెయిన్ కోట్ చాలదా !
ఒక్కసారి కొంటే నాల్గు వానా కాలాలు
నమ్మకంగా మన వెంటే !
వానకు ఆకాశమంత కవచం
వాటర్ ప్రూఫ్ రెయిన్ కోట్ !
వాన వెళ్లిపోకు
"రెయిన్ రెయిన్ గో ఎవే పాట పాడం"
వాన నీకు స్వాగతం
మేం తడిచినా ఫర్లేదు
మా ఒంటి పై రెయిన్ కోట్ ఉందిగా
వాన కిందకు కిందకు రా !

**కందాళై రాఘవాచార్య**
**8790593638**

## ఏమని చెప్పను!?

చెప్పడానికి,
కొత్తదేమైనా ఉంటే చెప్పమంటావా!
ఏముంది, చెప్పడానికి!
కాలు విరిగిన అవిటివానిలా
కుంటి నడక నా జీవితం.
దారి పొడుగునా శత్రుయోధుల్లా
కత్తులు దూస్తున్నట్టు కొత్త సమస్యలు.
మనసు పొరల్లో
నా లోపలి మనిషి దాచి ఉంచిన
ఎన్నో చేదు అనుభవాలను
ఎవరికైనా చెప్పుకోవాలని ఉంది.
ఇంకొకరి ఏడుపు నాకెందుకని అనుకోని,
నన్నొక శాంతచిత్తుడ్ని చేసే
ఒకరి భుజం మీద, శిరసుంచి
మనసారా ఏడవాలని ఉంది.
ఒక్క భుజమూ ఖాళీలేదిక్కడ.
ఎందుకంటే, అందరూ నాలాగే.
అవే కళ్ళు,అదే కన్నీటి కడలి.
కర్చీఫ్ మారితే మారొచ్చు అంతే.
నీతో చెపుతున్న ఈ మాటలు విని
అశాంతిగా ...
అటునిటు ఊగుతున్న చెట్లు కూడా
నా నయనాలను చూసి
మునుల్లా ఆగి మౌనం ఆశ్రయించాయి.
ఇంకా చెప్పమంటావా!
ప్రతి మనసూ ఒక అడవి,
మొదట ఏ దారీ లేనిది.
బంధాల,అనుబంధాల వేటలో
ఎన్నో దారులు,మరెన్నో తుఫానులు.
ఆపై ఆవహించిన చిమ్మచీకటిలో
పెనుదుఃఖమే.
హెయలు,హెయలుగా పయనించే
ఈ జీవన నౌక ఏ దుఃఖసంద్ర తీరాన
ఆగునో? ఉండనా మరి.

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

## మొహరం



మతసామరస్యానికి ప్రతీక
కుల మత జాతి ప్రజల పతాక
విషాద గీతాల దులావ్ ఆటల గీతిక
ముస్లిం సోదరుల నూతన సంవత్సరం ప్రారంభమిక
కొబ్బరి బట్టిలు, బెల్లం ముద్దలు
తియ్యని బుంది బగార అన్నం
మలీదా ముద్దలు సమర్పణ
ఎర్రని,ఆకుపచ్చని దట్టిలు మల్లె
గులాబి పువ్వులతో దట్టిలు
మట్టికుండకు సున్నం పూసి
భక్తి శ్రద్ధలతో ఊరెగింపు
పిల్లలు పుట్టాలని పెండ్లిలు కావాలని మొక్కులు
పది రోజుల పాటు
తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర
పల్లె పల్లెన పీర్ల పండుగ
నగరంలో మాతం పేరిట యువకుల
రక్తం చిందిస్తూ నిరసన
మొహరం అన్ని వర్గాల ప్రజల వేడుక

**డాక్టర్. ఎస్.విజయ భాస్కర్.,**
**9290826988**

## మనిషి చంపిన అడవి నెత్తురు!



పచ్చటి అడవి పదునైన గొడ్డలి
తలపడ్డాయి..
అభివృద్ధి వధ్యశిలపై అడవి శిరస్సు
ఖండించబడింది!
ఖండించింది గొడ్డలే అయినా పిడిమీద
పిడికిలి మాత్రం మనిషిదే!
తరతరాల తరగని అవసరాల తాకిడికి
తరువుల తలరాతలు తెగిపడుతోంటే
చివరాఖరికి మొండెంతో నిలబడింది
అడవి!
ఆకలికీ ఆదాయానికి వేటాడబడుతున్న
అడవి ప్రాణుల మూగవేదన కూడా
అరణ్య
రోదనే అయింది..
పచ్చనెత్తురు పచ్చినెత్తురు వెచ్చగా పారి
అడవులు పులి చంపిన లేడి నెత్తురులా
ఎర్రగా అస్తమిస్తున్నాయి..
మనిషికి అడవి అడిగినవన్నీ ఇచ్చింది..
ఎంతిచ్చినా ఏమిచ్చినా చాలని దురాశే
ఈ దురవస్థకు కారణం!
అడవి పుత్రుల్ని అణచి అటవి సంపద
దోచి సుందరారణ్యాల్ని విషాదకాండ
చేసుకున్నాం..
అడవి తిత్తుల్లో మిగిలిన పచ్చదనపు
ఆఖరి ఊపిరి కూడా ఖాళీ అయిపోతే
ఇప్పటికే నిండా మునిగిన మనం
ఒడ్డున
పడ్డ చేపలమై కాలుష్యంతో
విలవిల్లాడతాం
అడవి మనకి కాడిచ్చింది మేడిచ్చింది..
ఇహ అత్యాశ చావకపోతే రేపు మన
పాడెకు కట్టెలివ్వాలన్నా వళ్ళంతా
శూన్యం
చేసుకుని మీ తప్పులకు నా
దోషమేముందని
రిక్తహస్తాలు చూపడం తథ్యం!

**భీమవరపు పురుషోత్తమ్ 9800253**

## నివురు!!

బ్రతుకునెన్నో ఎన్నెన్నో
నిరంతర నిరాశల
శిశిరాలు ఆవహించి
నిశాశ్మశానశయ్యల్లో నిద్రించనీ!
మరల మరల
వినూత్న కోరికల
వసంతాలు హృదినపూచి
జీవనవికాసం వర్ధిల్లనీ!
నిత్య సంఘర్షణల
నైరాశ్యపు నిప్పులు
ధైర్యపుటాశావర్షపు ఝురిలో
మునిగి నివురవనీ!
నిస్పృహావశేషములు
ధరాగర్భంలో కలిసి
ధీర్ఘయామినిలోజి
మూగరోదనతో మిగిలిపోనీ!

**- రవి కిషోర్ పెంట్రాల, లాంగ్లీ, లండన్**
**0044-07703327908**

# ఇంద్రుడి ప్రేరణ వల్ల వివాహితులైన వసురాజు, గిరిక



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**

## రామరాజభూషణుడి వసు చరిత్ర కథాంశం-2



ఈ విధంగా మంజువాణి ఉపరిచర వసువు కథను, గిరికాదేవి జన్మ వృత్తాంతాన్ని మునివేషంలో వున్న మంత్రికి సవివరంగా చెప్పింది. పొదలమాటున వున్న రాజు కూడా ఆ కథంతా విన్నాడు. గిరిక నెమ్మదిగా తలెత్తి వసురాజును చూసింది. సిగ్గుపడింది. వసురాజు చక్కదనాన్ని చూస్తూ ఉండిపోయింది. రాజు అక్కడికి వచ్చాడు కాబట్టి తమ అభిమతాలన్నీ తీరాయని మంజువాణి అన్నది. ఆయన్ను పొందగలిగినందుకు గిరిక చాలా అదృష్టవంతురాలని అన్నది. ఆ భువనమోహిని చిన్నతనం నుండీ వసురాజును కీర్తిస్తూనే వున్నదని అన్నది. ముని వేషంలో వున్న మంత్రి వసురాజును, గిరికను ఆశీర్వదించి అక్కడి నుండి వెళ్లిపోయి, తన కపట వేషాన్ని తీసేసి మంత్రి వేషంలో తిరిగి అక్కడికి వచ్చాడు. గిరికను, వసురాజును వంటరిగా వదిలి అంతా అక్కడి నుండి తప్పుకున్నారు. వసురాజు మనస్సు పూర్తిగా గిరిక మీదే లగ్నమైపోయింది. ఆమె పరిస్థితి కూడా అంతే. ఇంకా అక్కడే ఎక్కువకాలం వుంటే మంచిది కాదని, గిరిక ఎలాగూ రాజును ప్రేమించిందని, రాజధానికి పోయి పురోహితులను సంప్రదించి గిరికతో వివాహానికి ముహూర్తం నిర్ణయం చేద్దామని మంత్రి అన్నాడు. ఆ తరువాత మంత్రితో కూడి వసురాజు ఆలోచనలలో మునిగి తేలుతూ నగరానికి వెళ్లాడు. మంత్రితో కలిసి అధిష్టానపురం నగరానికి చేరుకున్న వసురాజు ఏపనిమీదా ఆసక్తి కనపరచలేదు. ప్రతి పనీ పరధ్యాసతో లాంఛనప్రాయంగా ముగించేవాడు. అనుక్షణం గిరికన్యను తలచుకుంటూ నీరసించి పోయాడు. అక్కడ స్త్రీరత్నమైన గిరిక ఏమీ దొరకని స్థితిలో పడిపోయి తన హృదయ చోరుడి వర్ణచిత్రం వ్రాసింది. ఆమెకూడా వసురాజులాగానే విరహావస్థలోపడి ఉన్మత్తురాలైపోయింది. కూతురు అలా మానసిక వ్యధతో కుంగిపోవడం తల్లి శుక్తిమతీదేవి గమనించింది. కూతురును తన కౌగిట్లో పొదివి పట్టుకున్నది. మన్మథబాధ భరించలేక గిరికన్య ఉద్యానవనంలో విహారానికి పోయింది. చెట్టు-చెట్టునూ, పుట్ట-పుట్టనూ వసురాజు గురించి అడిగింది. ఆమె పడుతున్న విరహ తాపాన్ని గమనించిన ఆమె ఇష్టసఖి మంజువాణి ఆమెను ఉపశమింపచేయడానికి పరి-పరి విధాల ప్రయత్నం చేసింది. తాను పోయి గిరిరాజ కన్య వృత్తాంతాన్ని వసురాజుకు చెప్తానని, ఆయన మనస్సు, ఆలోచన తెలుసుకొని వెంటనే వస్తానని, శుభవార్తను తీసుకు వస్తానని అంటుంది గిరికన్యతో, ఇతర చెలికత్తెలతో. ఆమె వెళ్లిన తరువాత మిగిలిన చెలికత్తెలు గిరికన్యను ఊరడించసాగారు. ఇంతలో వసురాజు దగ్గరికి వెళ్లిన మంజువాణి ఆయనిచ్చిన పద్మరాగముద్రికతో కూడిన ఉంగరాన్ని పుచ్చుకుని వినువీధిలో రాసాగింది. మంజువాణి గిరికన్యను చేరుతున్నకొద్దీ దాని అరుణిమ ఎక్కువ కాసాగింది. మంజువాణి వచ్చి వసురాజు ఇచ్చిన ఉంగరాన్ని గిరికకు ఇచ్చింది. అక్కడి వృత్తాంతం చెప్పమని చెలికత్తెలు మంజువాణిని అడిగారు. జవాబుగా ఇలా చెప్పింది మంజువాణి: "మీరు చెప్పిన విధంగానే, గిరిక మనస్సులోని విచారాన్ని వసురాజుకు చెప్పడానికి గగన మార్గంలో ప్రయాణం చేసి ఆయన్ను చేరుకున్నాను. మొదట వసుమహారాజు నగరం ఏదో కనుక్కోవడం కష్టమైంది. కొంత పరిశీలన చేసి ఆయన నగరమైన అధిష్టానపురాన్ని గుర్తించగలిగాను. ఆయన రాజ సౌధం మీద వ్రాలాను. వసురాజు గృహద్వారాన్ని సమీపించాను. అదృశ్య రూపంలో వసురాజు కేళీ భవనంలో ప్రవేశించాను. అక్కడ వసురాజును, ఆయన మందిరాన్ని చూశాను. అక్కడ వున్న స్త్రీలు వసురాజు పరిస్థితిని గురించి చర్చించుకుంటున్నారు. గిరిక వున్న క్రీడావనానికి వెళ్లివచ్చినప్పటి నుండి ఆయన అదోలా ఉన్నాడని వారు మాట్లాడుకుంటున్నారు. రాజు వున్న రత్నమందిరంలో ప్రవేశించాను. వసురాజు నీమీద విరహతాపంతో కుమిలి పోతున్నాడని గ్రహించాను". "గిరికను ఉద్దేశించి వసురాజు కఠినంగా మాట్లాడడం, నిష్ఠూరాలు ఆడడం గమనించి అదే సరైన సమయమనుకొని మాట్లాడసాగాను. నా మాటల ద్వారా గిరిక హృదయ తాప వర్ణన వసురాజు హృదయానికి ములుకులాగా తాకినట్లయింది. మాట్లాడుతున్నదెవరో వసురాజుకు మొదలు అర్థం కాలేదు. మంజువాణి ఏదైనా సందేశం తీసుకు వచ్చిందా అన్న అనుమానం కలిగింది వసురాజుకు. తనకు గిరిక అంటే పూర్ణమైన అనురాగం వున్నదని, గిరిక కూడా అదే భావనతో వున్నదని తెలుసుకున్నాను కాబట్టి ఇక తనకు ఊరట కలిగిందన్నాడు. తానేం చేయాలని అడిగాడు. ఆయన ఆత్మీయతకు, మమకారానికి నాకు ఆశ్చర్యం కలిగింది. నేను గిరిజాదేవి ఆనవాలుగా తీసుకెళ్లిన ఆమె కంఠహారాన్ని వసురాజు హృదయ స్థానంలో వుంచాను. ఆ హారం ఆయన శరీరాన్ని తాకడంతోనే ఆయన తాపం పోయినట్లు మాట్లాడసాగాడు". "అ ఆతరువాత నేను నా అదృశ్య రూపాన్ని వదిలి, వచ్చింది నేనేనని, హారం ఇచ్చింది నేనేనని, మంజువాణినని చెప్పాను. వసురాజు తన మనస్సులో గిరిక పట్ల వున్న అనురాగాన్ని వివరించాడు. ఇంద్రుడికి తన వృత్తాంతం తెలిసిందని, ఒక మంచి రోజు చూసుకొని కోలాహలుడి దగ్గరికి వెళ్లి వివాహ ప్రస్తావన చేయనున్నాడని అన్నాడు వసురాజు. ఈ శుభ వార్తను నీకు (గిరికకు) తెలియచేయమని అన్నాడు. అలా అంటూ తన చేతి ఉంగరాన్ని నాకు నిదర్శనంగా ఇచ్చి పంపాడు". ఈ విధంగా జరిగిన కథ అంతా మంజువాణి ద్వారా విన్న గిరిక ఆ ఉంగరాన్ని చేతిలో తీసుకున్నది. వంటికి అద్దుకున్నది. ఆ ఉంగరం మీద వసురాజు పేరు చూసి, ఆయన్నే చూసినట్లు సిగ్గు పడింది. ఆ ఉంగరాన్ని తన వేలుకు ధరించింది. అప్పుడే వివాహం అయిపోయినంత ఉత్సాహంగా వున్నదామెకు. ఈ విషయమంతా విన్న గిరిక తల్లి శుక్తిమతీదేవి కూడా సంతోషించింది. ఇదిలా వుండగా ఇంద్రుడు మొదలుగాగల దిక్పాలకులు కోలాహలుడి దగ్గరికి వచ్చారు. శుభకార్య నిర్వహణకు వస్తున్న ఇంద్రుడికి కోలాహలుడు స్వాగతం పలికాడు. ఇంద్రుడికి అతిథి పూజ చేశాడు. అర్ఘ్యపాద్యాదులు ఇచ్చాడు. తన ఉన్నతికి తగినట్లుగా ఇంద్రుడిని గౌరవించాడు. ఆయన వెంట వచ్చిన వారందరినీ పలకరించి, మన్నించి, గౌరవించాడు. తన కుమార్తెను అందరికీ పరిచయం చేశాడు. తండ్రి ఆదేశం ప్రకారం గిరిక అందరికీ నమస్కారం చేసింది. అంతా ఆమె చక్కదనాన్ని, సౌందర్యాన్ని చూసి మెచ్చుకున్నారు. గిరికకు తగిన వరుడు ఒకడున్నాడని అంటూ, ఇంద్రుడు, వసురాజు గురించి చెప్పాడు. అలాంటివాడు అల్లుడు కావడం కంటే అదృష్టం ఇంకేమి వుంటుందని అన్నాడు. కోలాహలుడు ఆ మాటలకు కృతజ్ఞతాపూర్వకంగా ఇంద్రుడి వైపు చూశాడు. తనకు ఇంతకన్నా సౌభాగ్యం ఏముందని అన్నాడు. ఇంద్రుడి స్నేహితుడైన వసురాజుకు తన కూతురును ఇచ్చి వివాహం జరిపించమని వేడుకున్నాడు కోలాహలుడు. అంతకు ముందే అక్కడికి చేరుకున్న శుక్తిమతీదేవి, ఆమెతో పాటు వచ్చిన ఇతర నదీకాంతలు (నర్మద, గంగ, వాఘిరా, యమునా, రుద్రాంఘ్రిజ, తామ్రపర్ణి, పినాకిని, శీతాద్రిజాత) గిరిక వైభవానికి సంతోషపడ్డారు. హిమవంతుడు మేనక సమేతంగా వచ్చాడు. మైనాకుడు సముద్ర గర్భం నుండి పైకి వచ్చాడు. మేరు, మందర పర్వత శ్రేష్ఠులు వచ్చారు. ఇంకా ఎందరో గిరిక వివాహం చూడడానికి వచ్చారు. ఆ పర్వతం మొత్తం పెద్ద పట్టణంగా తయారైంది. ఆ రాత్రే వివాహానికి ఒక శుభ ముహూర్తాన్ని నిర్ణయించమని, వధూవరులకు శుభం కలిగే విధంగా ఆశీర్వదించమని దేవేంద్రుడు తన గురువు బృహస్పతిని కోరాడు. వివాహానికి మిథున లగ్నం అనుకూలం అన్నాడు బృహస్పతి. ఇంద్రుడు ఆ తరువాత వసురాజు దగ్గరికి వెళ్లాడు. వాస్తవానికి వసురాజు ఆయనకొరకు ఎదురు చూస్తున్నాడు. తనకు పాదాభివందనం చేసిన వసురాజును ఆశీర్వదిస్తూ ఇంద్రుడు, ఆయన్ను "పెండ్లికొడుకువు అగుదువుగాక" అని అన్నాడు. కోలాహలుడి దగ్గర జరిగిన విషయాలన్నీ చెప్పి, ఆ రాత్రే ముహూర్తమని అంటూ అక్కడికి బయల్దేరమన్నాడు. వెంటనే రాజాజ్ఞప్రకారం అధిష్టానపురం స్వర్గధామం లాగా అలంకరించడం జరిగింది. వసురాజును దేవతాస్త్రీలు పెండ్లికొడుకును చేశారు. ఆ తరువాత ఆయన వివాహ వేదిక దగ్గరికి వచ్చాడు. సమస్త అలంకారాలతో పెళ్లికూతురుగా తయారైన గిరిక కూడా వివాహ వేదిక మీదికి వచ్చింది. ఆమె లక్ష్మీదేవిలాగా శోభాయమానంగా ఒప్పుతున్నది. దిక్పాలకుల భార్యలంతా గిరికాదేవికి వివాహ సమయంలో అలంకార విశేషాలను కానుకలుగా పంపారు. అంతకు ముందే వసురాజును అలంకరించారు. గిరిజావసురాజుల వివాహం చూడడానికి సంధ్యాదేవి వచ్చింది. ఇంతలో లగ్నం సమీపించింది. సరస్వతీదేవి వసురాజును చూడడానికి వచ్చింది. గిరిక, వసురాజులు శ్రీ మహాలక్ష్మి, విష్ణుమూర్తి లాగా వున్నారు. సుముహూర్తం కాగానే కోలాహల రాజు, వసురాజుకు తన కూతురును కన్యాదానం చేశాడు. బృహస్పతి మంత్రాలు చదివాడు. గిరిక కంఠానికి వసురాజు మంగళ సూత్ర ధారణ చేశాడు. బృహస్పతి శుభాశీస్సులు పలికాడు. వధూవరులు తలంబ్రాలు పోసుకున్నారు. ఆ తరువాత వారి వివాహ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన వారందరికీ విందులు చేశారు. వసురాజు, గిరిక ఈ విధంగా ఇంద్రుడి ప్రేరణ వల్ల వివాహితులయ్యారు. పెళ్లి నాలుగు రోజులు పూర్ణాహుతులు మొదలైన హోమక్రియలు చక్కగా జరిగాయి. దేవతలు సంతృప్తిచెందారు. వదూవరులకు ఎన్నో వరాలిచ్చారు. దీవెనలిచ్చారు. కానుకలిచ్చారు. ఇంద్రుడు వసురాజుకు దివ్యమైన వేణు దండాన్ని ఇచ్చాడు. అది శతకోటి వజ్రాయుదాలకు సమానమని చెప్పాడు. కోలాహల పర్వతరాజు, శుక్తిమతీదేవి, వసురాజు వివాహ మహోత్సవానికి వచ్చిన ఇరుపక్షాల బంధువులను తగురీతిగా సత్కరించారు. అత్తగారింటికి వెళ్లనున్న గిరికకు అన్ని రకాల సలహాలు, సూచనలు ఇచ్చింది తల్లి శుక్తిమతీదేవి. అంపకాలైన తరువాత వసురాజు గిరికతో కలిసి విమానం ఎక్కి ఆకాశమార్గంలో తన నగరానికి ప్రయాణమయ్యాడు. ఆ తరువాత రాజ గృహానికి చేరుకున్నారు. క్రమంగా సమస్త ప్రజలచేత కొనియాడబడుతూ వసురాజు శుభ సంపదలతో వెలగసాగాడు. వసురాజు, గిరిక, రతీమన్మథుల్లాగాబీ వాణీవిరించులలాగాబీ శచీసురేంద్రుల లాగాబీ లక్ష్మీనారాయణుల్లాగా సుఖ సంతోషాలతో కాలం గడిపారు. వసురాజు గిరిక పట్ల నిరంతరాసక్తితో మెలుగుతూ వున్నాడు. అతడి కీర్తి దశదిశలా వ్యాపించింది. అతడి జయలక్ష్మి, రాజ్యలక్ష్మి సుస్థిరంగా, ఐశ్వర్యంతో అలరారింది.

(జయంతి పబ్లికేషన్స్ వారి కమలాసనుడు వచన రచన ఆధారంగా)

# 'దోర'వేటి- పక్వ సాహిత్యఫలం

**- డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు**
**9441046839**

'దోర' శబ్దానికి 'రాశి' అనే అర్థాన్నిస్తోంది బహుజనపల్లి సీతారామాచార్యుల శబ్ద రత్నాకరం. ప్రస్తుతం మన చేతిలో ఉన్న మణిపూసలను రచించిన దోరవేటి సాహిత్య రాశి. సమకాలీన తెలుగు సాహిత్యంలో పరిచయం అక్కర్లేని పేరు దోరవేటిది. పద్య గద్య రచనల్లో ఆయన తనదైన ప్రత్యేకత నిలుపుకుంటున్నారు. నిరంతర సాహిత్య యజ్ఞంలో తలమునకలయ్యారు. ఊరి పేరును తన కలం పేరులో ఇముడ్చుకుని, స్వగ్రామానికీ పేరు తెచ్చిన విద్వత్ సంపన్నుడు ఆయన. కవిత్వం, కథ, నాటకాలు, నవలలు, గేయాలు, కీర్తనలు, రూపకాలు, జీవిత చరిత్ర, లేఖా సాహిత్యం మొదలైనవెన్నో తెలుగు సాహిత్యానికి ఆయన సమకూర్చిన ఆస్తులు. సాహిత్యంతో పాటు సాంస్కృతిక రంగంలోనూ అసమాన ప్రతిభ కనబరుస్తున్న ప్రజ్ఞాశాలి దోరవేటి. ప్రదర్శన కళల్లో రచయితగా, దర్శకుడిగా, నటుడిగా రాణించారు. పలు జానపద కళారూపాలను స్వయంగా ప్రదర్శించారు. చిత్రకారుడిగానూ తనదైన ముద్ర వేస్తున్నారు. జానపద కళారూపాలైన హరికథ, ఒగ్గుకథ, బుర్రకథ, ఏకపాత్ర, సంవాదం మొదలైనవాటిని రూపొందించిన కలం ఆయనది. ఆయా కళారూపాల్లో ప్రదర్శనలిచ్చిన ఘనత కూడా ఆయనకుంది. వాటికి దర్శకత్వ బాధ్యతలను కూడా నిర్వహించిన ప్రతిభామూర్తి దోరవేటి. తెలుగు సాహిత్యంలో మినీ కవితా రూపం మణిపూస. ఈ కవితారూపంలో దోరవేటి రాసిన కవితల గుచ్ఛం 'ప్రకృతి పరిమళం' మణిపూసల కావ్యం. మిత్రుడు వడిచెర్ల సత్యం రూపకల్పన చేసిన ఈ కవితారూపంలో ఇప్పటికే చెప్పుకోదగ్గ సంఖ్యలో సంపుటాలు, కావ్యాలు వచ్చాయి. చతుష్పాద కవితారూపమైన మణిపూసలు కొత్త కవులు సైతం రాసేందుకు అనువుగా ఉంటుంది. 1,2,4 పాదాల్లో అంత్యానుప్రాస ఉంటుంది. ఈ మూడు పాదాల్లోనూ మాత్రల సంఖ్య సమానంగా ఉంటుంది. అయితే ఈ మూడు పాదాల్లోనూ ఒక్కో పాదంలో 10 నుండి 12 మాత్రలు మాత్రమే ఉండాలి. మూడో పాదానికి అంత్యానుప్రాస నియమం గానీ మాత్రల నియమం గానీ లేదు. చివరి రెండు పాదాల్లోనూ కవితాత్మక మెరుపు ఉంటుంది. ఈ అన్ని నియమాలను పాటిస్తూ రాస్తిన మణిపూసల కావ్యం 'ప్రకృతి పరిమళం'. దోరవేటి కవితల్లో కొన్నిచోట్ల భావం నిగూఢంగా ఉంటుంది. ఇలాంటి భావాలను వ్యక్తం చేయడానికి జాతీయాలను కూడా సమయానుసారంగా ఉపయోగించగల నైపుణ్యం దోరవేటిది. పదార్థ భావం కాకుండా అంతరార్థ భావాన్ని పాఠకుడు పట్టుకున్నప్పుడే ఆయన కవిత్వ సాంద్రత సుబోధకమవుతుంది. ఈ మణిపూసల కావ్యం కూడా ఇందుకు మినహాయింపు కాదు.

**"చెట్టు ఎదిగితే చాలు/ ఫలభరిత వసంతాలు/ చెట్టంత మనుషులైతే/ తీరునిక కల్మషాలు!"**

ఈ పంక్తుల్లో 'చెట్టంత మనుషులు కావడం' అంటే ఒళ్ళు పెరగడం కాదు. భౌతికాభివృద్ధి గురించి కాకుండా మానసిక వికాసం గురించి కవి ఈ సందర్భంలో ప్రస్తావిస్తున్నారు. ఈ పంక్తుల్లో 'చెట్టు ఎదుగుదల' భౌతికం. మనిషి ఎదుగుదల మానసికం. అదీ తేడా. మొదటి పాదంలో ఉన్న చెట్టునే మూడో పాదంలో ప్రస్తావించి కవితకు నిండుదనం చేకూర్చారు కవి. పారిశ్రామికీకరణ సందర్భంలో చెట్లు కాలుష్యాన్ని దూరం చేస్తాయి. అలాగే మనిషి కూడా హృదయ సౌందర్యంతో వ్యవస్థలోని కల్మషాలను తొలగిస్తాడంటారు కవి. 'మేడిపండు చూడ.." అన్న వేమన పద్యం మనందరికీ తెలుసు. ఈ పద్యాన్ని ప్రస్తావిస్తూ సీమ మేడిపండుగా పేర్కొనే అంజీర ఫలం సుగుణాలను వెల్లడిస్తారు కవి.

**"వేమన పద్యమన పండు /ఆరోగ్యము నిచ్చు మెండు/ పురుగులుండు కథ ఏమో/ మేలైనది మేడికుండు!"**

ఇక్కడ 'పొట్ట విప్పి చూడ పురుగులుండు' అన్న పాదం పూర్తిగా తప్పని నిష్కర్షగా చెప్పకుండా 'పురుగులుండు కథ ఏమో'నంటారు దోరవేటి. నిష్కర్షగా చెప్పడం కొన్నిసార్లు వ్యక్తులను బాధిస్తుంది. ఎదుటివారిని బాధపెట్టకుండా సున్నితంగా చెప్పే నైపుణ్యం దోరవేటిది. అందుకే ఇంత సున్నితంగా 'ఏమో!' అన్నారు. ప్రకృతిలో ఉండే రాయీ రప్పా దేన్నీ వదలకుండా ఈ కావ్య నిర్మాణం చేశారు దోరవేటి. వివిధ వృక్షాలు, తీగలు, ఆకుల ఔషధ గుణాలు, ఉపయోగాలను కూడా చతుష్పాద సూక్ష్మ రూపకవితల్లో అందంగా చెప్పారు. తిప్పతీగ ఆయుర్వేదంలో అత్యంత ఉపయోగకారిగా పేర్కొంటారు. అలాంటి తిప్పతీగను కూడా వదలకుండా కవిత్వ వస్తువు చేసుకున్నారు దోరవేటి.

**"అడవిన తానై సాగె/ ఆకులు దట్టము మూగె/ సర్వ రోగ నివారిణి/ అల్లదిగొ తిప్ప తీగ!"**

తిప్పతీగను కవి సర్వరోగ నివారిణిగా చెప్పడం ఇక్కడ చూడవచ్చు. రావి చెట్టు మర్రి జాతికి చెందిన వృక్షం. ఈ చెట్టునే అశ్వత్థ వృక్షంగా కూడా పేర్కొంటారు. "మూల బ్రహ్మ, విష్ణుమూర్తి మధ్య చివర/ హరుడు నుండు గొప్ప తరువు రావి/విఘ్ననాయకునకు వినయంపు పత్రమై/ పూజ సేయ వచ్చె భూజమిద్ది" అని ఈ వృక్షాన్ని ప్రస్తుతించడం పూర్వ గ్రంథాల్లో చూడవచ్చు. ఈ చెట్టు ఆకులు ఆయుర్వేదంలో అత్యంత ఉపయోగకరం. అందుకే ఈ అశ్వత్థ పత్రాన్ని కూడా తన కవితలో వస్తువుగా చేసుకున్నారు దోరవేటి.

**"విష్ణువు శయన పాత్రము/ తలపగ నతి పవిత్రము/ హనుమంతుని ముంగిలిలో/ వెలుగశ్వత్థ పత్రము!"**

ఈ పత్రాన్ని హనుమంతుని ముంగిలిలో వెలుగుగా పేర్కొనడం చూడవచ్చు.




మోదుగ చెట్టు కూడా బహుళ ప్రయోజనకారి. దీని చెక్క రసం లేదా కషాయం కారం,చేదు, వగరు రుచులతో ఉంటుంది. క్రిములను, ప్లీహరోగాలను, మూల రోగాలను, వాత శ్లేష్మాలను, యోని వ్యాధులను తొలగిస్తుంది. ఈ చెట్టు ఆకు కూడా చాలా ఉపయోగకరం.

**"చుడితే తాతకు దమ్మువు/ కుడితే విస్తరి కమ్మువు/ పొగాకుతో జతచేస్తే/ కొందరికి భోజనమ్మువు!"**

పాతతరం మోదుగ ఆకు చుట్టను ఉపయోగించడం చూసి ఉంటాం. అలాగే విస్తరాకుగానూ మోదుగ ఆకును వినియోగించడం మనకు తెలిసిందే. మోదుగ ఆకుతో తయారు చేసిన విస్తర్లు ఉపయోగించడం ఎప్పటినుండో వాడుకలో ఉంది. ఈ విస్తరిలో భోజనం చేస్తే వాత రోగాలు,కఫ రోగాలు హరించిపోతాయి. కడుపులో గడ్డలు, రక్తంలో వేడి పైత్యం పోతాయని నిపుణులు చెప్తారు. దీనివల్ల జఠరాగ్ని పెరిగి సుఖవిరేచనం అవుతుందంటారు .
భారతీయులకు అత్యంత పూజనీయమైంది తులసి మొక్క. ఈ మొక్కను దాదాపు ప్రతి ఇంట్లోనూ చూడవచ్చు. ఈ తులసిపై కూడా మణిపూస రాశారు దోరవేటి.

**"గృహమందిరమున వెలసి/ బాధల అంతము నరసి/ పూజల నందెడి మాతా వందనమమ్మా తులసి!"**

జమ్మి చెట్టూ అలాంటిదే. విజయదశమికి తప్పనిసరిగా వందనం అందుకునే వృక్షమది. ఈ వృక్షంపై కూడా చక్కటి మణిపూసను అందించారు దోరవేటి.

**"ఏడాదికి ఒకసారి/ పూజింతురు నిను చేరి/ తెలంగాణ జాతి గుర్తు/ జమ్మిచెట్టు సరేసరి!"**

ఈ కావ్యం 'ప్రకృతి పరిమళం' ప్రకృతి సౌందర్యానికి చిత్రిక పడుతుంది. ప్రకృతి చేసే మేలుకు అత్యంత సుందరంగా వివరిస్తుంది. ప్రకృతిలోని అణువణువుకూ కవిత్వరూపం ఇచ్చిన కావ్యం 'ప్రకృతి పరిమళం'.
ప్రకృతిలోని పరిమళాలను జనరంజక భాషలో ఈ కావ్యం ద్వారా అందించారు దోరవేటి. కలంపేరులో 'దోర' ఉన్నా దోరవేటి పూర్తిగా పక్వం చెందిన సాహిత్యఫలం. ఎంత ఆస్వాదిస్తే అంత సుమధుర సాహిత్యం దొరికే ఫలం. ఆయన తెలుగు సాహిత్యానికి ఒక మణిపూస. ఇప్పుడు మణిపూసలందించిన మణిపూస.

(గ్రంథం: ప్రకృతి పరిమళం- మణిపూసల కావ్యం, కవి: దోరవేటి, ప్రచురణ: అనంత సాహిత్య వేదిక, వికారాబాద్., వెల: రూ.80
ప్రతులకు: కవి, ఫోన్ నెంబర్ 8978871961

## రంగ రంగ వైభోగంగా



ఔరా అంబానీ ఇంట పెళ్ళి
రంగ రంగ వైభోగం అంటే ఇదేనేమో
ఏకంగా ఐదువేల కోట్లు ఖర్చంట
ప్రపంచ కుబేరులంతా అతిథులే
ప్రధాని నుండి ముఖ్యమంత్రులు
అమితాబ్ నుండి రజనీకాంత్ వరకు
ఇక మిరుమిట్లు కొలిపే తారల సందడి
తాళిబొట్టు కొనాలంటే ఆలుమగల
నెల సంపాదన చాలదు
అందుకే పసుపు కొమ్ముతో
సరిపుచ్చుకొనే పేదరికం మన
భారతావనిది
అయితే అంబానీ ఇంట
బంగారు రేకుపై ఆహ్వాన పత్రిక
అందుకే తారతమ్యం వ్యవస్థ మనది
లౌకికం అంటే అంబానీ దే
గెలిచినోళ్ళకు ఒకే పిలుపు
ఓడినోళ్ళకు ఒకే పిలుపు
ఇది ప్రజాస్వామ్యం అనితెలుసు
బండ్లు ఓడలైనెట్లే
ఓడలు బండ్లు కాక తప్పదు
అన్న సూత్రాన్ని గ్రహించినోడు
అంబానీ
పదవులేమి ఆశించని మేధావి
పదవే తన జేబులో ఉంటే
పదవులెందుకన్న
సూక్ష్మం తెలిసిన సూక్ష్మ ద్రూపి
ధనసంపద ఎంత చేరినా
వినయసంపద వీడని వినమ్రుడు
ఈ ధనేశ్వరుడు
అంబానీ లేని వ్యాపారం లేదు
వస్త్ర పరిశ్రమ పెట్రోలియం టెలికాం
కేబుల్ నెట్ జియో నెట్ ఇలా
అనతికాలంలో
వర్షాకాలం అడవంతా విరబూసిన
మొక్కల్లా
విస్తరించింది వీరి వ్యాపారం
బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ రంగంలో
మనకు ఎంతో సేవలందించిన పబ్లిక్
రంగ సంస్థ
సెల్ ఫోన్ టెక్నాలజీ రాగానే
దాన్ని నిర్వీర్యం చేశారు
అంబానీ లాంటి కుబేరులకు
కట్టబెట్టారు
ఓ.యన్.జి.సి. మరో పబ్లిక్ రంగ
సంస్థ
మనదేశంలో పెట్రోల్ నిల్వలను
గుర్తించిన మేటి సంస్థ
దానిని నిర్వీర్యం చేశారు
అంబానీలాంటి దిగ్గజాలను అక్కున
చేర్చుకున్నారు
వారెమో కుబేరులౌతున్నారు
ప్రభుత్వాలేమో పేదలను అధోగతులకు
పట్టిస్తూ
సారా సొమ్ముతో సాగే పరిస్థితి
ఈ బడా బాబుల కనుసన్నల్లో పాలన
సాగిస్తున్నారు
చివరకు ఉప్పు పప్పు అమ్ముకొని
జీవించే
సగటుమనిషి పొట్టలు కొడుతున్నారు
ఈ బాడా బాబుల బడా మార్టుల
పేర్లతో
ఈ మాయాజాలంలో పేదలు
ఎదిగేదెప్పుడు
ఇక మన మీడియా
అంబానీ ఇంటి పెళ్ళి ముచ్చట్లతో
పి.ఆర్.పి.రేటింగ్ పెంచుకునేందుకు
పోటీ
ఇందులో మాత్రం అన్నిమీడియాలు
ఏకమవ్వడం అంబానీ లీల
అంబానీ తెలివైనవాడు
ఈ పెళ్ళి ఖర్చు రా బట్టుకోవడానికి
ఎత్తువేశాడు
జియో చార్జెస్ పెంచారు
అందుకే సెల్లుఫోన్ వాడే ప్రతి పేద
వాడు
ఈ పెళ్లికి చందాదారే కదా!
భూమాత గర్భాన్ని కుళ్ళబొడిచి
ఇంటింటికి గ్యాస్ బండలందించి
దోచుకొనే సొమ్ముకు ఇది ఓ లెక్కా
భగ భగ మండే పెట్రోల్ ధరలు
ఓ రూపాయి పెంచితే చాలదా
సమాన పంపకం లేని సంపద
నదులన్ని సముద్రాన్ని చేరినట్లు
సంపదంతా అంబానీ బ్యాంక్
బాలెన్స్ లో
చేర్చే మన ఆర్థిక వ్యవస్థ ఉంటే
రంగ రంగ వైభోగమే అంతా

**డా వి.డి.రాజగోపాల్**
**9505690690,**

## భయానికే భయం!

భయం .. భయం..
పుట్టింది మొదలు పెరిగే
ప్రతి దశలోనూ భయం ..
ఆడుకునే రోజుల్లో దెబ్బలు
తగులుతాయేమోనన్న భయం!
చదివేటప్పుడు మార్కులు తక్కువ
వస్తాయేమోనన్న భయం!
ఉద్యోగం రాదేమోనన్న భయం!
యవ్వనంలో సరైన భార్య/భర్త
దొరకరేమోనన్న భయం!
పిల్లలు పుట్టరేమోనన్న భయం!
ఆడపిల్ల పడుతుందేమో నన్న భయం!
మగ పిల్లాడు పుట్టడేమో నన్న భయం!
సొంత ఇల్లు
కట్టుకోలేనేమోనన్న భయం!
పిల్లలకు సరిగా చదువు
రాదేమో నన్న భయం!
పిల్లలుజి
సరిగా సెటిల్ కారేమోనన్న భయం!
పిల్లలకుజి
మంచి పెళ్ళి సంబంధాలు
రావేమోనన్న భయం!
మధ్య వయసులో..
బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు
వస్తాయేమోనన్న భయం!
వృద్ధాప్యంలో ..
పిల్లలు తమను వదిలి
వెళ్ళిపోతారేమోనన్న భయం!
చనిపోతే దహన సంస్కారాలు సరిగ్గా
చేయరేమోనన్న భయం!
పుట్టింది మొదలు
చనిపోయే వరకు
అనునిత్యం భయం.. భయం..!!
మన పక్కనే ఉంటూ మనల్ని
అంటిపెట్టుకొని ఉంటూ
మనల్నిజి
భయపెట్టే భయానికే భయం కలిగించే
ధైర్యం
నీ సొంతం కావాలి!
అందుకు ధైర్యంగా ఉండడం
అరవర్చుకో..!
అది చెప్పినంత సులువు ఏమి కాదు
కానీ అసాధ్యం మాత్రం కాదు!

**- ఏడుకొండలు కళ్ళేపల్లి**
**9490832338**

## వాళ్లంతే!



విజయుడి వైతే
వినపడకుండా చప్పట్లు కొడతారు
పరాజితుడివైతేజి
పర్వతమెక్కి గొంతెత్తి ప్రకటిస్తారు
నీ మేలు మరుక్షణమే మరుస్తారు
నీ తప్పు కలకాలం తలుస్తారు
మంచితనాన్ని ఇంచీల్లో కొలుస్తారు
సంకుచిత తత్వాన్ని రెట్టించి చూస్తారు
అయితేనేం?
అది వారి సహజ గుణం
చలిస్తే చేరుకోలేవు
గమ్యం
సహిస్తూ సాగిపోవాలి నీ గమనం
నీ యాత్ర కు నీవే భాద్యుడవై
నీకు నీవే ప్రియ మిత్రుడవై
పూర్తిచేయాలి జీవన కావ్యం.

**-డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**విజయనగరం,ఫోన్: 9440836931.**

## 'పన్ను మినహాయింపు పరిమితిని రూ.5లక్షలకు పెంచాల్సిందే'

వ్యక్తిగత ఆదాయ పన్ను భారాన్ని తగ్గించాలని 'ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్' కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. రానున్న కేంద్ర బడ్జెట్లో పన్ను మినహాయింపు పరిమితిని రూ.5 లక్షల వరకు పెంచాలని సంఘం అధ్యక్షుడు నారాయణ్ జైన్ విన్నవించారు. దేశంలో పన్ను విధానాన్ని సరళీకృతం చేయాల్సిన అవసరముందని ఆయన నొక్కి చెప్పారు.ముఖ్యంగా రూ.5 లక్షల - రూ.10 లక్షల మధ్య ఆదాయంపై 10% రూ.10 లక్షల - రూ.20 లక్షల మధ్య ఆదాయంపై 20%బీ రూ.20 లక్షలకు పైబడిన ఆదాయంపై 25% పన్ను విధించాలని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. సర్చార్జి, సెస్సులు తొలగించాలని సూచిం చారు.విద్య, వైద్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్య మని, కానీ విద్యా సెస్సు ఎలా సద్వినియోగం చేస్తున్నారో ప్రభుత్వం సరిగ్గా వివరించడం లేదని జైన్ పేర్కొన్నారు.

## పేటీఎం నుంచి సాఫ్ట్ బ్యాంక్ ఎగ్జిట్

న్యూఢిల్లీ: డిజిటల్ చెల్లింపుల సేవల కంపెనీ పేటీఎం నుంచి జపాన్ ఇన్వెస్ట్మెంట్ దిగ్గజం సాఫ్ట్బ్యాంక్ పూర్తిగా వైదొలిగింది. పేటీఎం బ్రాండ్ యాజమాన్య సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ ఈ మార్చి నాటికి మిగిలిన 1.4 శాతం వాటాలను సైతం వదిలించుకుంది. అయితే, పేటీఎంలో పెట్టుబడులపై సాఫ్ట్బ్యాంకు 15 కోట్ల డాలర్ల వరకు నష్టం వాటిల్లిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సాఫ్ట్బ్యాంక్ 2017లో విడతలవారీగా పేటీఎంలో 150 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఈ లెక్కన తన పెట్టుబడిపై 10 శాతం వరకు నష్టపోయిందన్నమాట.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పరివర్తన్ స్కిల్

### డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్లో 3.25 లక్షల మంది యువతకు శిక్షణ



ముంబై: ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా, హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన్ తన వివిధ నైపుణ్య కార్యక్రమాల ద్వారా భారతదేశం అంతటా 325,000 మంది యువతను నిమగ్నం చేసిన ఒక ముఖ్యమైన మైలురాయిని జరుపుకోవడం గర్వంగా ఉంది. నైపుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధి పెంపుదల అనేది బ్యాంక్ యొక్క పరివర్తన్ ప్రోగ్రామ్లో కీలకమైన అంశం, ఇది అన్ని సిఎస్ఆర్కార్యక్రమాలకు దాని గొడుగు బ్రాండ్ ఐటి/ఐటీస్, రిటైల్, హెల్త్కేర్, మాన్యుఫ్యాక్చరింగ్ మరియు వ్యవసాయంతో సహా పలు రంగాలను కవర్ చేస్తూ, వివిధ రాష్ట్రాలలో స్కిల్ డెవలప్మెంట్ రంగంలో 100కి పైగా ప్రాజెక్టపై బ్యాంక్ ప్రస్తుతం పని చేస్తోంది. 2014లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీచే జూలై 15న స్థాపించబడింది, ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం యువతకు ఉపాధి, మంచి పని మరియు వ్యవస్థాపకత కోసం నైపుణ్యాలను సమకూర్చడం, అలాగే ప్రపంచ సవాళ్లను పరిష్కరించడం మరియు స్థిరమైన అభివృద్ధిని సాధించడం వంటి వ్యూహాత్మక ప్రాముఖ్యతను జరుపుకుంటుంది. హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన్ యువత శిక్షణా కార్యక్రమాలు నేటి డైనమిక్ జాబ్ మార్కెట్లో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం మరియు సామర్థ్యాలతో యువతను సన్నద్ధం చేయడం ద్వారా ఈ అవసరాలను పరిష్కరిస్తాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ , సెక్టార్ స్కిల్ కౌన్సిల్ లేదా ఇతర అర్హత కలిగిన ప్రభుత్వేతర ఏజెన్సీల నుండి ధృవీకరణలతో వస్తాయిబీ మరియు కీలక పరిశ్రమలలో విజయవంతమైన కెరీర్లు మరియు వ్యవస్థాపక వెంచర్ల కోసం యువతను సిద్ధం చేయడానికి లక్ష్య శిక్షణను అందిస్తాయి.హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిఎస్ఆర్ హెడ్ శ్రీమతి నుస్రత్ పఠాన్ మాట్లాడుతూ, "హెచ్డిఎఫ్సి బ్యాంక్లో, మన దేశం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధికి సరైన నైపుణ్యాలతో మన యువతను శక్తివంతం చేయడం చాలా కీలకమని మేము విశ్వసిస్తున్నాము. మా పరివర్తన్ శిక్షణా కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. మార్కెట్ డిమాండ్తో ముడిపడి ఉన్న వృత్తి నైపుణ్యాలను అందించడంతోపాటు, గౌరవనీయమైన భాగస్వాములతో సహకరించడం ద్వారా మరియు అధిక వృద్ధి సామర్థ్యం ఉన్న రంగాలపై దృష్టి సారించడం ద్వారా, మేము నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి మరియు బలమైన మరియు సమ్మిళిత శ్రామిక శక్తిని సృష్టించడానికి కట్టుబడి ఉన్నాము. మేము చేరుకునే ప్రతి యువకుడికి భారతదేశం యొక్క డైనమిక్ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే అవకాశం ఉండేలా చూడడమే మా లక్ష్యం అని అన్నారు.

## మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పై

# టాటా ట్రస్ట్స్ 'గాంత్ పే ధ్యాన్'




ముంబై : భారతదేశంలో పెరిగిపోతున్న రొమ్ము క్యాన్సర్ భారం ఆందోళన కలిగించే ప్రజారో గ్య సమస్యగా మారుతోంది. ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళ ఈ వ్యాధితో బాధపడుతున్నట్లుగా గుర్తించబడు తున్నారు. ముందస్తుగా గుర్తించడం అనేది ఒక శక్తివంతమైన ఆయుధం లాంటిది. పెరుగుతున్న కేసులకు వ్యతి రేకంగా పోరాటం చేయగలుగుతుంది మరియు సకాలంలో క్యాన్సర్ సంరక్షణకు మద్దతునిస్తుంది. రొమ్ము క్యాన్సర్పై అవగాహన పెంపొందించడం వల్ల దీనిపై అవగాహనను భయం నుండి జ్ఞానంగా మార్చవచ్చు, మహిళలు తమ ఆరోగ్యాన్ని చురుగ్గా చూసుకునేలా శక్తివంతం చేయవచ్చు.టాటా మెమోరియల్ హాస్పిటల్లోని సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శలాకా జోషి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "భార త దేశంలో ప్రతీ 30 మంది మహిళల్లో ఒకరిని రొమ్ము క్యాన్సర్ ప్రభావితం చేస్తుంది. గత 25 సంవత్సరాలుగా ఈ కే సుల సంఖ్యలు పెరుగుతున్నాయి. అధిక నివారణ రేటును సాధించడానికి ముందస్తుగా గుర్తించడం చాలా కీ లకం. ముందుగా రోగనిర్ధారణ చేస్తే ఐదేళ్లలో 90% కంటే ఎక్కువ విజయం సాధించవచ్చు. దురదృష్టవశాత్తూ, మన దేశం లో 60% మంది మహిళలు ముందస్తు సంకేతాలు, లక్షణాలపై అవగాహన లేకపోవడం, స్క్రీనింగ్ అందుబాటులో లేకపోవడం, వ్యక్తిగత ఆరోగ్యంపై అజ్ఞానం, చికిత్స పట్ల భయం కారణంగా బాగా ముదిరిపోయిన దశలో ఈ వ్యాధితో ఉన్నట్లుగా నిర్ధారించబడుతున్నారు. ప్రారంభ దశలో గుర్తించడం తక్కువ ఇంటెన్సివ్ చికిత్సకు, మెరుగైన జీవన నాణ్యతకు దారి తీస్తుంది. నా క్లినికల్ అనుభవంలో, చాలా మంది మహిళలు తమ రొమ్ములలో గడ్డలను విస్మరిం చారు. ఎందుకంటే అవి నొప్పిని కలిగించవు, కానీ నొప్పిలేని గడ్డలు ప్రమాదం కలిగించకుండా ఉండవని అర్థం చేసు కోవడం చాలా అవసరం. యువతుల్లో కూడా రొమ్ము క్యాన్సర్ వృద్ధి చెందవచ్చు. వారు కూడా జాగ్రత్తగా ఉండాలి. ఈ అజ్ఞానాన్ని తొలగించడం మరియు మహిళలను "రొమ్ము గురించి తెలుసుకునేలా" ప్రో త్సహించడం, త్వరగా వైద్య సహాయం పొందేలా చేయడం మా లక్ష్యం. ఈ పరిజ్ఞానంతో మహిళలకు సాధి కారత కల్పించడం వల్ల వ్యాధి భారాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది"""" అని అన్నారు.ఈ లక్ష్యంతో టాటా ట్రస్ట్స్ 'గాంత్ పే ధ్యాన్' ('ఫోకస్ ఆన్ ది లంప్') అనే ఒక ప్రత్యేక ప్రచారాన్ని ఆవిష్కరించింది. మ హిళలు వంట చేయడంలో మరియు వారి ఆహారంలో ముద్దలు ఏర్పడకుండా తీసుకునే జాగ్రత్తల నుండి ఇది ప్రేర ణ పొందింది. 'గాంత్' (గడ్డ) యొక్క ఏదైనా సంకేతం కోసం క్రమం తప్పకుండా వారి రొమ్ములను స్వీయ-పరీక్ష చేసుకునేం దుకు అదే శ్రద్ధ వహించేలా చేస్తుంది.స్థానిక సమూహాలతో తన క్షేత్రస్థాయి కార్యకలాపాలను పూర్తి చేస్తూ, ఈ ట్రస్ట్స్ ఎక్కువ మంది మహిళలను వారి ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడానికి మరియు స్వీయ-సంరక్షణను స్వీకరించడానికి ఒక సామాజిక అవగాహన చలన చిత్రాన్ని ఆవిష్కరించింది. పద్మశ్రీ గ్రహీత, ప్రముఖ చెఫ్ సంజీవ్ కపూర్ ఈ చిత్రంలో నటించారు. మహిళా వీక్షకులను చేరుకోవడం మరియు వారిని దీనితో మమేకం చేసే లక్ష్యంతో ఈ చిత్రం రూపొందించబడింది. వంట చేయడం మరియు రొమ్ము స్వీయ-పరీక్షలను అనుసంధానించే సరళమైన రూపకాన్ని సృజనాత్మకంగా అందిస్తూ రొమ్ము స్క్రీనింగ్ కోసం ముందుకు వచ్చేందుకు మహిళలను ప్రేరేపించాలని ఈ చిత్రం భావిస్తోంది. తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ప్రాణాలను రక్షించడంలో సహాయపడండి అని ఈ చిత్రం వారిని ప్రోత్సహిస్తుంది. తక్కువ అవగాహన, సామాజిక నిబంధనలు మరియు లింగ పక్షపాతం మొదలుకొని వైద్య సహాయం కోసం ఇతర కుటుంబ సభ్యులపై ఆధారపడటం వరకు - మహిళలకు ఆలస్యంగా వైద్య సంరక్షణకు దారితీసే విభిన్న కారకాలను ఇది చర్చిస్తుంది. "స్వీయ-రొమ్ము పరీక్ష ద్వారా ముందస్తుగా గుర్తించడం ప్రాముఖ్యతను మహిళలకు తెలియజేయడంలో ఈ అంశం పై అవగాహన కల్పించడం పోషించే కీలక పాత్రను టాటా ట్రస్ట్స్ లో మేం గుర్తించాం. ఈ క్లిష్టమైన ప్రవర్తన మార్పును స్వీకరించడానికి మరియు వారి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి మహిళలను ప్రోత్సహించడానికి గాంత్ పే ధ్యాన్ అనేది మేం చేపట్టిన కార్యక్రమం. దేశవ్యాప్తంగా మేం నిర్వహించే కమ్యూనిటీ కార్యక్రమాలలో మహిళలు ఈ సందేశానికి చూపిన ఆదరణ, ఈ సినిమా ద్వారా ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మమ్మల్ని మరింతగా ప్రోత్సహించింది. స్వీయ రొమ్ము పరీక్ష ఎంత సరళంగా మరియు సులభంగా ఉంటుందో, జీవితాన్ని ఎంత సమర్థ వంతంగా మారుస్తుందో అర్థం చేసుకోవడంలో ఈ చిత్రం వారికి సహాయపడింది" " అని టాటా ట్రస్ట్స్ బ్రాండ్ మరియు మార్కెటింగ్ కమ్యూనికేషన్స్ కు చెందిన శిల్పి ఘోశ్ పేర్కొన్నారు.

# 15న మాన్ సూన్ రేగట్ట 15వ ఎడిషన్ ప్రారంభం



15న మాన్ సూన్ రేగట్ట 15వ ఎడిషన్ ప్రారంభం హుస్సేన్ సాగర్ వద్ద తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మాన్ సూన్ రేగట్టా 2009 నుంచి 15 ఏళ్ల పాటు విరామం లేకుండా భారత్ లో సుదీర్ఘంగా నడుస్తున్న జూనియర్ నేషనల్ రేగట్టా. విజేతకు ప్రతిష్టాత్మక మాన్ సూన్ రేగట్ట ట్రోఫీ, ఈ జాతీయ ర్యాంకింగ్ ఛాంపియన్ షిప్ లో అత్యంత నిలకడైన నావికునికి ఎస్ హెచ్ బాబు మెమోరియల్ ట్రోఫీ ఇవ్వబడును. ఈ ఏడాది తమిళనాడు, మధ్యప్రదేశ్, మైసూర్, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రికార్డు స్థాయిలో 140 మంది నావికులకు రుతుపవనాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. నౌకాదళంలో దాదాపు 40 శాతం ఆతిథ్య రాష్ట్రమైన తెలంగాణ నుండి ఉన్నాయి.

సర్ఫరాజ్ అహ్మద్, ఐ.ఎ.ఎస్. ఈ బహుమతి ప్రదానంకి ముఖ్య అతిథిగా జూలై 20న సాయంత్రం 4 గంటలకు అధ్యక్షత వహిస్తారు. ఐఎల్ సీఏ4, 29ఈఆర్, ఇంటర్నేషనల్ 420 అనే మూడు కొత్త బోట్లను ఈ ఏడాది కొత్తగా చేర్చారు. గత కొన్నేళ్లుగా ప్రీతి కొంగర 2023 ఆసియా క్రీడలకు వెళ్లడంతో తెలంగాణ 470 తరగతిలో ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇంటర్నేషనల్ 420ని ట్రాన్సిషన్ క్లాస్ గా ప్రవేశపెట్టడం వల్ల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించాం. - తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సుహైమ్ షేక్. అండర్ -16లో స్థానిక తెలంగాణ అమ్మాయి దీక్షిత కొమరవెల్లి టాప్ సీడ్ గా నిలవగా, తమిళనాడుకు చెందిన శ్రేయా కృష్ణ రెండో స్థానంలో నిలిచింది. షిల్లాంగ్ లో నేషనల్స్ గెలిచిన బాలురకు గోవర్ధన్ పల్లారా నాయకత్వం వహించనున్నాడు.

అండర్-18 లేజర్ క్లాస్లో మధ్యప్రదేశ్, గోవా జట్ల మధ్య గట్టి పోటీ నెలకొనగా, అండర్-19 మిక్స్ క్లాస్లో తెలంగాణకు చెందిన టాప్ సీడ్ వైష్ణవి వీరవంశం, సిబ్బంది శ్రవణ్ కత్రావత్ ఆధిపత్యం చెలాయిస్తున్నారు.అండర్-18 బాలికల విభాగంలో భోపాల్ కు చెందిన సౌమ్య సింగ్, ఒరిస్సాకు చెందిన అలియా సబీన్, బాలుర విభాగంలో గోవాకు చెందిన యువరాజ్ యాదవ్, భోపాల్ కు చెందిన శశాంక్ బాథమ్ టాప్ సీడ్ లుగా నిలిచారు. థాయ్ లాండ్, ఆస్ట్రేలియా, హాంకాంగ్, భారత్ లకు చెందిన అంతర్జాతీయ న్యాయమూర్తులతో కూడిన అంతర్జాతీయ జ్యూరీ థాయ్ లాండ్ కు చెందిన శ్రీ రుట్ సుబ్బిరామ్ అధ్యక్షతన జరిగే ఈ 29%వతీ% స్కిఫ్స్ లో మధ్యప్రదేశ్, గోవాల మధ్య ఐఎన్ఎస్ మండోవికి చెందిన నావికులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.రేస్ మేనేజ్ మెంట్ కు శ్రీ శ్రీకాంత్ చతుర్వేది మరియు ఇంటర్నేషనల్ రెజ్ ఆఫీసర్ నేతృత్వం వహిస్తారు.

# గాల్‌బ్లాడర్ సర్జరీ అవసరమనే సంకేతాలు



పిత్తాశయం కాలేయం కింద ఉన్న ఒక చిన్న అవయవం మరియు జీర్ణక్రియకు అవసరం ఎందుకంటే ఇది కాలేయం ఉత్పత్తి చేసే పిత్తాన్ని నిల్వ చేస్తుంది. ఈ పిత్తం కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఇది ఎంతో ముఖ్యం అయినప్పటికీ, సమస్యలు తలెత్తే వరకు మనలో చాలామంది మన పిత్తాశయం గురించి పెద్దగా ఆలోచించరు. మీ నిరంతర నొప్పి లేదా జీర్ణ సమస్యలు మీ పిత్తాశయానికి సంబంధించినవి అయి ఉండొచ్చు. ఇప్పుడు కోలిసైస్టిటిస్ మరియు పిత్తాశయ రాళ్లపై దృష్టి పెట్టి పిత్తాశయ శస్త్రచికిత్స అవసరమని చెప్పే లక్షణాలను చూద్దాం.

**పిత్తాశయ రాళ్ల లక్షణాలు:** 1. పొత్తికడుపు నొప్పి: అత్యంత ముఖ్యమైన సంకేతం ఉదరం యొక్క కుడి ఎగువ భాగంలో నొప్పి పుట్టడం తీవ్రమైన మరియు భరించలేని కడుపు నొప్పి. ఈ అసౌకర్యాన్ని బిలియరీ కోలిక్ అని పిలుస్తారు మరియు వెనుక లేదా కుడి భుజం బ్లేడ్ వరకు కూడా వ్యాపించవచ్చు. ఇలా సాధారణంగా రాత్రి భోజనం లేదా ఏదైనా ఇతర ఏదైనా ఎక్కువ భోజనం తిన్న తర్వాత అనుభూతి చెందుతారు మరియు ఇది కొన్ని నిమిషాలు లేదా గంటల పాటు కూడా ఉంటుంది.

2. వికారం మరియు వాంతులు: రోగులు చాలా ఎక్కువగా జీర్ణ సంబంధ అసౌకర్యాన్ని భరించవచ్చు, ఇది తరచుగా వికారం మరియు వాంతికి దారితీస్తుంది.

3. అజీర్ణం మరియు ఉబ్బరం: దీర్ఘకాలిక అజీర్ణం, ఉబ్బరం మరియు గ్యాస్ సర్వసాధారణం మరియు పిత్త ప్రవాహాన్ని అడ్డుకోవడం వల్ల కొవ్వుల జీర్ణక్రియ మందగించడం వల్ల ఈ లక్షణాలు కనిపిస్తాయి.

4. కామెర్లు: పిత్తాశయం పిత్త వాహికలకు చేరినట్లయితే, అది పిత్తాన్ని చిన్న ప్రేగులకు పోకుండా నిరోధించవచ్చు ఇంకా వాహికలకు బదులుగా కాలేయానికి తిరిగి ప్రవహిస్తుంది, తరువాత రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుంది, ఇది పచ్చ కామెర్ల వ్యాధికి దారితీస్తుంది.

5. జ్వరం మరియు చలి: కడుపు నొప్పితో పాటు జ్వరం మరియు చలి లక్షణాలు ఉండవచ్చు అలాగే కోలాంగైటిస్ అని పిలువబడే మరింత తీవ్రమైన ఇన్ఫెక్షన్ను సూచిస్తుంది, దీనికి తక్షణ వైద్యం అవసరం శ్రద్ధ వహించండి.

పిత్తాశయ శస్త్రచికిత్సను ఎప్పుడు తీవ్రంగా పరిగణించాలి

కోలిసైస్టిటిస్ చికిత్సకు అత్యంత ప్రభావవంతమైన మార్గం గాల్ బ్లాడర్ను తొలగించడం, అయితే పిత్తాశయ రాళ్లు ఏర్పడటమే కాకుండా ఇతర ఇన్ఫెక్షన్ వల్ల మీకు కోలిసైస్టిటిస్ వచినప్పుడు, శస్త్రచికిత్స అవసరం లేకపోవచ్చు. తీవ్రమైన కోలిసైస్టిటిస్ లక్షణాలు లేకుండా పిత్తాశయంలో దీర్ఘకాలిక మంట కోలెసిస్టిటిస్ కూడా పిత్తాశయంపై హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇది గాయపైర్చెలా ఇంకా పిత్తాశయ పనిచేయకపోవడానికి దారితీస్తుంది. 1 సెం.మీ కంటే ఎక్కువ వ్యాసం కలిగిన పెద్ద పాలిప్స్ మరియు పిత్తాశయం గోడలో ముఖ్యమైన కాల్సిఫికేషన్ అయిన పోర్సలీన్ పిత్తాశయం ఉండటం వలన, పిత్తాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున ఇవి కోలిసిస్టెక్టమీకి సూచనలు. మీ లక్షణాల కారణాన్ని గుర్తించడానికి శారీరక పరీక్షలు, శారీరక పరీక్షలు, రక్త పరీక్షలు మరియు అల్ట్రాసౌండ్ లేదా సిటి స్కాన్ వంటి ఇమేజింగ్ అధ్యయనాలు జరిపి మీ లక్షణాలకు గల కారణాన్ని గుర్తించవచ్చు. నిర్ధారణ ఆధారంగా, పిత్తాశయ శస్త్రచికిత్సను (కోలిసిస్టెక్టమీ) డాక్టర్ సిఫార్సు చేయవచ్చు. అందువల్ల, పిత్తాశయాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగించడం అవసరమా అని అంచనా వేయడానికి పిత్తాశయ రాళ్లు మరియు కోలిసైస్టిటిస్ చిహ్నాలను గుర్తించడం అత్యవసరం.

పిత్తాశయ రాళ్లు మరియు కోలిసైస్టిటిస్ చిహ్నాలను గుర్తించడం అత్యవసరం. పైన పేర్కొన్న లక్షణాలలో ఏవైనా మీకు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. కోలిసిస్టెక్టమీ అనేది తక్కువ ప్రమాదం ఉన్న సాధారణ ఆపరేషన్ అయితే ప్రాణాలను కాపాడుతుంది మరియు ఒక వ్యక్తిలో జీవన నాణ్యతను బాగా పెంచుతుంది. పిత్తాశయాన్ని ప్రభావితం చేసే పరిస్థితుల నిర్వహణలో నివారణ మరియు ముందస్తు రోగ నిర్ధారణ ముఖ్యమైనవి.

# చీపెస్ట్ ఎలక్ట్రిక్ కార్లు.. ధర తక్కువ.. రేంజ్ చాలా ఎక్కువ!



ప్రస్తుత కాలంలో దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు రోజూ పెరుగుతున్నాయి. దీంతో చాలా మంది ఎలక్ట్రిక్ కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీని కారణంగా ఎలక్ట్రిక్ కార్ల విక్రయాలు భారీగా పెరిగాయి. అదే సమయంలో తక్కువ ధర, పెరుగుతున్న ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కారణంగా ఎక్కువ మంది కొత్త కారు కొనుగోలుదారులు ఎలక్ట్రిక్ ని ఎంచుకుంటున్నారు. దేశంలో అందుబాటులో ఉన్న అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ కార్ల గురించి తెలుసుకుందాం.

**ఎంజి కామెట్ ఈవీ:** చౌకైన ఎలక్ట్రిక్ కార్లలో ఎంజీ కూడా ఒకటి. ఇది మూడు డోర్లతో వస్తుంది. ఈ మైక్రో-ఎలక్ట్రిక్ హ్యాచ్బ్యాక్ కారు 17.3 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్ని కలిగి ఉంది. ఇది సింగిల్ ఛార్జింగ్పై 230 కిమీల రేంజ్ అందిస్తుంది. ఇందులో అమర్చిన బ్యాటరీ ప్యాక్ గరిష్టంగా 42 పిఎస్%ూ% పవర్, 110 ఎన్ఎం గరిష్ట టార్క్ను రిలీజ్ చేస్తుంది. ఇందులో ఎంజి కామెట్ ఈవీ వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ప్లేతో కూడిన 10.25-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే, కనెక్ట్ చేయబడిన కార్ టెక్నాలజీ, 12%ఎ% పవర్ అవుట్లెట్, యెఎస్బి ఛార్జింగ్ పోర్ట్, కీలెస్ ఎంట్రీ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 6.99 లక్షలు.

**టాటా టైగో ఈవీ** :టాటా మోటార్స్ నుంచి ఇది చౌకైన ఎలక్ట్రిక్ కార్లలో ఒకటి. ఈ ఈవీ కారు టాటా మోటార్స్ నుండి ఎంట్రీ-లెవల్ ఆల్-ఎలక్ట్రిక్ ఆఫర్. ఎంజి కామెట్ ఈవీ విడుదలకు ముందు, ఇది భారతదేశంలో అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ కారు. ఇది 19.2 కిలోవాట్స్, 24 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్లతో వస్తుంది. 19.2 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్ 61 పిఎస్ పవర్, 110 ఎన్ఎం టార్క్ రిలీజ్ చేస్తుంది. 24 బ్యాటరీ ప్యాక్ 75 పిఎస్ పవర్, 114 %చీఎ% టార్క్ను రిలీజ్ చేస్తుంది. 19.2 కిలోవాట్స్, 24 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్లు వరుసగా 250 కిమీ, 315 కిమీ రేంజ్ కలిగి ఉంటాయి. ఇది డిసి ఫాస్ట్ ఛార్జర్తో వస్తుంది. 7-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, 8-స్పీకర్ హర్మాన్ సౌండ్ సిస్టమ్, యాపిల్ కార్ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ వంటి ఫీచర్లు ఉన్నాయి. టాటా టియాగో ఈవీ ఎక్స్-షోరూమ్ ధర రూ. 7.99 లక్షల నుండి రూ. 11.89 లక్షల వరకు ఉంది.

**టాటాద పంచ్ ఈవీ:** టాటా మోటార్స్ నుండి ఈ ఈవీ చౌకైన ఎలక్ట్రిక్ కారులో తన స్థానాన్ని సంపాదించుకుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో టాటా మోటార్స్ పంచ్ మైక్రో ఎస్యువి ఆల్-ఎలక్ట్రిక్ వెర్షన్ను విడుదల చేసింది. కంపెనీ పూర్తిగా కొత్త ఏక్టీ.ఈవీ ప్లాట్ఫారమ్ను అభివృద్ధి చేసింది. ఇది 25 కిలోవాట్స్ , 35 కిలోవాట్స్ రెండు బ్యాటరీ ప్యాక్లను కలిగి ఉంది. ఇవి వరుసగా 315 కీ.బీ , 421 కి.మీ రేంజ్ అందిస్తాయి. టాటా పంచ్ ఈవీ 10.25-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ప్లేతో కూడిన 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్ప్లేను కలిగి ఉంది. దీనితో పాటు ఇది 6-స్పీకర్ సౌండ్ సిస్టమ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, సింగిల్-పేన్ సన్రూఫ్ కూడా కలిగి ఉంది. ఇందులో ఆరు ఎయిర్బ్యాగ్లు, బ్లైండ్ స్పాట్ వ్యూ మానిటర్తో కూడిన 360 డిగ్రీ కెమెరా, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ఆటో హోల్డ్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ ఉన్నాయి. టాటా పంచ్ ఈవీ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.99 లక్షల నుండి రూ. 15.49 లక్షల వరకు ఉంటుంది.

**సిట్రోయిన్ాఈ సి 3 ఈవీ** : భారతదేశంలో చౌకైన ఎలక్ట్రిక్ కార్ల జాబితాలో తదుపరి స్థానంలో సిట్రోయిన్ ఈ సి 3 ఈవీ ఉంది. ఇది ఫుల్ సైజ్ ఎలక్ట్రిక్ వాహనం. దీని డిజైన్ సి3 హ్యాచ్బ్యాక్ను పోలి ఉంటుంది. అయితే దీనిని ఐస్-ఆధారిత మోడల్ నుండి వేరు చేయడానికి 'ఈ' బ్యాడ్జింగ్ ఇచ్చారు. ఇది 29.2 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్తో వస్తుంది. ఇది 57 పిఎస్ పవర్ని, 143 ఎన్ఎం టార్క్ను రిలీజ్ చేస్తుంది.ఈ కారు 320 కిమీల రేంజ్ను ఇస్తుందని కంపెనీ పేర్కొంది. ఇందులో ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్ప్లే ఉన్నాయి. ఇది కాకుండా 0.2-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, మాన్యువల్ ఏసీ , సెమీ-డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, కీలెస్ ఎంట్రీ, హైట్-అడ్జస్టబుల్ డ్రైవర్ సీట్, కనెక్ట్ చేయబడిన కార్ టెక్నాలజీ వంటి ఫీచర్లు అందించబడ్డాయి. సిట్రోయిన్ ఈ సి 3 ఈవీ ఎక్స్-షోరూమ్ ధర రూ. 12.76 లక్షల నుండి రూ. 13.56 లక్షల వరకు ఉంది.

**టాటా టిగోర్ ఈవీ:** టాటా టిగోర్ ఈవీ కూడా చౌకైన ఎలక్ట్రిక్ కార్లలో ఉంది. ఇది 26 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ని కలిగి ఉంది. ఇది 75 పిఎస్ పవర్, 170 ఎన్ఎంటార్క్ను రిలీజ్ చేస్తుంది. ఈ ఎలక్ట్రిక్ కారు 315 రేంజ్ ఇస్తోందని కంపెనీ పేర్కొంది. దీని ఫీచర్ల గురించి చెప్పాలంటే ఆపిల్ కార్ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన 7-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, 8-స్పీకర్ హర్మాన్ సౌండ్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్తో అమర్చబడి ఉంది. దీనితో పాటు డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్బ్యాగ్లు, రెయిన్ సెన్సింగ్ వైపర్లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, టైర్-ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, పార్కింగ్ సెన్సార్లు వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి.

# అందరికీ ఇన్సూరెన్స్

## బడ్జెట్ సమావేశాల్లో బీమా చట్టంలో మార్పులు?

## చట్టంలో మార్పులు చేసే యోచనలో కేంద్రం

### 2047 నాటికి అందికీ బీమా అందించటంలో భాగం




డీల్లీ: బీమా చట్టం-1938లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసే అవకాశం ఉంది. 2047 నాటికి అందరికీ బీమా అందించాలనే లక్ష్యంలో భాగంగానే సవరణలు తీసుకొచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు రాబోయే బడ్జెట్ సమావేశాల్లో సవరణ బిల్లు ప్రవేశపెట్టొచ్చని సమాచారం. ఈ బిల్లులో కాంపోజిట్ లైసెన్స్, డిఫరెన్షియల్ క్యాపిటల్, మధ్యవర్తులకు ఏకకాల రిజిస్ట్రేషన్, సాల్వెన్సీ నిబంధనల సడలింపు, క్యాప్టివ్ లైసెన్స్ జారీ, పెట్టుబడుల నిబంధనల్లో మార్పులు, ఇతర ఆర్థిక ఉత్పత్తులనూ పంపిణీ చేసేందుకు బీమా సంస్థలకు ) అనుమతి వంటి అంశాలు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బ్యాంకింగ్ రంగంలో యూనివర్సల్, స్మాల్ ఫైనాన్స్, పేమెంట్స్ బ్యాంకులు.. ఇలా వివిధ వర్గీకరణలు ఉన్న విషయం తెలిసిందే. ఇదే తరహాలో బీమా చట్టంలో మార్పుల వల్ల ఈ రంగంలో 'విభిన్న రకాల కంపెనీ'లు ప్రవేశిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా నిర్దిష్ట విభాగాలు లేదా ఉత్పత్తులపై దృష్టి సారించే బీమా సంస్థలు వచ్చే అవకాశం ఉంది. కాంపోజిట్ లైసెన్సుల వల్ల జీవిత బీమా సంస్థలు ఆరోగ్య లేదా సాధారణ బీమా పాలసీలను సైతం విక్రయించేందుకు అనుమతి లభిస్తుంది. బీమా చట్టం-1938లోని నిబంధనల ప్రకారం జీవిత బీమా సంస్థలు జీవిత బీమా పాలసీలను మాత్రమే అందించాలి. సాధారణ బీమా సంస్థలు ఆరోగ్యం, వాహన, అగ్ని, సముద్ర.. తదితర జీవిత బీమాయేతర ఉత్పత్తులను విక్రయించాలి. బీమా ప్రాధికార సంస్థ నిబంధనలు సైతం కాంపోజిట్ లైసెన్సింగ్ను అనుమతించడం లేదు. మరోవైపు మూలధన నిబంధనల్లో మార్పుల వల్ల మరిన్ని మైక్రో, అగ్రి ఇన్సూరెన్స్ రంగాలు సహా ప్రాంతీయంగా కొత్త సంస్థలు పుట్టుకొస్తాయని అంచనా. దీని వల్ల బీమా ఉత్పత్తులు మారుమూల ప్రాంతాల్లోకీ చొచ్చుకెళ్లే అవకాశం ఉంది. ఇలా వివిధ సవరణలతో ముసాయిదా బిల్లు ఇప్పటికే సిద్ధమైందని.. దానికి క్యాబినెట్ ఆమోదం లభించాల్సి ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వచ్చే సమావేశాల్లో ఇది కచ్చితంగా సభ ముందుకు వస్తుందని ఆర్థికశాఖ ధీమాగా ఉన్నట్లు తెలిపాయి.

ప్రతిపాదిత సవరణల వల్ల ప్రాథమికంగా పాలసీదారుల ప్రయోజనాలు, రాబడిని మెరుగుపరచటంతో పాటు ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పనకు అవకాశం ఉందని బీమారంగ నిపుణులు తెలిపారు. కొత్త సంస్థలు ప్రవేశించటం వల్ల పోటీ పెరిగి పాలసీలు అందుబాటు ధరల్లోకి వస్తాయని పేర్కొన్నారు. బీమా సంస్థలకు వ్యాపార నిర్వహణ సైతం సులభతరమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికశాఖ 2022 డిసెంబర్లోనే బీమా చట్టం, ఐఆర్డీఏ 1999 చట్టాల్లో సవరణలపై సూచనలు కోరింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 25 జీవిత, 32 సాధారణ బీమా సంస్థలు ఉన్నాయి. వీటిలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఈసీజీసీ లిమిటెడ్ కూడా భాగమే.

# 2030 నాటికి 7లక్షల కోట డాలర్ల డిజిటల్ చెల్లింపులు!




ఢిల్లీ: దేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నాయి. ఫలితంగా 2030 నాటికి రెండింతలై ఏటా ఏడు లక్షల కోట్ల డాలర్లుగా నమోదవుతాయని కెర్నీ అండ్ అమెజాన్ పే అధ్యయనం వెల్లడించింది. తొలుత ఆన్లైన్ కొనుగోళ్లలో డిజిటల్ పేమెంట్స్ ప్రారంభమయ్యాయని.. ఈ ధోరణి క్రమంగా మొత్తం చెల్లింపుల వ్యవస్థకూ విస్తరించిందని వివరించింది. సర్వేలో పాల్గొన్న వాళ్లలో 90 శాతం మంది ఆన్లైన్ కొనుగోళ్ల సమయంలో డిజిటల్ పేమెంట్స్ వైపే మొగ్గుచూపుతున్నట్లు వెల్లడించారు. ధనికుల్లో అత్యధిక మంది తమ లావాదేవీల్లో 80 శాతం డిజిటల్ మాధ్యమం ద్వారానే చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో మొత్తం ఆరు వేల మంది పాల్గొన్నారు. వీరిలో 1,000 మంది వ్యాపారవేత్తలు ఉన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 120 నగరాల్లో చెందిన వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ అభిప్రాయాల్ని వెల్లడించారు. నివేదికలోని ఇతర కీలకాంశాలు. అన్ని రకాల డిజిటల్ సాధనాలను ఉపయోగించుకోవడంలో మిలీనియల్స్, జనరేషన్ ఎక్కు చెందినవారు అధికంగా ఉన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో మహిళలు, పురుషుల్లో పెద్దగా వ్యత్యాసం లేకపోవడం విశేషం. 2022లో భారత ఈ-కామర్స్ విలువ 75 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2030 నాటికి ఇది 21 శాతం వృద్ధి నమోదు చేయనుంది. 2017-18 నుంచి 2023-24 మధ్య రిటైల్ డిజిటల్ చెల్లింపుల విలువ 300 బిలియన్ డాలర్ల నుంచి 3.6 ట్రిలియన్ డాలర్లకు పెరిగాయి. 2029-30 నాటికి అది 7 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది. 2017-18 నుంచి 2023-24 మధ్య ఐదేళ్లలో డిజిటల్ లావాదేవీలు 138 శాతం వృద్ధి నమోదు చేశాయి. యూపీఐ దీంట్లో కీలక పాత్ర పోషించింది. కార్డులు, డిజిటల్ వ్యాలెట్లు సైతం ఆదరణ పొందుతున్నాయి. ప్రస్తుతం డిజిటల్ లావాదేవీల విలువలో వీటి వాటా 10 శాతం. 2022లో ప్రపంచవ్యాప్తంగా నమోదైన మొత్తం డిజిటల్ లావాదేవీల్లో 46 శాతం వాటా భారత్దే కావడం విశేషం.చిన్న పట్టణాల్లోనూ డిజిటల్ చెల్లింపులకు ఆదరణ పెరిగింది. 65 శాతం మంది ఈ మాధ్యమాల ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. పట్టణాల్లో అది 75 శాతంగా ఉంది.కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డులు, 'ఇప్పుడు కొనండి-తర్వాత చెల్లించండి ' వేరబుల్ పేమెంట్స్, వాయిస్ అసిస్టెంట్ ఆధారిత చెల్లింపులకు సైతం ఆదరణ పుంజుకుంటోంది.భారత వ్యాపారుల్లో 69 శాతం మంది డిజిటల్ మాధ్యమాల ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. పళ్లు, పూలు, కూరగాయల అమ్మకందారులు, పాన్ షాపు, హోటళ్లు, కిరాణ దుకాణాల వంటి చిరు వ్యాపారులు సైతం డిజిటల్ పేమెంట్స్ను వాడుతున్నారు. ఆర్థిక మోసాలు, కనెక్టివిటీలో పరిమితులు, ఇంకా నమ్మకం కలగకపోవడం వంటి అంశాలు డిజిటల్ లావాదేవీలకు అవరోధాలుగా నిలుస్తున్నాయి.

## ప్రభుత్వ బ్యాంక్ షాకింగ్ ప్రకటన

# వడ్డీ రేట్లు పెంపు




చాలా బ్యాంకులు కొంత కాలంగా లెండింగ్ రేట్లను సవరిస్తున్న సంగతి తెలిసిందే. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచుతూ వస్తున్న క్రమంలో బ్యాంకులు ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచుతూ ఇదే సమయంలో రుణ రేట్లు పెంచుతూ వస్తున్నాయి. ఇప్పుడు ఇదే బాటలో ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు కూడా కస్టమర్లకు షాకిచ్చింది. ఎంసీఎల్ఆర్ రేట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన.. బ్యాంక్ ఆఫ్ బరోడా కీలక నిర్ణయం తీసుకుంది. ఇది కస్టమర్లకు షాకింగ్ ప్రకటన అని చెప్పొచ్చు. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. దీనినే రుణ ఆధారిత వడ్డీ రేట్లుగా పరిగణిస్తుంటారు. జులై 9న బ్యాంక్ ఈ మేరకు ఎక్స్ఛేంజీలకు సమాచారం అందించింది. ఇప్పుడు కొత్త ప్రకటన ప్రకారం.. ఈ బ్యాంకులో లోన్ వడ్డీ రేట్లు వేర్వేరు టెన్యూర్లపై చూస్తే కనీసం 8.15 శాతం నుంచి 8.90 శాతంగా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం.. ప్రతి బ్యాంక్ కూడా ప్రతి నెలలో ఎంసీఎల్ఆర్ రేట్లను సవరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఇలా ప్రకటన చేసింది.అంతకుముందు ఈ దిగ్గజ బ్యాంకులో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8.10 శాతంగా ఉండగా.. ఇప్పుడు 5 బేసిస్ పాయింట్ల మేర పెంచి దానిని 8.15 శాతానికి చేర్చింది. ఒక నెల ఎంసీఎల్ఆర్ రేటును 8.30 శాతం నుంచి ఇప్పుడు 8.35 శాతానికి పెంచుతున్నట్లు వెల్లడించింది. 3 నెలల ఎంసీఎల్ఆర్ మాత్రం స్థిరంగా 8.45 శాతం వద్ద ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతం నుంచి 8.70 శాతానికి చేరింది. ఇక ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 8.85 శాతం నుంచి 5 బేసిస్ పాయింట్లు పెరిగి 8.90 శాతానికి పెరిగింది.ఎంసీఎల్ఆర్ అనేది బ్యాంకులు రుణ గ్రహీతల నుంచి వసూలు చేసే కనీస వడ్డీ రేటు. ఇంతకంటే తక్కువ వడ్డీకి లోన్ ఇచ్చేందుకు వీల్లేదు. అన్ని బ్యాంకుల్లో ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశంతో రిజర్వ్ బ్యాంక్ ఈ విధానం తీసుకొచ్చింది. ఎక్కువగా ఏడాది టెన్యూర్ ఎంసీఎల్ఆర్.. కస్టమర్ల లోన్లకు ముడిపడి ఉంటుంది. ఇక ఈ ఎంసీఎల్ఆర్ రేటు పెరిగితే.. నెలవారీగా చెల్లించాల్సిన ఈఎంఐ పెరుగుతుందన్నమాట. దీంతో కస్టమర్ ఇకపై ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది.బ్యాంక్ ఆఫ్ బరోడా ఎఫ్డి రేట్లు..ఈ ప్రభుత్వ బ్యాంక్ డిపాజిట్ రేట్ల విషయానికి వస్తే సాధారణ ప్రజలకు వారం రోజుల నుంచి గరిష్టంగా పదేళ్ల ఫిక్స్డ్ డిపాజిట్లపై 4.25 శాతం నుంచి గరిష్టంగా 7.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు చూస్తే 4.75 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ అందిస్తుంది. అత్యధికంగా రెగ్యులర్ సిటిజెన్లకు 2 నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు ఇక్కడే 7.75 శాతం వడ్డీ ఇస్తోంది.

సూర్య
విజయవాడ
సోమవారం
15 జూలై 2024



# ఎమర్జెన్సీ పొరపాటని ఇందిరాగాంధీనే ఒప్పుకున్నారు

న్యూఢిల్లీ: దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన (1975) జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ సహా విపక్షాల నుంచి అభ్యంతరాలు కొనసాగుతున్నాయి. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో స్పందించారు. ఎమర్జెన్సీ విధించడం పొరపాటని అప్పటి ప్రధాని మంత్రి ఇందిరాగాంధీ కూడా అంగీకరించారని చెప్పారు. ఇదే సమయంలో ఎమర్జెన్సీ నుంచి పాఠాలు నేర్చుకోకుండా, 50 ఏళ్ల తర్వాత ఎమర్జెన్సీ నాటి తప్పొప్పుల గురించి చర్చించాల్సిన అవసరం ఏముందని బీజేపీని నిలదీశారు. ఇవాళ దేశంలో నివసిస్తున్న 75 శాతం ప్రజలు 1975 తర్వాత పుట్టినవారేనని గుర్తు చేశారు. 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీ తప్పొప్పుల గురించి ఈరోజు చర్చించాల్సిన అవసరం ఏముంది? గతం నుంచి పాఠాలు నేర్చుకుంటే సరిపోతుంది. గతాన్ని బీజేపీ మరచిపోవాలి" అని చిదంబరం సూచించారు. కాగా, ఎన్డీయే ప్రభుత్వం 'రాజ్యాంగ హత్యా దినం'గా జూన్ 25న పాటించాలంటూ ప్రకటించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా సీనియర్ నేతలు తప్పుబట్టారు. గత పదేళ్లుగా మీ ప్రభుత్వం (ఎన్డీయే) ప్రతిరోజూ 'రాజ్యాంగ హత్య'ను సెలబ్రేట్ చేసుకుంటోందని, దేశంలోని పేదలు, అణగారిన ప్రజల ఆత్మగౌరవాన్ని దోచుకుంటూనే ఉందని ఖర్గే విమర్శించారు. తృణమూల్ కాంగ్రెస్ సైతం కేంద్ర నిర్ణయంపై విరుచుకుపడింది. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని ఆ పార్టీ నేత కునాల్ ఘోష్ తప్పుబట్టారు. ఇందిరాగాంధీ విమర్శలకు గురై ఒకసారి అధికారం కోల్పోయారని, తిరిగి ప్రధానిగా అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. ఒక పేజీ చరిత్రను బీజేపీ ఎత్తి తరలడి వాడుకుంటూ తమ ప్రజావ్యతిరేక విధానాలు, వైఫల్యాలు, దేశ దుస్థితిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.



# చేతి వృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

● గౌడన్నలు పౌరుషం, పోరాటానికి మారుపేరు ● బహుజనుల పిల్లలు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములై శాసనాలు చేసే శాసన సభల్లోకి వెళ్లి చట్టాలు చేసే స్థాయి ఎదగాలి ● మెట్రో విస్తరణతో విశ్వనగరంగా మారనున్న హైదరాబాద్ ● ప్రపంచ పర్యాటక క్షేత్రంగా రంగారెడ్డి జిల్లా రూపాంతరం ● లష్కర్‌గూడ సభలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్ : కుల, చేతి వృత్తుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో నూతన నగరం నిర్మాణం కాబోతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామంలో ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శాసన సభాపతి గడ్డం ప్రసాద్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, దయానంద్ , యెగ్గే మల్లేశం, ఎవిఎన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రకాశ్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌తో కలిసి ఆయన గీత కార్మికులకు నూతన కిట్లను పంపిణీ చేశారు. అంతకు ముందు నూతన పరికరంతో ప్రత్యేక శిక్షణ పొందిన గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కే విధానాన్ని సీఎం స్వయంగా పరిశీలించారు. నూతన కిట్ల సౌకర్యవంతాన్ని, ఉపాయోగాన్ని ఆయన గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం, మంత్రులు ఈత మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతూతెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర అభివృద్ధిలో గౌడన్నల పాత్ర మరువలేనిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గౌడన్నల పాత్ర కీలకమైందన్నారు. కుల వృత్తులకు, చేతి వృత్తులకు గౌరవం దక్కుతుందని, బలహీన వర్గాలకు గౌరవం పెరుగుతుందని భావించే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. గౌడన్నలు పౌరుషానికి పోరాటానికి మారుపేరు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న మొదలుకొని ధర్మభిక్షం వరకు వారి పేరు తెలియనివారు లేరన్నారు. బెల్లాగౌడ్ నుంచి మహబూబ్‌నగర్ మోహన్ గౌడ్ వరకు అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. రంగారెడ్డి జిల్లాలో అంతర్జాతీయ ఎయిర్ పోర్టు వచ్చిన, ఓఆర్ఆర్ వచ్చినా, ఐటి ఇతర పరిశ్రమలు రావడానికి కారణమైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు పునాదులు పడటానికి కారణమైన దేవేందర్ గౌడ్‌ను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాణహిత ప్రాంతం నుంచి చేవేళ్ల వరకు పాదయాత్ర నిర్వహించి ఈ ప్రాంతానికి నీరు రావాలంటే ఎత్తిపోతల పథకం చేపట్టాలని ఆయన సూచించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు మంత్రి పదవులు బలహీన వర్గాలకు ఇస్తే పొన్నం ప్రభాకర్‌ను మంత్రిగా చేయటం జరిగిందన్నారు. అలాగే రెండు శాసన మండలి అవకాశం వస్తే మహేష్ గౌడ్‌కు అవకాశం ఇవ్వటం జరిగిందన్నారు. కుల వృత్తులు చేతి వృత్తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉన్నదన్నారు. పిల్లల్ని కుల వృత్తులకే అంకితం చేయకుండా డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లుగా బాగా చదివించి తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములై శాసనాలు చేయాలని, శాసన సభల్లో అయ్యే చట్టాలు చేసే స్థాయి ఎదగాలని అప్పుడే పాలిసీలలో ఉన్న బలహీన వర్గాల ప్రజల పాలకులుగా మారుతారన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఐటి, ఫార్మా కంపెనీలు రాకతో భూముల విలువ బాగా పెరిగిందన్నారు. ప్రపంచంలో ఎకరా రూ.100 కోట్లకు అమ్ముడుపోయే భూమి ఎక్కడైన ఉందా అంటే అది రంగారెడ్డి జిల్లాలో మాత్రమే అన్నారు. అవుట్ రింగ్ రోడ్డుకు అవతల రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించాలని తమ ప్రభుత్వం యోచిస్తుందని, అందు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు సైతం తెచ్చామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో పాటు రేడియల్ రోడ్లను కూడ అభివృద్ధి పరుస్తున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు చుట్టు ఐటి. ఫార్మా కంపెనీల రాకతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. త్వరలోనే మెట్రోను ఉప్పల్ నుండి ఎల్బీనగర్ వరకు అక్కడి నుంచి హయత్‌నగర్ వరకు ఎల్బీనగర్ నుంచి ఓవైసీ మీదుగా



చంద్రయాణగుట్ట శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు నిర్మించనున్నామన్నారు. ఇందకు కావాల్సిన అన్ని ప్రణాళికు పూర్తి అయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గుడుస్తుంటే అందులో మూడు నెలలు ఎన్నికలకె పోయాయన్నారు. పరిపాలను మీద ఇప్పుడిప్పుడే దృష్టి పెట్టామని ప్రణాళిక బద్దంగా అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. మహేశ్వరంలో సేకరించిన 25 వేల ఎకరాల భూమిలో ఫార్మా కంపెనీలు పెట్టవద్దని, ఐటి కంపెనీలు, యూనివర్సిటీలు, ఎలక్ట్రిసీటి కార్ల ఉత్పత్తి పరిశ్రమలను పెట్టాలని, స్పోర్ట్స్ యూనీవర్సిటీని పెట్టాలని, మెడికల్ హెడ్ హబ్ క్రియేట్ చేయాలని ప్రణాళికలు రూపొందుతున్నాయన్నారు. న్యూయార్క్ నగరంతో పోటి పడేలా మహేశ్వరంతో నూతన నగరం నిర్మించేందుకు కృషి జరుగుతుందన్నారు. రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అద్భుత స్వర్గధామంగా తయారు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాకు మహర్ధశ పట్టబోతుందన్నారు. ప్రపంచానికి రంగారెడ్డి జిల్లా పర్యాటక క్షేత్రంగా మారబోతుందన్నారు. జిల్లా వాసులకు ఉపాధి ఉద్యోగాలు కల్పించే భాద్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. హదరాబాద్-విజయవాడ రహదారి వెంట ఐటి, ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం గీత కార్మికులకు కిట్లను పంపిణి చేశారు. అలాగే మృతి చెందిన గీత కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేసియా చెక్కులను అందజేశారు. అనంతరం గీత కార్మికులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రవీంద్రనాథ్ దత్తు, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్డీఓ అనంత్ రెడ్డి, వివిద శాఖల అధికారులు, గౌడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండేతో
# ఏపీ సిఎం చంద్రబాబు భేటీ



ముంబయి... ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిన్న ముంబయిలో అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల వివాహ వేడుకకు హాజరైన సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబు రాత్రి ముంబయిలోనే బస చేశారు. ముంబయిలోని వర్ష భవన్ లో ఇవాళ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేను కలిశారు. చంద్రబాబుకు ఆత్మీయ స్వాగతం పలికిన షిండే... ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ఇరువురి మధ్య సమావేశం జరిగింది. అంతకంటే ముందుగా తన అధికారిక నివాసమైన వర్షకు విచ్చేసిన చంద్రబాబుకు షిండే సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులు, పలు రంగాల్లో పరస్పర సహకారం, మౌలికవసతుల అభివృద్ధి, పలు ఆర్థిక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇద్దరు సీఎంల మధ్య దాదాపు అరగంట పాటు చర్చలు కొనసాగినట్లు సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి ఫొటోలను సీఎం ఏక్ నాథ్ షిండే సోషల్ మీడియాలో(ఎక్స్)లో పోస్ట్ చేశారు. భేటీకి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఇరు రాష్ట్రాల పరస్పర సహకారం ద్వారా అభివృద్ధిని ఎలా సాధించవచ్చు అనే అంశాలపై ప్రధానంగా తమ మధ్య చర్చ జరిగిందంటూ షిండే పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర విమానాయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర పీడీబ్ల్యూడీ మంత్రి దాదా భుసే, షిండే తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాల్లో మౌళిక సదుపాయల అభివృద్ధి, డిజిటల్ రంగంలో అవకాశాల విస్తరణ తదితర అంశాలపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. అయితే, టీడీపీ, శివసేన(షిండే) పార్టీలు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేలో భాగస్వాములుగా ఉన్న విషయం తెలిసిందే.

# ట్రంప్‌పై దాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

### చిన జీయర్ స్వామి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అగ్రరాజ్యం అమెరికాలో గన్కల్చర్ ప్రాణాలు తీస్తోంది. సామాన్యులతోపాటు సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులు సైతం కాల్పుల ఘటనల్లో బాధితులుగా మారుతున్నారు. తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్పై కాల్పుల ఘటన అమెరికాను ఉలిక్కిపడేలా చేసింది. అయితే.. యూఎస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్పై దాడిని పద్మభూషణ్ అవార్డ్ గ్రహీత చిన్న జీయర్ స్వామి ఖండించారు.. ట్రంప్పై కాల్పులు జరగడం.. తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. అతని క్షేమం గురించి విన్న తర్వాత.. కాస్త ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. రాజకీయంగా జరిగినా లేదా మరేదైనా ఉగ్రవాద కార్యకలాపాలైనా ఖచ్చితంగా ఖండించాల్సిందే అంటూ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి స్పష్టంచేశారు. ఈ మేరకు ఆదివారం చిన్న జీయర్ స్వామి ప్రకటన విడుదల చేశారు. మంచి సంకల్పం ఉన్నవారు భగవంతుని దయతో రక్షించబడాలని మేము ప్రార్థిస్తున్నాము. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాను దేశీయ, అంతర్జాతీయ ఉగ్రవాద కార్యకలాపాల నుంచి రక్షించడానికి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ను రక్షించాలని దేవుడు ఉద్దేశించాడు.. ట్రంప్పై నిన్న జరిగిన హత్యా ప్రయత్నం మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.. అతని క్షేమం గురించి విన్నప్పుడు మేము ఉపశమనం పొందాము. రాజకీయంగా లేదా మరేదైనా ఉగ్రవాదాన్ని ఖచ్చితంగా ఖండించాలి. బలమైన, స్థిరమైన, శాంతియుత ప్రజాస్వామ్యాలకు నమూనాలుగా నిలవాలని మేము యునైటెడ్ స్టేట్స్, భారత్ వంటి దేశాలను కోరుతున్నాము. మంచి నాయకులు.. మొత్తం ప్రపంచం భద్రత కోసం పాటుపడాలి.. అలాగే న్యాయం కోసం.. శాంతియుత భవిష్యత్తు కోసం ప్రార్థిద్దాం.. అంటూ చిన్న జీయర్ స్వామి ప్రకటనలో పేర్కొన్నారు. కాగా.. అమెరికాలోని పెన్సినియాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ట్రంప్పై ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల ఘటనలో ట్రంప్ గాయపడ్డారు. ట్రంప్ ముఖం, చెవులపై రక్తస్రావమైంది. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ట్రంప్ పరిస్థితి బాగానే ఉందని.. చికిత్స పొందుతున్నారని అధికార వర్గాలు తెలిపాయి.. అయితే.. ట్రంప్ పై కాల్పులు జరిపిన వెంటనే.. షూటర్ ను రెప్పపాటులో గమనించిన సీక్రెట్ సర్వీస్ అతన్ని మట్టుబెట్టింది. నిందితుడితోపాటు.. మరొకరు చనిపోయారు. దీనిపై దర్యాప్తు జరుగుతుందని ఎఫ్బీఐ తెలిపింది.. దాడిచేసిన 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్ నేపథ్యంపై ఆరా తీస్తున్నారు.

# ట్రంప్‌పై కాల్పులు

● భారీగా పెరిగిన విజయావకాశాలు
● ఒక్కసారిగా 8 శాతం మద్దతు పెరిగినట్లు పోల్‌సర్ నివేదిక అంచనా



వాషింగ్టన్.. పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఓ దుండగుడు కాల్పులు జరిపిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన తర్వాత ట్రంప్ విజయావకాశాలు భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. పోల్స్టర్ తాజా నివేదికలో వెల్లడించింది. ఈ దాడి అనంతరం ట్రంప్కు ప్రజల్లో మద్దతు ఒక్కసారిగా 8 శాతం పెరిగినట్లు పేర్కొంది. దీంతో ఆయన ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ను కంటే బాగా ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచేందుకు 70శాతం అవకాశాలున్నట్లు అంచనా వేసింది. అంతేకాకుండా ప్రచారానికి విరాళాలు పెరిగినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. **ట్రంప్పై నెట్టింట ప్రశంసలు..** తనపై బుల్లెట్లు దూసుకొచ్చినా ఆయన భయపడలేదు. పైకి లేచి ఫైట్.. ఫైట్ అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఆయన ఆత్మస్థైర్యంతో మరింత ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది.

ట్రంప్కు మద్దతు తెలుపుతూ నెట్టింట కామెంట్లు గుప్పిస్తున్నారు.కాగా.. అమెరికాలో ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు.

# 4 ఏళ్లలో 8 కోట్ల ఉద్యోగాలెక్కడిచ్చారు?

● ప్రధాని మోడీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూటి ప్రశ్న ● మోడీ చేస్తోంది ఫేక్ ప్రచారం అంటూ మండి పాటు
● నిరుద్యోగం సమస్య పెరిగిపోతున్నా లేదని చెప్పడమేనని ఆగ్రహం

ఢిల్లీ: దేశవ్యాప్తంగా నిరుద్యోగం సమస్య పెరిగిపోతున్న వేళ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి సూటి ప్రశ్న వేశారు. 4 ఏళ్లలో 8 కోట్ల ఉద్యోగాలు ఇచ్చామని మోదీ చెప్పారని.. అదంతా ఫేక్ అంటూ ఖర్గే ధ్వజమెత్తారు. ఉద్యోగాల కల్పనపై మోదీ అన్ని అబద్ధాలే చెప్పారు. నేషనల్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ కోట్ల మంది యువకులు వరం. ఇది అనేక పరీక్షలను నిర్వహించాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. అభ్యర్థుల సమయం, వనరులను ఆదా చేస్తుంది. పారదర్శకత కూడా పెరుగుతుంది. ఈ నాలుగేళ్లలో ఎన్ఆర్ఏ ఒక్క పరీక్షా నిర్వహించలేదు. బడ్జెట్లో నిర్వహణకు కేటాయించిన మొత్తం రూ.1,517 కోట్లలో, రూ. 58 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఎన్ఆర్ఏ ఉద్యోగాల నియామకానికి ఏర్పాటు చేశారా? లేదా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు లాక్కోవడానికి చేశారా? ఎన్టీఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పరీక్షలను తారుమారు చేయడానికి, పేపర్లను లీక్ చేయడానికి ఉపయోగించుకున్నారు.

ఎన్టీఏ కూడా ఎలాంటి పరీక్షలు నిర్వహించలేదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విద్యా వ్యవస్థను నాశనం చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. యువకుల భవిష్యత్తును నాశనం చేయడమే వారి లక్ష్యం అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ శనివారం ముంబయిలోని ఓ కార్యక్రమంలో పాల్గొని రిజర్వు బ్యాంక్ రిపోర్టు ప్రకారం 2023-24లో దేశంలో 4.7 కోట్ల ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. మొత్తంగా నాలుగేళ్లలో 8 కోట్ల ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ రిపోర్ట్ ఉద్యోగాలపై అసత్యాలు ప్రచారం చేసేవారిని మాట్లాడనివ్వకుండా చేసిందని ప్రతిపక్షాలను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు.



# నిరుద్యోగులపై దృష్టి పెట్టాలి

### ఎంపీ రఘునందన్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకొక పక్క పార్టీ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతూ కాంగ్రెస్లో చేర్చుకోవడం దారుణమంటూ మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సీఎం హోదాలో ఉంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కండువాలు కప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వేరే పార్టీల ఎమ్మెల్యేలను వెంటాడుతూ పార్టీలో చేర్చుకునే శ్రద్ధ.. విద్యార్థులు, ఉద్యోగ నియామకాలు, రైతు భరోసా పంపిణీపై పెట్టాలని ఎంపీ హితబోధ చేశారు. రాజకీయ చదరంగంలో పడి సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్లో నంబర్-2గా చెప్పుకునే ఓ మంత్రి.. బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చమని చెప్పే వరకూ చేరికలు కొనసాగుతాయని మాట్లాడడం హాస్యాస్పదం ఉందని రఘునందన్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రి అయితే మీ అధినేత రాహుల్ గాంధీ చేతిలోని రాజ్యాంగం పుస్తకాన్ని మీ సెక్రటరీలతో చదివించుకోవాలని ఎంపీ హితబోధ చేశారు. అనంతరం ఆయన సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. దేశంలోని 736జిల్లాల్లో 550పై చిలుకు జిల్లా కార్యాలయాలను బీజేపీ నిర్మించినట్లు రఘునందన్ రావు చెప్పుకొచ్చారు. త్వరలోనే కేంద్ర మంత్రి జేపీ నడ్డా చేతులమీదుగా సిద్ధిపేట కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. పార్టీ సంస్థగత నిర్మాణం కోసం కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిర్మించిన బీజేపీ కార్యాలయాల ద్వారా డా.బీఆర్ అంబేద్కర్ కలలు కన్న ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని ఎంపీ రఘునందన్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.



# బట్టీ చదువులతో స్కోరు పెరిగినా.. స్కిల్స్ రావు

● నైపుణ్యాలు అభివృద్ధి కోసమే నూతన విద్యా విధానం ● 55 జిల్లాల్లో పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం
● 11లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం ● మధ్యప్రదేశ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన

ఇండోర్: మధ్యప్రదేశ్లోని మొత్తం 55 జిల్లాల్లో ప్రధానమంత్రి కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ లను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ( ) ప్రారంభించారు. ఇండోర్లోని అటల్ బిహారి వాజ్పేయి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత 11లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అమిత్ షా.. ఇండోర్ సహా అన్ని జిల్లాల్లో అభివృద్ధి చేసిన పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ను వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బట్టీ పట్టడం ద్వారా విద్యార్థుల స్కోరు పెరిగినా వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చెందవన్నారు. నూతన విద్యా విధానం కింద ఏర్పాటు చేసిన పీఎం ఎక్సెలెన్స్తో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. సాధారణంగా ముంబయిని దేశ ఆర్థిక రాజధానిగా చెబుతుంటాం.

అదే మాదిరిగా మధ్యప్రదేశ్కు ఇండోర్ వాణిజ్య రాజధాని మాత్రమే కాదు.. ఇప్పుడు ఇదొక ఎడ్యుకేషన్ హబ్గా అవతరించడం సంతోషంగా ఉంది. నూతన విద్యా విధానం పరిమాణం కన్నా నాణ్యతపై ప్రధానంగా దృష్టిపెట్టింది. మధ్యప్రదేశ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకొంటున్నా. ఇండోర్ నగరం ఇప్పటివరకు పరిశుభ్రత, రుచులు, సుపరిపాలన, సహకారం, భాగస్వామ్యానికి ప్రసిద్ధి. ఇక నుంచి చెట్ల పెంపకానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇండోర్ స్మార్ట్సిటీ, మెట్రో సిటీ, క్లీన్ సిటీ, మోడర్న్ సిటీగా అందరికీ తెలుసు.. కానీ ఇకపై గ్రీన్ సిటీ కూడా. భారీగా మొక్కలు పెంచడం ద్వారా మధ్యప్రదేశ్ యావత్ భారత దేశానికి ఆక్సిజన్ అందించే పని చేస్తోంది అని అమిత్ షా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఇందర్ సింగ్ పర్మార్, తదితరులు పాల్గొన్నారు.

దాదావు రూ.450 కోట్ల వ్యయంతో పలు కళాశాలలను పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్గా ఈ కళాశాలల్లో నూతన విద్యావిధానానికి అనుగుణంగా అన్ని కోర్సులూ అందించనున్నారు. ఉపాధి ఆధారితంగా విద్యనందించనున్నట్లు అధికారులు తెలిపారు.

# డా. రియాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టీజేఏస్ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా ఆదివారం అఫ్జల్ గంజ్ లైబ్రరీలోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రియాజ్ ను టీజేఏస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ , టీజేఏస్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు సలీం పాషా లు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు రియాజ్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గ్రంథాలయాలను ఆధునీకరించాలని, పుస్తక పఠనం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో టీజేఏస్ నేతలు డప్పు గోపి, నవాజ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో మళ్లీ కాల్పులు..

### సీఆర్పీఎఫ్ జవాన్ మృతి

ఇంఫాల్: మణిపూర్ లో మళ్లీ సాయుధ దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ () జవాను ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. జిరిబామ్ జిల్లా మాంగ్బుంగ్, సెయిజాంగ్ గ్రామాల్లో సాయుధ దుండగులకు, రాష్ట్ర-కేంద్ర పోలీసు బలగాలకు మధ్య ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. బీహార్కు చెందిన సీఆర్పీఎఫ్ డ్రైవర్ అజయ్ కుమార్ ఝా (43) నుదిటికి బుల్లెట్ గాయం కావడంతో జిరిబామ్ ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన కన్నుమూశారు. మరో జవాను గాలికి గాయం కాగా, ఇద్దరు మణిపూర్ కమండోలకు కూడా బుల్లెట్ గాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం జిరిబామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సాయుధ దుండగులకు, బలగాలకు మధ్య జరిగిన కాల్పులు మధ్యాహ్నం 11.30 గంటలకు ముగిసాయి.

**దాడిని ఖండించిన సీఎం:** సాయుధ దండగులు భద్రతా బలగాలపై కాల్పులు జరిగిన ఘటనను ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ఖండించారు. మృతిచెందిన జవాను కుటుంబానికి సంతాపం తెలియజేసారు. అమరజవాన్ల త్యాగాలు వృథాకావన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్టు చెప్పారు. కాగా, బలగాలపై కాల్పులకు తెగబడిన సాయుధ దుండగులను కుకీ మిలిటెంట్లుగా అనుమానిస్తున్నారు.

# డీఎస్సీ రద్దు కుదరదు



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగ , యువతీ యువకులకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తెచ్చుకుంది ఉద్యోగాల కోసమని తెలిపారు. అనేక ఉద్యమాలు, విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. అందుకే తమ ప్రభుత్వం ఉద్యోగాలపై దృష్టి పెట్టి 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. విద్యా వ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్యానందించాలని డీఎస్సీ ప్రకటించామని తెలిపారు. ఈరోజు( ఆదివారం) గాంధీభవన్లో భట్టివిక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. పదేళ్లు డీఎస్సీని ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేసి ఓట్లకోసం తాపాత్రయ పడ్డారని విమర్శించారు. 5వేల నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించకపోవడంతో తమ ప్రభుత్వం రాగానే 11వేలకు పైగా పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చామని గుర్తుచేశారు. 16వేల టీచర్ పోస్టులుఖాళీగా ఉన్నట్టు గుర్తించామని, 19,718 టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టామని వివరించారు.

ఇప్పటికే అభ్యర్థులు హాల్ టికెట్లు 2లక్షల 500కు పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం 2లక్షల 79వేలమంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కొంతమంది పోస్ట్ఫోన్ చేయమని ధర్నాలు చేస్తున్నారని అలా చేయడం తగదని దీనివల్ల అభ్యర్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాగానే గ్రూప్ 1పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించి రిజల్ట్ ప్రకటించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువకులు నష్టపోయిన విషయాన్ని గుర్తించామని అన్నారు. గ్రూప్ 2 కూడా గత ప్రభుత్వం మూడు సార్లు పోస్ట్ ఫోన్ చేసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం మళ్లీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రూప్ 3 కూడా నిర్వహించలేకపోతే మళ్లీ తాము షెడ్యూల్ చేశామని అన్నారు. ఇవన్నీ నిరుద్యోగులకు నష్టం కలగొద్దని తమ ప్రయత్నమని వివరించారు. ఇవి కాక వివిధ శాఖల్లో పోస్టులు 13321 టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నామని తెలిపారు. డీఎస్సీని కూడా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు.త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. అందరూ మంచిగా ప్రిపేరై ఉద్యోగాలు సాధించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలు ఉచిత నిర్ణయం హర్షనీయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్(టీ.ఎస్.జీ.సీ.పీ.డీ.ఎ) అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం .పర్వతాలు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు .ఈ నిర్ణయంతో కేజీ టూ పీజీ విద్యాసంస్థలు హాస్టల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఎంతో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. విద్యుత్ చెల్లించలేక అనేక ప్రభుత్వ విద్యాసంస్థలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్తు ఈ నిర్ణయంతో రాష్ట్ర, దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని నిర్ణయం విశాల దృక్పథం గల తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి గారు తీసుకోవడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర విద్య వ్యవస్థ పై ఆయనకున్న మమకారాన్నికి ఈ నిర్ణయం నిదర్శనం వారు అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతానికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు చెప్పారు. ఉచిత విద్యుత్తు ప్రభుత్వ విద్యాసంస్థలు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు ఒక ప్రకటనలో తెలియజేశారు.



# పార్టీ ఫిరాయింపుపై రాహుల్ గాంధీనే చెప్పారు కదా?

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఖండించారు. పది రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యయుతంగా ఏర్పాటైన ప్రభుత్వాలను కూల్చిన చరిత్ర బీజేపీది. ఆ విషయం కిషన్ రెడ్డికి కనిపించలేదా?, ఇప్పుడు తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతున్నారు. మరి నాలుగు రోజుల క్రితం మధ్యప్రదేశ్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేని చేర్చుకొని బీజేపీ మంత్రివర్గంలో చోటు కల్పించారు కదా అంటూ కాంగ్రెస్ ఎంపీ కిరణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. చామల కిరణ్ కుమార్ అనుకోకుండా ఎంపీ అయిన వ్యక్తి. కేసీఆర్, కేటీఆర్ను కాంగ్రెస్లో చేర్చుకున్నా కూడా బీజేపీకి అభ్యంతరం లేదు. గతంలో ఈటల, రాజగోపాల్ రెడ్డిలతో రాజీనామాలు చేయించి మాత్రమే పార్టీలోకి తీసుకున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఒకలా ఇప్పుడు మరోలా వ్యవహరిస్తోంది. పార్టీ ఫిరాయిస్తే సభ్యత్వం రద్దు చేస్తామని స్వయంగా రాహుల్ గాంధీ చెప్పారు. మరి ఇప్పుడు ఏ విధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించకుండా చేర్చుకుంటున్నారో సమాధానం చెప్పాలి. కేసీఆర్ మాదిరి అహంకారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తే మాజీ ముఖ్యమంత్రికి పట్టిన గతే రేవంత్ రెడ్డికి కూడా పడుతుంది అని హెచ్చరించారు.

## రేవంత్ మార్క్

### ఇంజినీరింగ్ కాలేజీలకు

# వన్ టైం సెటిల్ మెంట్ ఆఫర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరిలా ఆలోచించేలా ఉంటే ఈ కథనం రాయాల్సిన అవసరం ఉండేది కాదు. రోటీన్ కు భిన్నంగా వ్యవహరించిన ఆయన తీరు ఇప్పుడు ఆసక్తికరంగానే కాదు.. కొత్త తరహాలోఉందన్న మాట వినిపిస్తోంది. సాధారణంగా ఆర్థిక సంస్థల నుంచి వ్యక్తులు.. కొన్ని కంపెనీలు తాము తీసుకున్న రుణాల్ని తీర్చలేకపోవటం.. వన్ టైం సెటిల్ మెంట్ కింద సెటిల్ చేసుకోవటం కనిపిస్తుంది. మొదటిసారి ఒక రాష్ట్ర ప్రభుత్వం తాను బకాయిలు ఉన్న మొత్తాన్ని వన్ టైం సెటిల్ మెంట్ చేసుకునేందుకు ముందుకు రావటం.. ఆ విషయాన్ని ముఖ్యమంత్రే స్వయంగా ప్రస్తావించటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కేసీఆర్ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం కింద వందలాది కోట్లు రూపాయిలు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు బకాయిలు పడటం తెలిసిందే. ఇప్పుడా భారాన్ని మోయటం రేవంత్ సర్కారుకు ఇబ్బందిగా మారింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కాలేజీల నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉంది. ఇలాంటి వేళ.. ఆసక్తికరమైన ప్రపోజల్ ను తెర మీదకు తీసుకొచ్చారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ప్రభుత్వం ఉన్న బకాయిల్ని సెటిల్ చేసుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెప్పిన రేవంత్.. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ పెట్టిన ఫీజ్ రీయింబర్స్ మెంట్ బకాయిల్ని క్లియర్ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు చెప్పిన రేవంత్ రెడ్డి.. అయితే ఇప్పటికే ఉన్న బకాయిలకు సంబంధించిన ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఒకసారి ఆలోచించి.. సెటిల్ మెంట్ అమౌంట్ కింద ఇష్యూ క్లోజ్ చేస్తానని వ్యాఖ్యానించటం ఆసక్తికరంగా మారింది . ఈ పద్ధతి కాస్త కష్టమే అయినప్పటికి.. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

ఈ ఏడాది నుంచి అమలు చేసే ఫీజు రీయింబర్స్ మెంట్ ను సకాలంలో చెల్లిస్తామని.. ఎట్టి పరిస్థితుల్లో బకాయిలు పెట్టమన్న విషయాన్ని రేవంత్ స్పష్టం చేయటం ఆసక్తికరంగా మారింది. గతంలో మాదిరి కాకుండా ఈ ఏడాది నుంచి తాము ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించిన నిధుల్ని సకాలంలో చెల్లిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ నోటి నుంచి వచ్చిన వన్ టైమ్ సెటిల్ మెంట్ కు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఎలా రియాక్టు అవుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిన ఉద్యోగాల నియామకానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి నియామకాలు చేపడతామని.. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆ క్యాలెండర్ కు చట్టబద్ధత చేపడతామన్న ఆయన.. ఏ పరీక్షలూ రాయని వాళ్లు పరీక్షల్ని వాయిదా వేయాలని దీక్షలు చేస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మూడు ఉదాహరణలు చెప్పటం గమనార్హం. పరీక్షను రెండు నెలలు ప్రభుత్వం వాయిదా వేస్తే ఒక కోచింగ్ సెంటరే ఏకంగా రూ.వంద కోట్ల బిజినెస్ చేస్తుందన్న విషయాన్ని తనకు చెప్పారన్న రేవంత్ మాటలు ఇప్పుడు షాకింగ్ గా మారాయి.

## పరీక్షలు వాయిదా వేయడం కుదరదు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి : నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తన మంత్రి వర్గం నిరుద్యోగులపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. మీరు ఎంత గగ్గోలు పెట్టినా పరీక్షలు వాయిదా వేయబోమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారమే అన్ని పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది ఆమె పేర్కొన్నారు. వాయిదా వేస్తే న్యాయ పరమైన, సాంకేతిక పరమైన చిక్కులు ఎదుర్కొక తప్పదన్నారు మంత్రి సీతక్క. వయో పరిమితి దాటిపోయి ఉద్యోగాలకు అర్హులు కాకుండా పోతారు. అందుకే వారి ఆకాంక్షల మేరకు పరీక్షలు వాయిదా వేయాలని కొంత మంది నిరుద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విశాల ప్రయోజనాల దృష్టిలో పరీక్షలను నిర్వహించక తప్పని పరిస్థితి నెలకొందని ఆమె పేర్కొన్నారు. అధికారం కోల్పోయి రాజకీయ నిరుద్యోగులుగా మారిన కొందరు, పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులను రెచ్చగొట్టడం మానుకోవాలి. ఇప్పుడు మధ్యలో పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం న్యాయం అనిపించుకోదు. పరీక్షలు వాయిదా పడుతాయని భ్రమలు కల్పించి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లొద్దని సీతక్క అన్నారు.

## సిగ్గుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్

### దానం నాగేందర్పై ఎమ్మెల్యే పాడి ఫైర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి ఎమ్మెల్యేలు పోయినంత మాత్రాన బీఆర్ఎస్ పడిపోదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డి అన్నారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని చెప్పారు. రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీలు అమలు లేదని విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఇవ్వనన్ని ఉద్యోగాలు కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. 2 లక్షల 32 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్పై దానం నాగేందర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్, కేటీఆర్లను విమర్శించే స్థాయి దానం నాగేందర్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు సిగ్గుంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. కాంగ్రెస్ తనకు అన్యాయం చేసిందని అన్నారని, కేసీఆర్ దయతో గెలిచానని దానం నాగేందర్ గతంలో చెప్పారని గుర్తుచేశారు. ప్రజలను వేధించడంలో దానంను మించినోడు లేడని విమర్శించారు. త్వరలోనే దానం ఆక్రమణలు, అక్రమాలు బయటపెడతామన్నారు. బీఆర్ఎస్ నుంచి పోయిన ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్లోకి పోతున్న ఎమ్మెల్యేలకు ఎన్ని కోట్లు ఇస్తున్నారని ప్రశ్నించారు.

### సత్తా ఉంటే ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశావో

# శ్వేతపత్రం విడుదల చేయండి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం ప్రచురించమని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారు? ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు? మీరిచ్చిన జాబ్ క్యాలెండర్లో ఎన్ని మాటలు నిలబెట్టుకున్నారో స్పష్టంగా ఒక శ్వేతపత్రం ప్రకటించాలని అన్నారు. మోతీలాల్ అనే వ్యక్తి ఉద్యోగాలకే రాస్తలేదు.. ఆయన కూడా నిరాహార దీక్ష చేస్తున్నాడని అవమానించేలా గ్రూప్స్ ప్రిపేర్ అవుతున్న వ్యక్తిని అవమానించేలా ముఖ్యమంత్రి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. ఏ కోచింగ్ సెంటర్లను అయితే ఆలంబనగా చేసుకుని నువ్వు, మీ రాహుల్గాంధీ వెళ్లి రెండు ఉద్యోగాలు సంపాదించుకున్నారో.. ఆ కోచింగ్ సెంటర్ నిర్వాహకులను అవమానించేలా వందల కోట్లు సంపాదించుకునేందుకు పరీక్షలు వాయిదా వేయాలని మాట్లాడటం కరెక్ట్ కాదని హితవు పలికారు. అందుకే తెలంగాణ యువత భగ్గుమంటున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయితే రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తుందని ఎన్నో ఆశలతో ఏ యువత అయితే మిమ్మల్ని దించి మిమ్మల్ని గద్దెనెక్కించిందో.. అదే యువత నిన్ను ప్రశ్నిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తయ్యి ఎనిమిదో నెలలోకి అడుగుపెట్టిందని కేటీఆర్ అన్నారు. ఈ 8 నెలల్లో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని.. మిగతా 4 నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, ఉద్యోగాలు ఎట్ల ఇస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇచ్చిన మాటను నెలబెట్టుకునేదాకా మిమ్మల్ని వదిలిపెట్టమని స్పష్టం చేశారు. శాసనసభలో.. ప్రజా క్షేత్రంలో నిలదీస్తామని తెలిపారు. ఏ నిరుద్యోగుల్ని అయితే మోసం చేశావో.. వాళ్లకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఇది రెండు రాజకీయ ఉద్యోగాల సంబంధించిన పంచాయతీ కాదు.. లక్షలాది మంది యువతకు వారి భవిష్యత్తుకు సంబంధించిన అంశమని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి ఇకనైనా భేషజాలకు.. ఫాల్స్ ప్రెస్టేజ్కు, ఇగోకు పోకుండా.. అహంకారం తగ్గించుకుని, కండాకావరంతో మాట్లాడే విధానాన్ని తగ్గించుకోవాలని అన్నారు. నిరుద్యోగులకు క్షమాపణ చెప్పి.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్-2, గ్రూప్-3లో పోస్టుల సంఖ్య పెంచాలి. మీరు చెప్పినట్లుగా పోస్టులు పెంచి మెగా డీఎస్సీ ఇచ్చి మాట నిలబెట్టుకోవాలి.

మీ పార్టీ తరఫున అసెంబ్లీలో భట్టి విక్రమార్క డిమాండ్ చేసినట్లుగా గ్రూప్-1లో ఇంటర్వ్యూలకు 1: 100 పిలవాలి. నిన్న మాట్లాడిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వడంపై అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం శ్వేతపత్రం ప్రచురించాలని డిమాండ్ చేస్తామన్నారు. ఒప్పుకోకపోతే వాయిదా తీర్మానం ఇచ్చయినా సరే సభను స్తంభింపజేయడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. నిరుద్యోగుల కోసం బక్క జాడ్సన్ దీక్ష చేస్తుంటే.. ఏ ఉద్యోగం కోసం దీక్ష చేస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని కేటీఆర్ అన్నారు. 2023లో గాంధీ భవన్లో రేవంత్ రెడ్డి కూడా దీక్ష చేశాడని, ఏ ఉద్యోగం కోసం దీక్ష చేశాడని ప్రశ్నించారు. ఏ పరీక్ష రాస్తున్నాడని రేవంత్ రెడ్డి దీక్ష చేశాడు? ఏ పరీక్ష రాస్తున్నాడని రాహుల్ గాంధీ అశోక్నగర్కు వచ్చాడు? అని నిలదీశారు. అశోక్నగర్లో ఉండే సన్నాసులు అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు? మీ రాహుల్ గాంధీ అశోక్నగర్ వచ్చిండు.. నువ్వు వచ్చినవ్.. మీ నాయకులు అందరూ ఆ కోచింగ్ సెంటర్ల చుట్టే తిరిగారు.. ఎవరు సన్నాసులు? ఎవరి గురించి మాట్లాడుతున్నావో ఆలోచించుకుంటే బాగుంటుంది.

అని హితవుపలికారు. వచ్చే నాలుగున్నరేళ్లు ఏ ఎన్నికలు లేవని.. ఎన్నికలు లేనప్పుడు రాజకీయ ప్రేరితమైన ఉద్యమాలు, వాళ్లను రెచ్చగొట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. మీరిచ్చిన మాట మీరు నిలుపుకోవడం లేదు కాబట్టే నిరుద్యోగులు రోడ్డెక్కుతున్నారని తెలిపారు. నిరుద్యోగులకు సమాధానం చెప్పే సత్తా లేక నోటికొచ్చినట్లు మాట్లాడటం తగదని సూచించారు. రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లే మాట్లాడుతున్నారని.. ముఖ్యమంత్రిగా గౌరవంగా మాట్లాడితే మంచిదని హితవు పలికారు.

### డీకే చైతన్య కృషితో తిరిగి ప్రారంభం కానున్న

## శ్రీనివాస శంకర్ నేత్రాలయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి ఆశీర్వాదంతో, సర్వేజనా సుఖినో భవంతు నినాదంతో యావత్ మానవాళి సర్వతో ముఖాభివృద్ధిని కోరుకునే ఏకైక సన్నిధి తిరుమల తిరుపతి దేవస్థానం. పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు శ్రీనివాసుడి సేవలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ఆసుపత్రుల్ని నిర్వహిస్తోంది. వాటిలో ఒకటిగా టిటిడీ సెంట్రల్ ఆసుపత్రిలో శ్రీనివాస నేత్రాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర్ నేత్రాలయ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్.ఎస్.బద్రీనాథ్ గారు తిరుమల దర్శనానికి వచ్చినప్పుడు.. వెంకటేశ్వర స్వామి సేవాలో భాగంగా టిటిడి కేంద్ర ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలతో ఉచిత కంటి వైద్యం అందించేందుకు ముందుకు వచ్చారు. వారి చొరవతో.. ఈ ట్రస్ట్ ద్వారా లాభాపేక్ష లేకుండా.. మౌలిక వసతులు, నిధులు, నేత్ర వైద్య నిపుణుల్ని అందజేయగా, అత్యాధునిక వైద్య పరికరాలు, లేజర్ వంటి సాంకేతికతలతో ఉత్తమ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గారు స్విమ్స్, గామా, ఎక్సే యూనిట్, క్యాథ్ ల్యాబ్లతో పాటుగా ఈ కంటి వైద్య చికిత్స యూనిట్ని ప్రారంభించారు. ఈ ట్రస్ట్ సేవలతో ఎంతో మంది రోగులు రూపాయి ఖర్చు లేకుండా అత్యాధునిక చికిత్సలను పొందారు. ఈ కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 3 లక్షల మందికి కంటి వైద్య సేవలు అందించగా, దాదాపు 25,000 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి నామస్మరణలో గ్రామీణ, పట్టణ పేదలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించాలనే సత్సంకల్పంతో తిరుమలలో ఈ కేంద్రాన్ని నెలకొల్పిన శంకర్ నేత్రాలయకు గత ప్రభుత్వ హయంలో ఇబ్బందులు ఎదురైయ్యాయి. అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆదికేశవులు నాయుడి గారి సతీమణి, మాజీ ఎమ్మెల్యే డీకే సత్యప్రభ గారిని పార్టీ మారాల్సిందిగా ఆహ్వానించారు. తరాలుగా ఒకే పార్టీకి విధేయులుగా ఉన్న తమ కుటుంబం తాత్కాలిక పదవులు, అవసరాల కోసం పార్టీ మారేది లేదని తేల్చి చెప్పేశారు. దాంతో ఆదికేశవులు నాయుడు గారు టీటీడీ ఛైర్మన్గా తీసుకున్న నిర్ణయాల్లో ఒకటైన శ్రీనివాస శంకర నేత్రాలయను టార్గెట్గా అప్పటి టీటీడీ ఛైర్మన్, బోర్డ్ సభ్యులు వ్యవహరించారు. ఆదికేశవులు నాయుడి గారి కుటుంబానికి పేద, బడుగు, బలహీన వర్గాల్లో మంచి పేరు తీసుకువచ్చిన నిర్ణయించుకుని సరికొత్త షరతులు, నిబంధనలతో సామాజిక సేవే పరమార్థంగా పనిచేస్తున్న శ్రీ శ్రీనివాస శంకర్ నేత్రాలయ సేవలకు అడ్డంకులు కల్పించారు. చివరికి.. లక్షల మంది పేదలకు ఉచితంగా అందిస్తున్న సేవా కార్యక్రమాలకు ముగింపు పలికేలా ఒత్తిడి తెచ్చారు. ఇక అప్పటి నుంచి స్థానిక పేదలు కంటి వైద్య చికిత్సకు వేలకు వేలు ఖర్చుచేస్తూ దూర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి. ఈ పరిస్థితుల్ని గమనించిన డీకే ఆదికేశవుల నాయుడు గారి మనుమరాలు డీకే చైతన్య గారు, వారి తాత గారి ఆశయాన్ని కొనసాగించేందుకు, ప్రజల ఆంక్షాంక్షలను తీర్చేందుకు సిద్ధమయ్యారు. ఆమె ఈ విషయమై ప్రత్యేక చొరవ చూపెట్టి జనసేనాని పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ విషయం చేరవేశారు. ఆయన ఆదేశాలతో తిరుపతి తిరుమల దేవస్థానం సౌజన్యంతో మళ్లీ శ్రీ శంకర్ నేత్రాలయం కేంద్రం తిరిగి ప్రారంభం అయ్యేందుకు సన్నాహాలు ప్రారంభమైయ్యాయి. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా సుముఖతను వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.



# ప్రజల కోసం చావడానికైనా సిద్ధం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తాను కార్పొరేటర్ నుంచే కేంద్రమంత్రి స్థాయికి వచ్చానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాను బతికినన్నాళ్లు ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతంతో పనిచేస్తానని, ధర్మ రక్షణే ధ్యేయంగా, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. అందుకోసం ఎందాకైనా పోరాడతానని బండి సంజయ్ పునరుద్ఘాటించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత తొలిసారి కరీంనగర్ లోని కావువాడకు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు మున్నూరుకావులు ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ స్మార్ట్ సిటీకి నిధులు తీసుకొస్తానని, కరీంనగర్ జిల్లాను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం తీసుకుంటానని తెలిపారు.కరీంనగర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పనులు చేస్తానని బండి సంజయ్ ప్రకటించారు. కేంద్ర మంత్రిగా కరీంనగర్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బండి సంజయ్ స్పష్టం చేశారు. పదవి ఉన్నా లేకున్నా మంచి పనులు చేస్తానన్న సంజయ్, వందేళ్లు బతకాలని కోరుకోవడం లేదన్నారు. బతికినన్నాళ్లు ధైర్యంగా, నిజాయితీగా ఉండి పోరాడతానన్నారు. ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా పనిచేస్తానన్నారు. గతంలో గుండెపోటు రావడంతో ఎన్ని షాక్ లు ఇచ్చినా స్పృహ రాకపోవడంతో చనిపోయానని డాక్టర్లు ప్రకటించారని, మహాశక్తి అమ్మవారి దయవల్ల బతికానన్నారు. తనకు లభించిన ఈ పునర్జన్మను ప్రజలకే అంకితం చేశానని బండి సంజయ్ స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రి పదవిని బాధ్యతగా భావిస్తున్నానన్నారు. నేను ధర్మం కోసం, ప్రజల కోసం ఎంత దాకనైనా పోరాడేతానన్న సంజయ్, తనపై 109 కేసులు పెట్టిన భయ పడలేదన్నారు. తనను క్రిమినల్ గా మార్చాలనుకుంటే.. ప్రధానమంత్రి మోదీ, అమిత్ షాలు తనను హోం శాఖ సహాయ మంత్రిని చేశారని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కేసీఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా 150 రోజులపాటు మండుటెండలో, చలిలో, వానలో 1600 కి.మీల దూరం పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. ఎంత ఇబ్బంది పెట్టినా, హేళన చేసినా, ఆఫీస్ పై దాడి చేసినా, అర్ధరాత్రి ఇంట్లోకి పోలీసులు చొరబడి లాక్కెళ్లినా, అరెస్ట్ చేసినా, జైల్లో వేసినా భయపడలేదన్నారు. జనం కోసం పోరాడిన. ఈ స్థాయిలో ఉన్నా. నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తే గుర్తింపు దానంతటే అదే వస్తుందని గుర్తుంచుకోవాలన్నారు బండి సంజయ్ కుమార్. అందరం కలిసిమెలిసి ఉండాలే తప్పా, ఒకరినొకరు తిట్టుకుంటూ ఒకరి కాళ్లు ఒకరు గుంజుకోవడంవల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదన్నారు. భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద నా భార్యను చంపుతామన్నారు. కొడుకులను కిడ్నాప్ చేస్తామన్నా భయపడలేదన్నారు సంజయ్. ధర్మం కోసం చావడానికైనా సిద్ధం. వెనుకాడ ప్రసక్తే లేదన్న సంజయ్.. ఏనాడూ ఎమ్మెల్యే, ఎంపీ కావాలనుకోలేదన్నారు. కార్పొరేటర్ గా పోటీ చేసిన. ఎమ్మెల్యేగా పోటీ చేసిన. ఎంపీగా గెలిచిన. కేంద్ర హోంశాఖ నా పూర్వజన్మ సుకృతమన్నారు.

### సీఎం రేవంత్రెడ్డిని కలిసిన

## హీరో సాయి ధరమ్ తేజ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః టాలీవుడ్ యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్.. తెలంగాణ సీఎం రేవంతడ్డిని ఈరోజు కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు సాయిధరమ్. సోషల్ మీడియాలో చిన్నపిల్లలపై జరుగుతోన్న దుష్ప్రచారాన్ని సాయిధరమ్ ఖండించిన సంగతి తెలిసిందే. దీనిపై మా అస్సోసియేషన్ కూడా స్పందించింది. పిల్లలపై జుగుప్సాకరమైన కామెంట్లు చేస్తోన్న రాక్షసులపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. ఫన్ అండ్ డ్యాంక్ పేరుతో పిల్లలపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతోన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు సాయిధరమ్తేజ్. ఆ విషయంపైనే ఇప్పుడు సీఎం రేవంత్ను సాయిధరమ్తేజ్ కలిసినట్టు తెలుస్తోంది. ప్రణీత్ హనుమంతు అనే ఓ తెలుగు యూట్యూబర్ ఆన్లైన్లో ఓ డిబేట్ను చేపట్టాడు. ఇందులో కొందరు వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండ్రీ, కూతుళ్ల మధ్య సాగే ఓ వీడియోపై నోటి కొచ్చిన ట్లు వాగారు. అసభ్య కామెంట్స్ చేసి, అదేదో గొప్ప పని చేస్తున్నట్లు విరగబడి మరీ నవ్వారు. దీంతో ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో తెగ వైరల్గా మారింది. ఈ వీడియో చూసిన హీరో సాయి ధరమ్ తేజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఉండే మృగాల నుంచి పేరెంట్స్ తమ పిల్లల్ని కాపాడుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు తేజ్. సదరు వీడియోను పోస్ట్ చేస్తూ సుదీర్ఘంగా ఓ పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో తెగ వైరల్ అయ్యింది. దీనిపై ఏకంగా తెలంగాణ సీఎం రేవంత్తో పాటు డిప్యూటీ సీం మల్లు భట్టి విక్రమార్క సైతం స్పందించారు. . ఈ క్లిష్టమైన సమస్యను లేవనెత్తినందుకు సాయి తేజ్ కు ధన్యవాదాలు తెలిపారు. పిల్లల భద్రత నిజానికి అత్యంత ప్రాధాన్యత అంశం అన్నారు.

## మేడిగడ్డ ప్రాజెక్ట్ నుంచి నీళ్లు విడుదల చేయాలి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం పంతాలకు, పట్టింపులకు పోకుండా వెంటనే మేడిగడ్డ ప్రాజెక్ట్ ) నుంచి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. సాగునీటికి, తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆషాఢం బోనాల సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.భక్తి శ్రద్ధలతో బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లులేక పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజకీయాలను పక్కన పెట్టి రైతుల సంక్షేమం దృష్ట్యా సాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి కష్టం రాకుండా ఆదుకుందని పేర్కొన్నారు. అలాగే ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి నెలకొంది. మహంకాళి అమ్మ దయతో మంచి వర్షాలు పడాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బీసీలు అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో బీసీలు అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. బీసీల పరిస్థితులు బాగుపడాలని, వారికి దక్కాల్సిన రాజ్యాంగ బద్ధమైన హక్కులు సాధించేందుకు 50 సంవత్సరాలుగా పోరాడుతున్నానని తెలిపాడు. అగ్రకులాలకు చేసిన బచాకరి చాలని,, ఇక మన పాలన తెచ్చుకుందాం అని ప్రతి ఒక్కడూ ప్రతిజ్ఞ తీసుకోవాలని ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. టి జే ఎస్ అధ్యక్షులు కోదండరామ్ మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని, మాట ఇచ్చిన ప్రకారం కులగణన జరిపి, రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. జ్యోతి బాలే, అంబేద్కర్ చెప్పిన విధంగా ముందుకు వెళ్ళాలని, రాజ్యాంగం కల్పించిన సమాన అదేశ సూత్రాలను పాటించాలని కోరారు. విద్య, వైద్యాన్ని ప్రైవేటు పరం చేయవద్దని, గుప్పెడు మంది చేతిలో 80 శాతం ఉండటం మంచిది కాదని కోదండరాం స్పష్టం చేశారు. బీసీ కార్పొరేషన్లకు కు నిదులు ఇవ్వకుండా. పదవులు మాత్రం కట్టపెట్టడం ఏమిటని ప్రశ్నించారు.

**రిజర్వేషన్లు కల్పించకపోతే... సహాయ నిరాకరణం డాక్టర్ కేశవులు.**

విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ హోదా వంటి అన్ని రంగాలలో బీసీలు అనాదిగా వివక్షకు గురవుతున్నారనీ. పేదవాని ఆర్థిక వృద్ధికి ఉచితాలు తాత్కాలికంగా కొంత కాలం పాటు సహాయకారిగా ఉండగలేవేమో కానీ, వెనుకబడ్డ తరగతుల ప్రజల కష్టాలను, కన్నీళ్లను శాశ్వతంగా తుడువలేవని సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్. బి కేశవులు తెలిపారు.

ప్రధాన పార్టీలు వెనుకబడిన తరగతుల కోసం కొన్ని సంక్షేమ పథకాలు ఇవ్వడం, విద్య ఉద్యోగాలలో పోటా పోటీగా రిజర్వేషన్లు కల్పించడం, కొందరు బీసీ నేతలకు కొన్ని అప్రధానమైన శాఖలు ఇచ్చి తమ ప్రచారానికి వాడుకుని వదిలేస్తున్నాయనీ డాక్టర్ కేశవులు తెలిపారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ రిజర్వేషన్లు కల్పించక పోతే అహింసా మార్గంలో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని చేద్దామని డాక్టర్ బి కేశవులు అన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ బీసీలో ఉన్న అనేక్యతే అన్నిటికీ మూలమని, ఐక్యంగా ఉన్నప్పుడే బీసీలు ఏదైనా సాధించగలరని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని చెప్పారు. తెలంగాణ బీసీ మేధావుల సంఘం సభకు డా. కేశవులు అధ్యక్షత వహించారు. తెలంగాణ అడ్వకేట్ల సంఘం అధ్యకులు శ్రీనివాస్ యాదవ్ సమన్వయం చేశారు. సటిలో వివిద ప్రజా సంఘాల నాయకులు ప్రొఫెసర్ ప్రభంజన్ ప్రొఫెసర్ రాము, సంజీవ్ రెడ్డి, రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, బి.సి కులాల ఐక్య వేదిక అధ్యకులు అల్లంపల్లి రామకోటి, రాష్ట్ర విద్యార్థి సంఘం రామమూర్తి గౌడ్ తదితర 10 సంఘాల నాయకులు ప్రసంగించారు. గత ప్రభుత్వం లోని కొందరు మంత్రులు కూడ రిజర్వేషన్లను తొక్కిపెట్టదానికి కుట్రలు చేసారని తెలిపారు.

కులగణన వెంటనే అమలు చేయాలని, కాంట్రాక్టు పోస్టుల్లో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, మేధావుల సంఘం కన్వీనర్లు దాసరి కిరణ్, శ్రీనివాస్ యాదవ్, బండ సురేందర్, సెక్రటరీలు ఎం నర్సయ్య. డీఎల్ న్ చారి, రాహుల్ దేవ్, వినయ్ , బ్రహ్మానంద, శ్యామ్, ప్రొ. ప్రభంజన్ యాదవ్, దాసోజు శ్రవణ్, దాస్ సురేష్, వి జి అర్ నారగోని, .డా. కిరణ్ దాసరి, బస్వా లక్ష్మి నర్సయ్య, పి. రామ్మోహన్, రాపోలు వీరమోహన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలి బిజినెస్ నెట్ వర్క్ అభివృద్ధి చెందాలి

### ఐఏఎస్ అధికారి పరికి పండ్ల నరహరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ అద్భుతమైన విజయాన్ని సాధించాలని ఐఏఎస్ పరికి పండ్ల నరహరి అన్నారు. బేగంపేట లోని టూరిజం ప్లాజాలో పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ నిర్వాహకులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ లోగో ను ఆవిష్కరించి గంజి శ్రీనివాస్ మిత్రబృందం చేస్తున్న కృషి అభినందనీయమైనది అని అన్నారు. సమాజాభివృద్ధి కోసం వ్యాపారవేత్తలు కృషి చేయాలని ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి అన్నారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా గొప్ప వ్యాపార వేత్తలుగా ఎదిగి ఈ దేశాభివృద్ధిలో, రాష్ట్రాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వ్యాపారంలో వచ్చిన సంపదలో సమాజానికి సేవ చేయాలని ఆయన చెప్పారు. ముఖ్యంగా స్వాతంత్ర ఉద్యమం నుంచి నేటి వరకు పద్మశాలీలు వ్యాపార రంగంలో విశ్వ విజేతలుగా మారి ప్రపంచ స్థాయి వ్యాపారవేత్తలుగా మారారని వాళ్లను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పద్మశాలి వ్యాపారవేత్తగా మారి సమాజానికి ఉపయోగపడాలని ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా మహిళలు, యువత కూడా వ్యాపార రంగంలో రాణించి వచ్చిన డబ్బును సమాజసేవకు కొంత డబ్బును ఖర్చు పెట్టాలని శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ భోగ నీరజ అన్నారు.

ఆర్.కె.నాయుడు సినిమా హీరో సాగర్ పద్మశాలి మాట్లాడుతూ పద్మశాలీలు వ్యాపార రంగంలో రాణించి ఈ సమాజంలో ఆదర్శవంతంగా మారాలని ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీ వ్యాపారంలో కూడా అనేక అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని అనేకమంది పద్మశాలీలు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యాపారవేత్తలుగా ఎలా ఎదుగుతున్నారు, ఎలా అభివృద్ధి చెందుతున్నారు, ఎలా ఎదగాలని అక్కడికి వచ్చిన యువతకు సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు బల్ల కళ్యాణ్ నేత, సంగిశెట్టి నరేందర్, కొక్కుల సామ్రాట్, కోడె శ్రీనివాసరాజా,రవిందర్, శ్రావణ్ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన పద్మశాలి పారిశ్రామికవేత్తలు చిలువేరి కాశీనాథ్ , భోగ ప్రభాకర్, లక్ష్మీ నరసయ్య, వ్యాపారవేత్తలు అందరూ పాల్గొన్నారు.

# అమెరికాలో తుపాకీ దాడులకు గురైన అధ్యక్షులు, అభ్యర్థులు

## అబ్రహం లింకన్ నుంచి డోనాల్డ్ ట్రంప్ వరకు..




**అమెరికాలో గన్‌కల్చర్ ప్రాణాలు తీస్తోంది. తాజాగా ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల ఘటన అమెరికాను ఉలిక్కిపడేలా చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ ర్యాలీలో పాల్గొనగా ఓ దుండగుడు 180 మీటర్ల దూరం నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ట్రంప్ చెవి భాగంలో గాయాలు కాగా, ఆస్పత్రికి తరలించారు సిబ్బంది. ఇప్పుడు కాల్పుల ఘటన సంచలనంగా మారింది. అయితే అమెరికా చరిత్రలో ఇప్పటి వరకు దుండగుల కాల్పుల్లో నలుగురు అమెరికా అధ్యక్షులు చనిపోయారు. ఇలాంటి దాడుల్లో ముగ్గురు అగ్రరాజ్య అధ్యక్షులు గాయపడ్డారు. ముగ్గురు మాజీ అధ్యక్షులపై హత్యాయత్నాలు జరిగాయి. మరిన్ని వివరాలలోకి వెళితే...**

*డొనాల్డ్ ట్రంప్‌పై దాడి జరిగింది. ఆయన కుడి చెవిపై భాగం నుంచి తూడా దూసుకెళ్లింది. అమెరికా 'సీక్రెట్ సర్వీస్' స్నిపర్ దాడి చేసిన వ్యక్తిని వెంటనే హతమార్చారు. దాడి జరిగిన వెంటనే ట్రంప్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం డిశ్చార్జి చేశారు. అమెరికా అధ్యక్ష అభ్యర్థులు, అమెరికా అధ్యక్షులు ఇలా తుపాకీ దాడికి గురికావడం ఇదే తొలిసారి కాదు. ఇలా తుపాకీ దాడిలో మరణించిన అధ్యక్షులు కూడా ఉన్నారు. కాగా ట్రంప్ మాదిరిగానే గతంలో అమెరికా అధ్యక్షులపై దాడులు జరిగాయి.*

### గార్‌ఫీల్డ్



అమెరికా 20వ అధ్యక్షుడు ఆమెస్ గార్‌ఫీల్డ్ ఇలా హత్యకు గురైన రెండో అధ్యక్షుడు. అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న ఆరు నెలల్లోనే 1881 జులై 2న ఆయన ఓ ట్రైన్ స్టేషన్‌లో నడుచుకుంటూ వెళ్లుతుండగా దాడి జరిగింది. కొన్ని వారాలు ఆయనకు చికిత్స అందించినా రెండు నెలల తర్వాత గాయాల కారణంగా మరణించాడు. రచయిత, న్యాయవాది చార్లెస్ గిటో.. ఈ నేరానికి పాల్పడ్డాడు. అతడికి మరణశిక్ష విధించారు.

### మెక్‌కిన్లీ



1901 సెప్టెంబర్ 1వ తేదీన అమెరికా 25వ అధ్యక్షుడు విలియం మెక్ కిన్లీని న్యూయార్క్‌లో ఓ ప్రసంగం పూర్తి చేసిన తర్వాత దాడి చేసి హతమార్చారు. అందరికీ షేక్ హ్యాండ్ ఇస్తుండగా పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో చాతిలో రెండు షాట్లు పేల్చాడు యనపై అరాచకవాది లియోన్ క్జోల్గోస్జ్ సెప్టెంబర్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. అనంతరం అతడికి మరణశిక్ష విధించారు

### అబ్రహం లింకన్



ఏప్రిల్ 14, 1865న అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహం లింకన్ ను కాల్చి చంపారు. వాషింగ్టన్‌లోని ఫోర్డ్స్ థియేటర్‌లో కామెడీ "అవర్ అమెరికన్ కజిన్" ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యేందుకు వెళ్ళినప్పుడు లింకన్‌పై కాల్పులు జరిగాయి. నిందితుడు జాన్ విల్కేస్ బూత్ ఈ దాడికి పాల్పడ్డాడు. లింకన్ తల భాగంలో బుల్లెట్ దిగడంతో వెంటనే ఆయనను సమీపంలోని ఇంటికి తీసుకెళ్లి చికిత్స అందించారు. కానీ, మరుసటి రోజు ఉదయమే ఆయన తుదిశ్వాస విడిచారు. నల్లజాతీయుల హక్కుల కోసం పోరాడిన కారణంగా ఆయనపై ఈ హత్యా దాడి జరిగి ఉంటుందని చెబుతారు.ఏప్రిల్ 14, 1865న సుప్రసిద్ధ నటుడు, కాన్ఫెడరేట్ సానుభూతిపరుడైన జాన్ విల్కేస్ బూత్.. లింకన్ ను వాషింగ్టన్ లో కాల్చి చంపి ఘటనా స్థలం నుంచి పారిపోయాడు. కానీ వర్జీనియాలో పోలీసులు అరెస్టు చేశారు.

### జాన్ ఎఫ్. కెన్నెడీ



అమెరికా చరిత్రలో అత్యంత షాకింగ్ హత్యలలో ఇది ఒకటి. అమెరికాకు రెండవ అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడిగా రికార్డును కలిగి ఉన్న జాన్ కెన్నెడీ హత్యకు గురయ్యారు. అయితే ఆయన హత్య యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కేవలం 43 సంవత్సరాల వయస్సులోనే అమెరికాకు 35వ అధ్యక్షుడైన జాన్ కెన్నెడీ.. 2 సంవత్సరాల, 10 నెలల, రెండు రోజులు అమెరికా అధ్యక్షుడిగా విధులు నిర్వర్తించారు. జాన్ కెన్నెడీ 22 నవంబర్ 1963న అమెరికాలోని టెక్సాస్‌లో గల డల్లాస్‌లో కారులో తన భార్య జాక్విలిన్ కెన్నెడీతో కలిసి పర్యటిస్తుండగా హత్యకు గురయ్యారు. డల్లాస్ డౌన్ టౌన్‌లో ఆయన కాన్వాయ్‌పై కాల్పులు జరిగాయి. వెంటనే పార్క్‌లాండ్ మెమోరియల్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూనే విషమించి జాన్ ఎఫ్ కెన్నెడి కన్నుమూశారు. ఓస్వాల్డ్ అనే వ్యక్తి జాన్ కెన్నెడీని కాల్చి చంపాడని గుర్తించిన పోలీసులు వెంటనే అతన్ని అరెస్ట్ చేసినప్పటికీ.. రెండు రోజుల రుతవాత ఓస్వాల్డ్.. కెన్నెడీ మద్దతుదారుల చేతిలో హతమయ్యాడు. ఈ ఘటనతో మొత్తం కేసు మిస్టరీగా మారిపోయింది. ఇది నేటికీ చేధించలేకపోయారు అక్కడి అధికారులు.

### రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ



జూన్ 5, 1968 అర్ధరాత్రి తర్వాత.. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెల్స్ లోని అంబాసిడర్ హెూటల్ లో ప్రసంగించిన తర్వాత అధ్యక్ష అభ్యర్థి రాబర్ట్ ఎఫ్. కెన్నెడీపై మూడుసార్లు కాల్పులు జరిగాయి. ఈ సమయంలో చికిత్స పొందుతూ... 26 గంటల తర్వాత మరణించాడు. రాబర్ట్ కెన్నెడీ హత్య.. ప్రధాన అధ్యక్ష అభ్యర్థులందరికీ రహస్య సేవా రక్షణకు దారితీసింది.

## బతికి బయటపడిన అధ్యక్షులు

### థియోడర్ రూజ్‌వెల్ట్



అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్‌పై 1912 అక్టోబర్ 14న ఎన్నికల ప్రచార ర్యాలీలో దుండుగడు కాల్పులు జరిపాడు. కానీ, ఆయన తప్పించు కున్నాడు. ఈ కాల్పుల్లో రూజ్‌వెల్ట్ తీవ్ర గాయాలతో బయటపడ్డారు.

### హ్యారీ ఎస్ ట్రూమాన్



33వ అధ్యక్షుడు హ్యారీ ఎస్ ట్రూమాన్ కూడా 1950లో తుపాకీ దాడిని ఎదుర్కొన్నాడు. ట్రూమాన్ పై దాడి జరిగినా ఆయనకు గాయాలు కాలేదు.

### జెరాల్డ్ ఫోర్డ్



ఇక 38వ అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ పై వారం వ్యవధిలోనే రెండు సార్లు హత్యా ప్రయత్నాలు జరిగాయి. కానీ, రెండింటి నుంచి ఆయన తప్పించుకోగలిగారు.

### 40వ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్



మార్చి 30, 1981న... జాన్ హింక్లీ జూనియర్ అనే వ్యక్తి వాషింగ్టన్ లోని వాషింగ్టన్ హిల్టన్ హెూటల్ బయట దాడి చేసి నాటి అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ పై ఆరుసార్లు కాల్పులు జరిపాడు. ఆయన పక్కటెములకు తీవ్ర గాయపమైంది. ఈ దాడిలో ఆయన ఊపిరితిత్తి కూడా దెబ్బతిన్నది. బుల్లెట్ గాయాల నుంచి ఆయన కోలుకున్నారు హాలీవుడ్ నటి జోడీ ఫోస్టర్‌ను ఇంప్రెస్ చేయడానికే దుండగుడు ఈ దాడికి పాల్పడినట్లు ఆ తర్వాత తెలిపాడు ఈ ఘటనలో... హింక్లీని వెంటనే అరెస్టు చేసి, రీగన్ మరణించిన 12 సంవత్సరాల తర్వాత 2016 వరకు సంస్థాగత మానసిక సంరక్షణలో ఉంచారు.

### జార్జ్ బుష్



అమెరికా 43వ అధ్యక్షుడు జార్జ్ బుష్ పైనా తుపాకీ దాడి జరిగితే ప్రాణా పాయం కలుగలేదు.

## అమెరికా అధ్యక్ష అభ్యర్థులుపై కాల్పులు

### డొనాల్డ్ ట్రంప్



అమెరికాలోని పెన్సిల్వేనియాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష ఎన్నికల కోసం ప్రచారం చేస్తుండగా భారీ భద్రతా వైఫల్యం ఏర్పడింది.

యువకుడు డొనాల్డ్ ట్రంప్ పై కాల్పులు జరిపాడు. ఆ బుల్లెట్ డొనాల్డ్ ట్రంప్ కుడి చెవి గుండా దూసుకుపోయింది. కొన్ని మిల్లీ మీటర్ల తేడాతో ఆయన ప్రాణాలతో బయటపడ్డాడు. అమెరికా 'సీక్రెట్ సర్వీస్' స్నిపర్ దాడి చేసిన వ్యక్తిని వెంటనే హతమార్చారు. దాడి జరిగిన వెంటనే ట్రంప్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం డిశ్చార్జి చేశారు. ఈ ఘటన తర్వాత అమెరికా సీక్రెట్ సర్వీస్‌కు, అన్ని చట్టపరమైన సంస్థలకు కృతజ్ఞతలు తెలుపుతూ ట్రంప్ ఓ ప్రకటన విడుదల చేశారు. అమెరికా చరిత్రనే మలుపుతిప్పే ఘటనగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. ఈ ఏడాదిలో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఈ దాడి కచ్చితంగా ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. డెమోక్రాట్లపై ఇప్పటికే రిపబ్లికన్లు మండిపడుతున్నారు.



## నేను విరాట్ కోహ్లీకి వ్యతిరేకం కాదు : గౌతమ్ గంభీర్

ఐపీఎల్ చరిత్రలోనే ఒకే ఫ్రాంచైజీకి ఎక్కువకాలం ఆడిన ఏకైక ప్లేయర్ టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో ఐపీఎల్ కెరీర్ను ప్రారంభించాడు. ఇప్పటికీ ఆ జట్టులోనే కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2011 మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ చేసుకున్న ఏకైక ప్లేయర్ కూడా విరాట్ కోహ్లీనే. 2013లో ఆర్సీబీ సారథ్య బాధ్యతలను తీసుకున్న విరాట్ కోహ్లీ.. 2021 వరకు కెప్టెన్గా కొనసాగాడు. అతని సారథ్యంలో ఆర్సీబీ ఒకే ఒక్కసారి ఫైనల్ చేరింది. ఐపీఎల్ 2016 ఫైనల్లో సన్రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడి త్రుటిలో టైటిల్ చేజార్చుకుంది. బ్యాటర్గా అసాధారణ ప్రదర్శన కనబర్చిన విరాట్ కోహ్లీ.. ఆర్సీబీకి టైటిల్ మాత్రం అందించలేదు. ఐపీఎల్ 2020 సీజన్ సందర్భంగా కోహ్లీ కెప్టెన్సీ గురించి మాట్లాడిన గంభీర్.. ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కోహ్లీని తప్పించాలని సూచించాడు. ఐపీఎల్ 2013-2020 వరకు జట్టును నడిపించిన కోహ్లీ.. టీమ్ పరాజయాలకు బాధ్యత వహించి కెప్టెన్సీ వదిలేయాలన్నాడు. '8 ఏళ్ల కోహ్లీ సారథ్యంలో ఆర్సీబీ టైటిల్ గెలవలేదు. మరే కెప్టెన్కు ఇంత సమయం దక్కింది? కెప్టెన్ వదిలేయ్.. కనీసం ఏ ఆటగాడికి ఇంత అవకాశం ఇచ్చారు? కాబట్టి ఈ వైఫల్యానికి విరాట్ కోహ్లీ బాధ్యత వహించాలి. ఈ ఒక్క ఏడాది గురించి చెప్పడం లేదు. ఈ 8 ఏళ్ల సుదీర్ఘ సమయం గురించి చెబుతున్నా. నేనేం విరాట్ కోహ్లీకి వ్యతిరేకం కాదు. కానీ అతనే ఆర్సీబీ పరాజయాలకు బాధ్యత వహిస్తున్నానని చెప్పి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలి.'అని గంభీర్ పేర్కొన్నాడు. ఆ మరుసటి ఏడాదే విరాట్ కోహ్లీ.. కెప్టెన్సీ వదిలేసాడు. ఆ తర్వాత ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలో ఆడినా.. టైటిల్ అందుకోలేకపోయాడు. గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్గా ఎంపికైన నేపథ్యంలో కోహ్లీ గురించి అతను చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. గంభీర్ కోచ్గా కోహ్లీ ఆటలో కొనసాగుతాడా? మధ్యలోనే వీడ్కోలు పలుకుతాడా? అనే చర్చ జరుగుతోంది.

# జింబాబ్వేపై భారత్ ఘన విజయం



## టీమిండియాను ఆదుకున్న సంజూ శాంసన్

జింబాబ్వేతో జరుగుతున్న ఐదో టీ20లో టీమిండియా 168 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. సంజూ శాంసన్(45 బంతుల్లో ఫోర్, 4 సిక్సర్లతో 58) హాఫ్ సెంచరీతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 167 పరుగులు చేసింది. శివమ్ దూబే(12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 26) మెరుపులు మెరిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబని రెండు వికెట్లు తీయగా.. సికందర్ రాజా, బ్రాండన్ మవుతా తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. నోబాల్ సాయంతో రెండు భారీ సిక్సులు బాది ఫస్ట్ బాల్కే 13 పరుగులు పిండుకున్న యశస్వి జైస్వాల్(12) తొలి ఓవర్లోనే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. సికందర్ రాజా వేసిన ఇన్నింగ్స్ ఫస్ట్ ఓవర్లో తొలి బంతి హై ఫుల్ టాస్గా వేయగా యశస్వి సిక్సర్ తరలించాడు. బంతి నడుము కంటే ఎత్తులో రావడంతో అంపైర్ నోబాల్ ప్రకటించాడు. ఫ్రీహిట్గా లభించిన మరుసటి బంతిని కూడా యశస్వి సిక్సర్గా బాదాడు. దాంతో టీ20 క్రికెట్ చరిత్రలోనే ఎదుర్కొన్న తొలి బంతికి 13 పరుగులు చేసిన బ్యాటర్గా చరిత్రకెక్కాడు. అదే ఓవర్ నాలుగో బంతికి యశస్వి జైస్వాల్ క్లీన్ బౌల్డ్ కాగా.. క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ(14) ఓ సిక్సర్, బౌండరీ బాది దూకుడు కనబర్చాడు. కానీ అదే జోరులో కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. ఆ మరుసటి ఓవర్లోనే శుభ్మన్ గిల్(13) కూడా ఔటవ్వడంతో 40 పరుగులకే టీమిండియా 3 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్(22)తో కలిసి సంజూ శాంసన్ ఆచితూచి ఆడాడు. క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకున్న ఈ జోడీ స్లోగా బ్యాటింగ్ చేసింది. సంజూ శాంసన్ భారీ సిక్సులు బాదినా రియాన్ పరాగ్ సింగిల్స్కే పరిమితమయ్యాడు. నాలుగో వికెట్కు 65 పరుగులు జోడించిన అన ంతరం రియాన్ పరాగ్ క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. మరోవైపు సంజూ శాంసన్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం దూకుడుగా ఆడే క్రమంలో క్యాచ్ ఔటయ్యాడు. శివమ్ దూబే తనదైన శైలిలో 2 ఫోర్లు, 2 సిక్సులు బాది జట్టు స్కోర్ను 150 పరుగులు ధాటించాడు. దురదృష్టవశాత్తు అతను రనౌట్గా వెనుదిరిగాడు. రింకూ సింగ్(11 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (1 నాటౌట్) జట్టు స్కోర్ను 167 పరుగులకు చేర్చారు.

## నిప్పులు చెరిగిన ముఖేష్ కుమార్

జింబాబ్వే పర్యటనను టీమిండియా విజయంతో ముగించింది. ఐదు టీ20ల సిరీస్లో భాగంగా ఆదివారం జరిగిన ఆఖరి మ్యాచ్లో 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్ల సిరీస్ను 4-1తో కైవసం చేసుకుంది. ఈ పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. వరుసగా నాలుగు మ్యాచ్లో జింబాబ్వేను చిత్తు చేసింది. ముఖేష్ కుమార్(4/22) సంచలన ప్రదర్శనతో ఆఖరి






మ్యాచ్లో గెలుపొందింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 167 పరుగులు చేసింది. సంజూ శాంసన్(45 బంతుల్లో ఫోర్, 4 సిక్సర్లతో 58) హాఫ్ సెంచరీతో రాణించగా.. శివమ్ దూబే(12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 26) మెరుపులు మెరిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబని రెండు వికెట్లు తీయగా.. సికందర్ రాజా, బ్రాండన్ మవుతా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన జింబాబ్వే ముఖేష్ కుమార్ ధాటికి 125 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బ్యాటర్లలో డియోన్ మైర్స్(32 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్తో 34), మరుమని(24 బంతుల్లో 5 ఫోర్లతో 27), ఫరాజ్ అక్రమ్(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 27) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో ముఖేష్ కుమార్ నాలుగు వికెట్లు తీయగా.. తుషార్ దేశ్పాండే, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ తలో వికెట్ పడగొట్టారు. శివమ్ దూబే(2/25) రెండు వికెట్లు తీసాడు. 168 పరుగుల లక్ష్యచేధనకు దిగిన జింబాబ్వేకు తొలి ఓవర్లోనే బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ వెస్లీ మధెవెరె(0)ను ముఖేష్ కుమార్ క్లీన్ బౌల్డ్ చేశాడు. తన మరుసటి ఓవర్లో బ్రియాన్ బెన్నెట్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 15 పరుగులకే జింబాబ్వే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో డియోన్ మైర్స్, మరుమని ఆచితూచి ఆడారు. మూడో వికెట్కు 44 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన అనంతరం మురమణిని వాషింగ్టన్ సుందర్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. ఆ కొద్దిసేపటికే డియోన్ మైర్స్ను శివమ్ దూబే ఔట్ చేయడంతో జింబాబ్వే ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. శివమ్ దూబే సూపర్ త్రోకు సికందర్ రాజా(8) రనౌటవ్వగా.. జోనా కాంప్బెల్, క్లైవ్ మందండే(4) తీవ్రంగా నిరాశపరిచారు. ఫరాజ్ అక్రమ్(27) కాస్త పోరాడినా.. మిగతా బ్యాటర్లు సహకరించలేదు.

## రోహిత్ శర్మను కెప్టెన్ చేసిందే నేను: సౌరవ్ గంగూలీ



టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలవడంతో దేశమంతా సంబరాలు చేసుకున్నారని, రోహిత్ శర్మను కెప్టెన్గా చేసిన తనను మాత్రం అందరూ మర్చిపోయారని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ అన్నాడు. రోహిత్ను కెప్టెన్గా నియమించి నప్పుడు తనను చాలా మంది విమర్శించారని, అతని సారథ్యంలో టీమిండియా ప్రపంచకప్ గెలిస్తే మాత్రం ఎవరూ తనను గుర్తించడం లేదని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2021లో టీమిండియా ఘోర పరాజయం అనంతరం పొట్టి ఫార్మాట్ సారథ్యానికి విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పగా.. వన్డే ఫార్మాట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా అతన్ని బీసీసీఐ తప్పించింది. అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగింది. తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని విరాట్ కోహ్లీ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీపై మండిపడ్డాడు. విరాట్ కోహ్లీని ఒప్పించే ఈ నిర్ణయం తీసుకున్నానని సౌరవ్ గంగూలీ మీడియాకు తెలియజేయగా.. విరాట్ కోహ్లీ అసలు విషయాన్ని బయటపెట్టాడు. ఉద్దేశపూర్వకంగానే విరాట్ కోహ్లీని సారథ్య బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం అప్పట్లో జోరుగా సాగింది. ఈ వ్యవహారంతో ఇప్పటికీ సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ మాట్లాడుకోవడం లేదు. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా డబ్ల్యూటీసీ 2023 ఫైనల్తో పాటు వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో ఓటమిపాలైంది. టీ20 ప్రపంచకప్ 2022లో సెమీస్లోనే వెనుదిరిగింది. టీ20 ప్రపంచకప్ 2024లో మాత్రం విజేతగా నిలిచింది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మను కెప్టెన్ చేసిన క్రెడిట్ తనదేనని గంగూలీ గుర్తు చేశాడు. 'నేను రోహిత్ శర్మను కెప్టెన్గా ఎంపికచేసినప్పుడు అందరూ నన్ను విమర్శించారు. ఇప్పుడు అతని సారథ్యంలోనే భారత్ టీ20 ప్రపంచకప్ గెలిచింది. దాంతో అందరూ నన్ను విమర్శించడం మానేశారు. ఆ విషయాన్నే పూర్తిగా మరిచిపోయారు. రోహిత్ శర్మను టీమిండియా కెప్టెన్గా నియమించింది నేనే'అని సౌరవ్ గంగూలీ చెప్పుకొచ్చాడు.

# పాకిస్థాన్ చిత్తు..

## వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ ఛాంపియన్గా భారత్

వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 టోర్నమెంట్లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్ను ఓడించింది. దీంతో యువరాజ్ సింగ్ సారథ్యంలోని భారత ఛాంపియన్స్ జట్టు వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్లో భారత ఛాంపియన్స్ అద్భుత ప్రదర్శన చేసి పాకిస్థాన్ ఛాంపియన్ను ఓడించింది. టీమిండియా ఫైనల్ మ్యాచ్ గెలుపులో అంబటి రాయుడు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో ఇండియా ఛాంపియన్స్ ఓపెనింగ్ బ్యాట్స్మెన్ అంబటి రాయుడు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్గా ఎంపికయ్యాడు. వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 టోర్నమెంట్ ఫైనల్లో మొదట బౌలింగ్ చేసిన భారత్ ఛాంపియన్స్ జట్టు పాకిస్తాన్ ఛాంపియన్లను 20 ఓవర్లలో 6 వికెట్లకు






156 పరుగుల స్కోరుకు పరిమితం చేసింది. భారత బౌలర్ల అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన ఈ మ్యాచ్ లో కనిపించింది. భారత ఛాంపియన్స్ తరపున ఫాస్ట్ బౌలర్ అనురీత్ సింగ్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. అలాగే, భారత ఛాంపియన్స్ తరపున వినయ్ కుమార్, పవన్ నేగి, ఇర్ఫాన్ పఠాన్ తలో 1 వికెట్ తీసుకున్నారు. పాకిస్థాన్ ఛాంపియన్స్ తరపున షోయబ్ మాలిక్ అత్యధికంగా 41 పరుగులు చేశాడు. షోయబ్ మాలిక్ తన ఇన్నింగ్స్లో మూడు సిక్సర్లు బాదాడు. బర్మింగ్హామ్లో జరిగిన వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్కు దిగిన భారత్ 19.1 ఓవర్లలో 5 వికెట్లకు 159 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. కమ్రాన్ అక్మల్ 24, షార్జీల్ ఖాన్ 12, మక్సూద్ 21, షోయబ్ మాలిక్ 41, యూనిస్ ఖాన్ 7, మిస్బా ఉల్ హక్ 18, ఆమీర్ యామిన్ 7, షాహిద్ అఫ్రిదీ 4, తన్వీర్ సోహైల్ 19 పరుగులు చేశారు.. భారత బౌలర్లలో వినయ్ కుమార్ 3 వికెట్లు తీయగా ప్రవీణ్ నేగి ఓ వికెట్ తీశాడు. ఈ లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది రాబిన్ ఊతప్ప 10, సురేష్ రైనా 4 పరుగులు చేయగా అంబటి రాయుడు 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 50 పరుగులు చేశాడు.గుర్కీరత్ సిగ్ మాన్ 33 బంతుల్లో 2 ఫోర్లు, ఓ సిక్సర్తో 34 పరుగులు చేశాడు. యూసఫ్ పఠాన్ 16 బంతుల్లో ఓ ఫోర్, 3 సిక్సర్లతో 30 పరుగులు చేశాడు. యువరాజ్ సింగ్ 15, ఇర్ఫాన్ పఠాన్ 5 పరుగులు చేసి నాటౌట్గా నిలిచారు.. దీంతో వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 ట్రోఫీని భారత్ ఛాంపియన్స్ కైవసం చేసుకుంది. ఇండియా ఛాంపియన్స్ తరవున అంబటి రాయుడు ఫైనల్ మ్యాచ్లో 30 బంతుల్లో 50 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అంబటి రాయుడు ఇన్నింగ్స్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. దీంతో పాటు గురుకీరత్ సింగ్ మాన్ 34 పరుగులు, యూసుఫ్ పఠాన్ 30 పరుగులు చేశారు. పాక్ తరవున అమీర్ యమీన్ రెండు వికెట్లు తీశాడు. అలాగే, సయీద్ అజ్మల్, వాహబ్ రియాజ్, షోయబ్ మాలిక్ తలో వికెట్ పడగొట్టారు. గ్రూప్ స్టేజీలో పాకిస్తాన్ ఛాంపియన్స్ చేతుల్లో ఇండియా ఛాంపియన్స్ ఓడిపోయింది. ఈ సమయంలో 2007 టీ20 వరల్డ్ కప్ పరాజయానికి రివెంజ్ తీర్చుకున్నామని కామెంట్ చేశాడు పాకిస్తాన్ ఛాంపియన్స్ కెప్టెన్ యూనిస్ ఖాన్.

## టాస్ గెలిచినా బ్యాటింగే తీసుకునేవాళ్లం




టీమిండియాతో జరుగుతున్న ఐదో టీ20లో జింబాబ్వే టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని జింబాబ్వే సారథి సికందర్ రాజా అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో పిచ్ బ్యాటింగ్కు అనుకూలంగా మారనుంది. మా జట్టులో ఎలాంటి సమస్య లేదు. ఈ మ్యాచ్ గెలవాల్సిన ఉత్సాహం, నైపుణ్యం మాకు ఉంది. మేం అద్భుత ప్రద్శనతో ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ ముగించాలను కుంటున్నాం. మా జట్టులో ఒక మార్పు చేశాం. వరుసగా నాలుగు మ్యాచ్లు ఆడిన చతరాకు రెస్ట్ ఇచ్చి.. బ్రాండన్ మవుతాను తీసుకున్నాం.'అని సికందర్ రాజా చెప్పు కొచ్చాడు. టాస్ గెలిచినా తాము బ్యాటింగ్ తీసుకు నేవాళ్లమని టీమిండియా కెప్టెన్ శుభ్మన్ గిల్ తెలిపాడు. 'మా స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేస్తే.. ఫాస్ట్ బౌలర్లు కట్టుదిట్టంగా పరుగులివ్వకుండా బౌలింగ్ చేస్తున్నారు. ఆటగాళ్లంతా సత్తా చాటేందుకు చాలా ఆకలితో ఉన్నారు. వరుసగా మ్యాచ్లు ఆడటం అంత సులువైన పనికాదు. జట్టులో కొన్ని మార్పులు చేశాం. ముఖేష్ కుమార్, రియాన్ పరాగ్ జట్టులోకి వచ్చారు. రియాన్ పరాగ్కు అవకాశం ఇవ్వడం కోసం రుతురాజ్ గైక్వాడ్, ముఖేష్ కుమార్ కోసం ఖలీల్ అహ్మద్లను పక్కనపెట్టాల్సి వచ్చింది.'అని శుభ్మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# ధోనీకి నో ఛాన్స్..

## యువరాజ్ సింగ్ ఆల్టైమ్ ఎలెవన్ ఇదే!




టీమిండియా మాజీ ఆల్రౌండర్, ప్రపంచకప్ విజేత యువరాజ్ సింగ్ ఆల్టైమ్ ఎలెవన్ను ప్రకటించాడు. ఆశ్చర్యకరంగా ఈ జట్టులో దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని పక్కనపెట్టాడు. ప్రపంచంలోనే మూడు ఐసీసీ టైటిళ్లు గెలిచిన ఏకైక కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. అలాంటి దిగ్గజ కెప్టెన్కు యువరాజ్ సింగ్ తన జట్టులో చోటివ్వలేదు. భారత్ నుంచి సచిన్ టెండూల్కర్తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఎంపిక చేసిన యువ రాజ్ సింగ్ ఒక్క భారత బౌలర్కు అవ కాశం ఇవ్వలేదు. 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్ పేరును కూడా విస్మరించాడు. యువరాజ్ సింగ్ ఆల్టైమ్ ఎలెవన్ అని చెప్పినా.. తన తరం ఆటగాళ్లనే ఎక్కువగా ఎంపిక చేశాడు. సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్లను ఓపెనర్గా ఎంపిక చేసిన యువరాజ్ సింగ్.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను 3,4వ స్థానాల్లో తీసుకున్నాడు. ఏబీ డివిలియర్స్, ఆడమ్ గిల్క్రిస్ట్లను ఫినిషర్లుగా ఎంపిక చేసిన యూవీ.. దివంగత స్పిన్నర్ షేన్ వార్న్, ముత్తయ్య మురళీదరణ్లను స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా ఎంచుకున్నాడు. మెక్గ్రాత్, వసీం అక్రమ్, ఆండ్రూ ఫ్లింటాఫ్లను పేసర్లుగా ఎంపిక చేశాడు. ధోనీతో ఉన్న విభేదాల నేపథ్యంలోనే యువరాజ్ సింగ్ అతన్ని ఎంపిక చేయలేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. యువరాజ్ సింగ్ సైతం ఓ ఇంటర్వ్యూలో ధోనీతో తనకు స్నేహితుడు కాదని చెప్పాడు. తాము సహచర ఆటగాళ్లం మాత్రమేనని స్పష్టం చేశాడు. దోనీ కెప్టెన్గా ఉన్నప్పుడు నేను వైస్ కెప్టెన్. నేను జట్టులోకి వచ్చినదాని ప్రకారం అతను నా కంటే నాలుగేళ్లు జూనియర్. కెప్టెన్, వైస్ కెప్టెన్ల మధ్య బేధాభిప్రాయాలు ఉండటం సహజం. కొన్నిసార్లు అతను తీసుకునే నిర్ణయాలు నాకు నచ్చకపోవచ్చు. సహచర ఆటగాడు బెస్ట్ ఫ్రెండ్ కావాల్సిన అవసరం లేదు. ఎవరి లైఫ్ స్టైల్ వారిది.

## స్పోర్ట్స్ జర్నలిస్ట్ కష్టాన్ని గౌరవించాలి

క్రీడా జర్నలిస్టుతోనే ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. కేవస్జీ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. స్పోర్ట్స్ జర్నలిస్ట కష్టాన్ని గుర్తించి, గౌరవించాలన్నారు. స్పోర్ట్స్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ (ఎస్జేఏటీ) ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు కేవస్జీ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) టీ20 టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం పది మీడియా సంస్థలకు చెందిన జట్లు తలపడనున్నాయి. ఈ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెస్కే ప్రసాద్తో పాటు శాట్జ్ చైర్మన్ శివసేనారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ట్రోఫీని ఆవిష్కరించారు. అనంతరం కేవస్జీ సంస్థ చైర్మన్, ఇండి రేసింగ్ టీమ్ ఓనర్ కె. అభిషేక్ రెడ్డి, త్రుక్ష ఫుడ్స్ ఎండీ సీహెచ్. భరత్ రెడ్డి, లైఫ్స్పాన్ ప్రతినిధి భరణి 10 జట్ల కెప్టెన్లకు క్యాప్స్ ప్రదానం చేశారు. ట్రోఫీ ఆవిష్కరణ తర్వాత ఎమ్మెస్కే మాట్లాడుతూ ప్రొఫెషనల్ పద్ధతిలో జర్నలిస్టులు క్రికెట్ ఆడనుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఏ క్రీడలోనైనా వర్ధమాన ఆటగాళ్లను వెలుగులోకి తీసుకురావాలంటే అది క్రీడా జర్నలిస్టులతోనే సాధ్య మవుతుందని చెప్పారు. వారి కష్టాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి, గౌరవించాల న్నారు. శివసేనారెడ్డి మాట్లా డుతూ... జేపీఎల్తో క్రీడల ప్రాధాన్యత, అవశ్యకతపై



ప్రజలకు ఒక మంచి సందేశం వెళ్లనుందన్నారు. ఈ టోర్నీకి శాట్జ్ తరవున పూర్తి సహాయసహకారలందిస్తామని తెలిపారు. అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. జేపీఎల్ అనే క్రికెట్ టోర్నీ ఆలోచన రావడం గొప్ప విషయమని, తీవ్ర పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు ఈ లీగ్తో కొంత ఉపశమనం లభిస్తుందని చెప్పారు. లీగ్లో ఆడుతున్న అన్ని జట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# బాక్సాఫీస్‌పై కోలీవుడ్ దండయాత్ర

## సికిందర్ సైడ్ యాంగిల్





బుల్లి తెరపై తన అందాల ప్రదర్శణ కారణంగా సుదీర్ఘ కాలంగా గ్లామర్ ఇండస్ట్రీలో సందడి చేస్తున్న ముద్దుగుమ్మ అందాల షామా సికిందర్. బుల్లి తెర నుంచి వెండి తెర ఆ తర్వాత సోషల్ మీడియా ఇలా అన్ని చోట్ల కూడా షామా సికిందర్ తన అందాలతో అన్ని వర్గాల వారిని ఎంటర్ టైన్ చేస్తూ వస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఎక్కువ సినిమాలు చేయకున్నా కూడా బాలీవుడ్ సీనియర్ హీరోయిన్స్ రేంజ్ లో ఈమెకి గుర్తింపు ఉంది అనడంలో సందేహం లేదు. నాలుగు పదుల వయసులో కూడా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగా అందాల విందు చేస్తున్న ఈ అమ్మడికి నెటిజన్స్ ఫిదా అవుతూనే ఉన్నారు. తాజాగా మరోసారి సోషల్ మీడియా ద్వారా తన ఫాలోవర్స్ కి మరియు అభిమానులకు అందాల కన్నుల విందు ఇచ్చింది. ఈసారి సైడ్ యాంగిల్ లో షామా సికిందర్ అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న షామా సికిందర్ వెబ్ సిరీస్ ల్లో నటిస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. కానీ ఆమె మాత్రం నటన పై ఎక్కువగా శ్రద్ధ పెట్టడం లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**2024లో మొదటి ఆరు నెలలు ఇప్పటికే పూర్తయ్యాయి. అయితే ఏ భాషలలో కూడా ఈ ప్రథమార్ధం చెప్పుకోదగ్గ సినిమాలు రిలీజ్ కాలేదు. మలయాళీ ఇండస్ట్రీకి ఈ ప్రథమార్ధంలో ఎక్కువ సక్సెస్ లు వచ్చాయి. ఆవేశం, ప్రేమలు, మంజుమ్మల్ బాయ్స్, ఆడు జీవితం లాంటి సినిమాలు బిగ్గెస్ట్ హిట్స్ గా నిలిచాయి. అలాగే చాలా మూవీస్ కమర్షియల్ సక్సెస్ అందుకున్నాయి. కంటెంట్ బేస్డ్‌గా కథలు చేస్తూ ఉండటం మలయాళీలకి ఎక్కువ విజయాలు వచ్చాయి. టాలీవుడ్ కి హనుమాన్, డీజే టిల్లు, కల్కి 2898ఏడీ సినిమాలతో బిగ్గెస్ట్ హిట్స్ వచ్చాయి.**

మిగిలిన సినిమాలు ఏవీ పెద్దగా ప్రభావం చూపించలేదు. తమిళంలో కూడా విజయ్ సేతుపతి మహారాజ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. అరణ్మనై 4 కూడా మంచి సక్సెస్ అందుకుంది. హిందీలోలో ఫైటర్, సైతాన్, క్రూ మూవీస్ పర్వాలేదనిపించాయి. అయితే 2024 ద్వితీయార్ధంలో మాత్రం టాలీవుడ్, కోలీవుడ్ లో పెద్ద పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాయి. తెలుగులో అయితే అరడజనుకి పైగా పాన్ ఇండియా సినిమాలు ఈ ఆరు నెలల్లో రిలీజ్ కాబోతున్నాయి. ఆగష్టు 15న ఇస్మార్ట్ శంకర్, మిస్టర్ బచ్చన్ సినిమాలతో టాలీవుడ్ సినిమాల సందడి మొదలు కాబోతోంది. డిసెంబర్ వరకు వరకు ప్రతి సినిమా పెద్ద సినిమాలు రిలీజ్ కి సిద్ధంగా ఉన్నాయి. ఇక కోలీవుడ్ నుంచి కూడా ఈ ద్వితీయార్ధంలో పెద్ద సినిమాలు వరుసగా రిలీజ్ కాబోతున్నాయి. ఇవన్నీ పాన్ ఇండియా బ్రాండ్‌తోనే థియేటర్స్‌లోకి రాబోతుండటం విశేషం. జులై 12న ఇండియన్ 2 మూవీ రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాతో స్టార్స్ బాక్సాఫీస్ ఎటాక్ మొదలు కాబోతోంది. తరువాత రజినీకాంత్ వేట్ట యాన్, నెక్స్ట్ ఇళ యదళపతి విజయ్ గోట్ మూవీస్ భారీ ఎత్తున రిలీజ్ కానున్నాయి. అజిత్ కుమార్ విడామ యా ర్చి, విక్రమ్ తంగలాన్ కూడా భారీ అంచనాల మ ధ్యలో థియే టర్స్‌లోకి రాబో తున్నాయి. అలాగే ధనుష్ హీరోగా చేస్తూ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న రాయన్ మూవీపైన హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. సూర్య పాన్ వరల్డ్ మూవీ కంగువ అయితే కోలీవుడ్ కి హైయెస్ట్ కలెక్షన్స్ తీసుకొస్తుందని అంచనా వేస్తున్నారు. అలాగే శివ కార్తికేయన్ అమరన్ మూవీ కూడా పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా రాబోతోంది. కార్తీ వా వాతియార్ సినిమా ఈ ఏడాది ఆఖరులో రిలీజ్ కావొచ్చని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలలో చాలా వరకు తెలుగు రాష్ట్రాలలో కూడా భారీ అంచనాల మధ్యలో రిలీజ్ కానున్నాయి. మరి వీటిలో ఎన్ని తమిళ్ బాక్సాఫీస్ పై కలెక్షన్స్ పరంగా రికార్డ్స్ క్రియేట్ చేస్తాయనేది వేచి చూడాలి.





# 1000 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాలివే

**భారతీయ సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ దక్కుతుంది. కాకపోతే ఒకప్పుడు బాలీవుడ్ చిత్రాలు మాత్రమే వరల్డ్ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటేవి భారతీయ సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ దక్కుతుంది. కాకపోతే ఒకప్పుడు బాలీవుడ్ చిత్రాలు మాత్రమే వరల్డ్ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటేవి. కానీ ఇప్పుడు మన తెలుగు సినిమాలు సైతం అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడిస్తున్నాయి. మన ఫిలిం మేకర్స్ అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కుంటూ, హాలీవుడ్ స్టాండర్డ్స్ కు ఏమాత్రం తగ్గకుండా సినిమాలు రూపొందిస్తున్నారు. ఇప్పుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన విజువల్ వండర్ 'కల్కి 2898 ఎడి', మళ్ళీ అందరూ తెలుగు సినిమా గురించి మాట్లాడుకునేలా చేసింది. లేటెస్టుగా మైలురాయి 1000 కోట్ల క్లబ్ లో చేరింది. ఈ నేపథ్యంలో వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఇండియన్ సినిమాలేంటో ఇప్పుడు చూద్దాం.**





**'బాహుబలి-2' (2017):** ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఎపిక్ యాక్షన్ మూవీ "బాహుబలి 2: ది కన్‌క్లూజన్". ఇది 'బాహుబలి: ది బిగినింగ్' కు రెండో భాగం. దీన్ని ఆర్కా మీడియా వర్క్స్ నిర్మించింది. ఇది వరల్డ్ వైడ్ గా 1810.60 కోట్ల కలెక్షన్స్ తో సంచలనం సృష్టించింది. డొమెస్టిక్ మార్కెట్‌లోనే 1,429.83 కోట్లు వసూళ్లు సాధించి, ఇండియాలో అత్యధిక కలెక్షన్లు అందు కున్న చిత్రంగా హిస్టరీ క్రియేట్ చేసింది. అంతేకాదు 1000 కోట్ల క్లబ్ లో చేరిన మొదటి భారతీయ సినిమాగా, మొదటి తెలుగు చిత్రంగా నిలిచింది.

**'దంగల్' (2016):** అమీర్ ఖాన్ ప్రధాన పాత్రలో డైరె క్టర్ నితీష్ తివారీ తెరకెక్కించిన హిందీ సినిమా "దంగల్". అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్‌లో రూపొందిన ఈ స్పోర్ట్స్ డ్రామా.. ప్రపంచ వ్యాప్తంగా 2024 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. 2017లో చైనా రిలీజ్ తర్వాత అత్యధిక వసూళ్లు సాధించిన ఇండియన్ మూవీగా రికార్డులకెక్కింది. అలానే వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరిన రెండో సినిమాగా నిలిచింది. అయితే ఈ చిత్రం దేశీయ మార్కెట్ 565 కోట్లులో కంటే ఓవర్ సీస్ 1459 కోట్లులో ఎక్కువ వసూలు చేయడం గమనార్హం.







**ఆర్ఆర్ఆర్ (2022):** జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ హీరోలుగా దర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఫిక్షనల్ పీరియాడిక్ యాక్షన్ డ్రామా "ఆర్ఆర్ఆర్". డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద 1387.26 కోట్లు కొల్లగొట్టింది. ఇండియాలో 944 కోట్లు, ఓవర్సీస్‌లో 443.26 కోట్లు వసూలు చేసింది. ఇది వెయ్యి కోట్ల క్లబ్‌లో చేసిన రెండో తెలుగు మూవీ. ఓటీటీలోకి వచ్చిన గ్లోబల్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం.. 'నాటు నాటు' పాటతో అకాడమీ అవార్డ్ గెలుచుకుంది. వందేళ్ల ఇండియన్ సినిమా ఆస్కార్ కలను సాకారం చేసి పెట్టింది.

**'కెజిఎఫ్ 2' (2022):** ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యశ్ కథానాయకుడిగా నటించిన కన్నడ మూవీ 'కేజీయఫ్ చాప్టర్ 2". ఇది 'కేజీయఫ్ చాప్టర్ 1' కు సెకండ్ పార్ట్. హెూంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మించిన ఈ పీరియడ్ యాక్షన్ మూవీ.. ప్రపంచ వ్యాప్తంగా 1250 కోట్లు కలెక్షన్లు సాధించింది. దేశీయ మార్కెట్ లో రాబట్టిన వసూళ్లతోనే 1000 కోట్ల క్లబ్ లో చేరిన రెండో చిత్రంగా రికార్డ్ సృ ష్టిం చింది. కాకపోతే ఓవర్ సీస్ లో ఈ సిని మా 242 కోట్లు మా త్రమే కలెక్ట్ చేయగలి గింది.

**'పఠాన్' (2023):** షారుక్ ఖాన్ హీరోగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శక త్వంలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ "పఠాన్". యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ లో రూపొందిన ఈ హిందీ చిత్రం.. టాక్ తో సంబంధం లేకుండా వరల్డ్ వైడ్ గా 1050 కోట్లు రాబ ట్టగలి గిం ది. దీంతో వెయ్యి కోట్ల మార్క్ క్రాస్ చేసిన ఐదో సినిమాగా

**'జవాన్' (2023)** అట్లీ దర్శక త్వంలో షారుఖ్ ఖా న్ నటిం చిన హిందీ సినిమా "జవాన్". రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్మెంట్ సంస్థ నిర్మించిన ఈ చిత్రం.. ప్రపంచ వ్యాప్తంగా 1148.32 కోట్ల కలెక్షన్స్ అందుకుంది. గతేడాది అత్యధిక వసూళ్లు అందుకున్న భారతీయ సినిమాగా నిలిచింది. మన దేశంలో 761.98 కోట్లు కలెక్ట్ చేసిన ఈ మూవీ.. ఓవర్ సీస్ లో 386.34 కోట్లు రాబట్టింది.



**'కల్కి 2898 ఎడి' (2024):** ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఫాంటసీ మూవీ "కల్కి 2898 ఏడీ". ఇటీవలే విడుదలైన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తూ, సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. 14 రోజుల్లోనే వరల్డ్ వైడ్ గా 1000 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇది వెయ్యి కోట్ల క్లబ్ లో చేరిన ఏడో భారతీయ చిత్రంగా, మూడో తెలుగు సినిమా నిలిచింది. ఇక నార్త్ అమెరికాలో 17 మిలియన్ డాలర్లు వసూలు చేసి నాన్-బాహుబలి రికార్డులను బద్దలు కొట్టింది. వైజయంతీ మూవీస్ నిర్మించిన ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీ.. ఫుల్ రన్‌లో ఎంత వసూలు చేస్తుందో వేచి చూడాలి.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**